

# చదువుతో పాటు నైపుణ్యం తప్పనిసరి

కలెక్టర్ పమేలా సత్పతి

ముగిసిన టెక్నికల్ టీచర్స్ కోర్సు


# కరీంనగర్ వార్త

కరీంనగర్ - జగిత్యాల - పెద్దపల్లి - రాజన్నసిరిసిల్ల

బుధవారం 11, జూన్ 2025 | 16 పేజీలు




2 లో..

# నకిలీ విత్తనాల దందాపై.. ఉక్కుపాదం

- రైతులు అప్రమత్తంగా ఉండాలంటున్న అధికారులు
- తనిఖీలు వేగవంతం చేయనున్న టాస్క్ ఫోర్స్ బృందాలు
- సరిహద్దుల్లో విస్తృత తనిఖీలు
- నిషేధిత విత్తనాలను పసిగట్టాలి
- నకిలీ విత్తనాలు అమ్మితే పిడి యాక్ట్
- రైతులకు అవగాహన కల్పిస్తున్న అధికారులు

వానాకాలం వ్యవసాయ పనులు ప్రారంభ మయ్యాయి. ఇప్పటికే ఒకసారి దుక్కులు దున్నిన రైతులు రెండవసారి దుక్కులు దున్నేందుకు సన్నద్ధమవుతున్నారు. రుతు పవనాలు కూడా ప్రవేశించనున్నాయి. వానా కాలం వ్యవసాయ పనులు ప్రారంభించనున్న నేపథ్యంలో రైతులు విత్తనాల వేటలో పడ్డారు. వరి తోపాటు మెట్ట పంటలైనా పత్తి, కంది, పెసర, వేరుశన, మొక్కజొన్న తదితర పంటల విత్తనాల కొనుగోలు పై దృష్టి సారించారు. ఈ క్రమంలో నకిలీ విత్తనాలు మార్కెట్ లోకి రాకుండా టాస్క్ ఫోర్స్ బృందాలు తనిఖీలు ముమ్మరం చేశాయి. నకిలీ విత్తనాల నియం త్రణకై నిఘా పెంచాయి. రాష్ట్రాల సరిహద్దుల్లో కూడా తనిఖీలు ముమ్మరం చేశాయి. అన్నదాత నకిలీ విత్తనాల బారిన పడకుండా పోలీస్ శాఖ తోపాటు టాస్క్ ఫోర్స్ బృందాలు జాగ్రత్తలు తీసుకుం టున్నాయి. నకిలీ విత్తనాలు సరఫరా చేయడంతో పాటు అమ్మే వారిపై పిడి యాక్ట్ అమలు చేసేందుకు పోలీస్ శాఖ నిర్ణయించింది. ప్రతి సంవత్సరం రైతులు ఎక్కడో ఒకచోట నకిలీ విత్తనాల బారిన పడుతున్నారు. అన్ని తెలిసినప్పటికీ బోల్తా పడాల్సిన పరిస్థితి నెలకొంటుంది. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా టాస్క్ ఫోర్స్ తనిఖీలు ప్రారంభమయ్యాయి.

ప్రభాతవార్త, జగిత్యాల బ్యూరో

ఇక మరింత ముమ్మరం చేయనున్నారు. విత్తనాలు, ఎరువులు అమ్మే దుకాణాలను టాస్క్ ఫోర్సు బృందం సందర్శించి తనిఖీలు చేయనున్నారు. జిల్లాలో వానాకాలం పంటల సాగుకు సంబంధించి వ్యవసాయ శాఖ అధికారులు కార్యాచరణ ప్రణాళిక రూపొందించారు. ఏ ఏ పంటలు ఎన్ని ఎకరాలలో సాగు చేయాలో అంచనాలను రూపొందించారు. అన్ని గ్రామాలలో తనిఖీలు చేసేలా టాస్క్ ఫోర్స్ బృందాలు ప్రణాళిక ప్రకారం ముందుకు సాగుతున్నాయి. గ్రామాల, మున్సిపాలిటీల పరిధిలో విత్తనాలు, ఎరువులు అమ్మే దుకాణాల వివరాలను సేకరించిన టాస్క్ ఫోర్సు బృందం వరుస తనిఖీలు చేసి నకిలీ విత్తనాల నియంత్రణకు చర్యలు చేపట్టింది. కొందరు అక్రమార్కులు మాయ మాటలతో రైతులకు నకిలీ విత్తనాలను అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నారు.



2 లో..

# ప్రజల సహకారంతోనే మంత్రి పదవి

## ప్రభుత్వ విప్ అడ్లూరి లక్షణ్ కుమార్

ధర్మపురి, ప్రభాతవార్త

ప్రజలు ఓట్లువేయడంతోనే ఎమ్మెల్యేగా గెలుపొందానని, వారి సహకారం, లక్ష్మీ నరసింహస్వామి ఆశీస్సులతో మంత్రి పదవి లభించిందని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. మంత్రి పదవి లభించిన అనంతరం లక్ష్మణ్ కుమార్ మొదటిసారిగా ధర్మపురికి రావడంతో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, స్థానికులు అధిక సంఖ్యలో ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. మార్గ మధ్యలో పలువురు ఘనంగా సన్మానించారు. మొదటగా ధర్మపురి లక్ష్మీ నరసింహ స్వామి దర్శనం కోసం ఆలయానికి చేరుకోగా అర్చకులు, అధికారులు పూర్ణకుంభంతో ఆయనకు స్వాగతం పలికారు. దేవాలయంలోని అన్ని ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామి వారి ప్రసాదాన్ని అందించారు.


# సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో.. ఎస్సై భార్గవ్‌పై ఎస్సీ, ఎస్టీ కేసు నమోదు

## రాజ్యాంగమే మా జాతులను కాపాడుతుంది : రాష్ట్ర అట్రాసిటీ ఇంచార్జి సంపత్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:

కరీంనగర్ జిల్లా సైదాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో గత కొద్ది రోజుల క్రితం జిల్లాలో సంచలనం సృష్టించిన దళిత పోస్ట్‌గ్రాడ్యుయేట్ విద్యార్థి బత్తుల మహేందర్‌ను ప్రొఫెషనరీ సబ్ ఇన్స్‌పెక్టర్ ఎస్సై భార్గవ్ అకారణంగా నడిరోడ్డుపై చితకబాదిన సంఘటనలో తెలంగాణ రాష్ట్ర టిపిసిసి ఎస్సీ డిపార్ట్‌మెంట్ అట్రాసిటీ రాష్ట్ర ఇంచార్జి తిప్పారపు సంపత్, దళిత సంఘాల నాయకులు రుద్రారపు రాంచందర్, ఇంజం వెంకటస్వామిలతో పాటు మరికొందరు దళితసంఘాల నేతలు ఎస్సై భార్గవ్‌పై చర్యలు తీసుకోవాలని జాతీయ, రాష్ట్ర ఎస్సీ కమీషన్‌లకు మానవహక్కుల సంఘాలకు, జిల్లా ఎస్పికి ఫిర్యాదు చేయడంతో ఎట్టకేలకు ఎస్సై భార్గవ్‌పై

2లో...




## నకిలీ విత్తనాల దందాపై ఉక్కుపాదం

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లా వ్యాప్తంగా నకిలీ విత్తనాల పై ఉక్కు పాదం మోపేందుకు పోలీస్ యంత్రాంగం సిద్ధమైంది. నకిలీ విత్తనాలను ఏజెంట్ల ద్వారా అమ్మకాలు జరిపిస్తున్నట్లు తెలుస్తుండడంతో అడ్డుకట్ట వేసేందుకు చర్యలు చేపట్టారు. అంతేకాకుండా రైతులు ఆంధ్రప్రదేశ్లోని గుంటూరు, నందిగామ, హైదరాబాద్ తదితర ప్రాంతాలకు వెళ్లి కొనుగోలు చేసుకుంటున్న విత్తనాలలో నకిలి విత్తనాలు ఉంటున్నట్లు గుర్తించిన టాస్క్ ఫోర్స్ కమిటీలు తనిఖీలు ముమ్మరం చేశాయి. గ్రామీణ ప్రాంతాల్లో లైసెన్సులు లేకుండా విత్తనాలను అందజేసే ఎరువుల షాపుల్లో నకిలీ విత్తనాలు అమ్ముతున్నారని అనుమానం వచ్చిన పోలీసులు, టాస్క్ ఫోర్స్ బృందాలు తనిఖీలు చేస్తున్నారు. గ్రామాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించి నకిలీ విత్తనాల బారిన పడకుండా చైతన్య పరుస్తున్నారు. రైతులు పత్తి విత్తనాలను నాటేందుకు సిద్ధమవుతున్నారు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పలుచోట్ల పత్తి విత్తనాలను విత్తుతున్నారు. ఈ నెలాఖరి వరకు విత్తనాలను భూముల్లో చల్లుతారు. ఈ క్రమంలో విత్తనాల కొనుగోలు అధికమైంది. దీంతో రైతులు నకిలీ విత్తనాల బారిన పడకుండా పోలీస్ రెవెన్యూ వ్యవసాయ శాఖ అధికారులు గ్రామాల్లో విత్తన దుకాణాల్లో తనిఖీలు చేస్తున్నారు. విత్తనాలు కొనుగోలు చేసుకునేటప్పుడు తీసుకోవలసిన జాగ్రత్తలను అధికారులు రైతులకు వివరిస్తున్నారు. లైసెన్సుడు డీలర్ల వద్దనే విత్తనాలు కొనుగోలు చేయాలని ప్యాకింగ్ ను సరి చూసుకోవాలని పేర్కొంటున్నారు. విత్తనాలను కొనుగోలు చేసుకోగానే రసీదులు పొందాలని విత్తనాలకు సంబంధించిన కాళీ ప్యాకెట్లను పంట దిగుబడి చేతికొచ్చే వరకు భద్రపరుచుకోవాలని సూచిస్తున్నారు. ఎక్కడపడితే అక్కడ విత్తనాలను అమ్ముతున్నట్టు తెలిస్తే వెంటనే విజిలెన్స్ అధికారులకు సమాచారం ఇవ్వాలని కోరుతున్నారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసుకోగానే దుకాణదారులు ఇచ్చే రసీదులో రైతు పేరు, విత్తన కంపెనీ పేరు, చిరునామా, లాట్ నెంబర్, ప్యాకెట్ల సంఖ్యను డీలర్లు తప్పనిసరిగా రసీదులో రాయాలి. అంతేకాకుండా ప్యాకెట్లపై లాట్ నెంబర్ ఏ రోజున ప్యాకింగ్ చేశారు, లేబుల్, విత్తన మొలక శాతము సరిగా ఉందో లేదో చూసుకోవాలి. నిషేధిత గడువు ముగిసిన రకాలను పసిగట్టాలని ధర తక్కువని లూజుగా విక్రయిస్తే పత్తి, మిరప విత్తనాలను కొని మోసపోవద్దని అధికారులు అంటున్నారు. ఏజెంట్లు, వ్యాపారులు చెప్పే మాయమాటలను నమ్మకుండా రైతులు వ్యవసాయ శాఖ అధికారులు సూచనలు తప్పనిసరిగా పాటించాలి. ఇది ఇలా ఉండగా నకిలీ విత్తనాలు తయారు చేసి అమ్మితే పిడి యాక్ట్ నమోదు చేస్తామని ఉమ్మడి జిల్లాలోని పోలీస్ శాఖ అధికారులు హెచ్చరించారు. నకిలీ విత్తనాలకు సంబంధించి సమాచారం ఉంటే వెంటనే పోలీస్ శాఖకు తెలియజేయాలని కోరారు. ఈ క్రమంలోనే పోలీస్ శాఖ అధికారులు కూడా ఎక్కడికక్కడ నిఘా పెంచారు. నకిలీ విత్తనాల అమ్మకదారులపై ఉక్కు పాదం మోపనున్నారు.

## సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో.. ఎస్సై భార్గవ్‌పై ఎస్సి, ఎస్టి కేసు నమోదు..

(మొదటి పేజీ తరువాయి..)

సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఆయనపై ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదైనట్లు మంగళవారం హుజురాబాద్ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన విలేకరుల సమావేశంలో తిప్పారపు సంపత్, రుద్రారపు రాంచందర్‌లు వెల్లడించారు. దళితుడైన మహేందర్‌ను నెల రోజుల క్రితం ట్రైనింగ్ ఎస్సై భార్గవ్, మరో ఇద్దరు కానిస్టేబుల్ అకాష్‌రెడ్డి, అజయ్‌లపై కేసులు నమోదు కావడం. దళిత సమాజం సాధించిన విజయంగా భావిస్తున్నట్లు సంపత్ సమావేశంలో వెల్లడించారు. డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ రాసిన రాజ్యాంగంపై, చట్టంపై ప్రగాడమైన గౌరవంతో ప్రజాస్వామ్యబద్దంగా పోరాడామని, ఆ పోరాట ఫలితమే ఎస్సైపై, ఇద్దరు కానిస్టేబుల్‌లపై జిల్లా పోలీస్ ఉన్నతాధికారులు కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. పోలీసులపై ప్రజలకు మరింత నమ్మకం ఉండాలంటే పోలీస్ అధికారులు తప్పులు చేస్తే.. చూస్తు ఉరుకోకుండా చట్టం ఎవరికి చుట్టం కాదని, అందరికి సమానమేనని, విధిగా చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అలాంటప్పుడే పోలీసులపై అన్ని వర్గాల ప్రజలకు మరింత గౌరవం పెరుగుతుందని, లేనిపక్షంలో పోలీస్ వ్యవస్థపైననే నమ్మకంపోయే ప్రమాదం ఉంటుందని రాష్ట్ర నేత తిప్పారపు సంపత్ అన్నారు. పోలీసు అధికారులు ఇప్పటికైన జరిగిన అన్యాయాన్ని గుర్తించి, ఎస్సి, ఎస్టి అట్రాసిటీ కేసు నమోదు చేసినందుకు వారికి ప్రజల్లో గౌరవం పెరిగిందని సంపత్ అన్నారు. పోలీసులు బడుగు, బలహీన వర్గాలకు చెందిన ఎస్సి, ఎస్టి, బిసి, మైనార్టీలకు ఎక్కడ అన్యాయం జరిగిన తప్పకుండా వారి పక్షాన విధిగా పోరాడుతామని సంపత్ భరోసా ఇచ్చారు. అణగారిన జాతులకు అన్యాయం జరుగుతుంటే చూస్తు ఉరుకోమని, తప్పకుండా రాజ్యాంగ పరిధిలో కట్టుబడి ప్రజాస్వామ్యబద్దంగా పోరాటాలు కొనసాగిస్తామని విలేకరుల సమావేశంలో సంపత్ స్పష్టం చేసారు. ఎస్సై భార్గవ్‌ను, ఇద్దరు కానిస్టేబుల్స్‌ను వెంటనే సస్పెండ్ చేసి వారిని అరెస్టు చేయాలని సమావేశంలో తిప్పారపు సంపత్, రుద్రారపు రాంచందర్‌లు డిమాండ్ చేసారు. ఈ విలేకరుల సమావేశంలో బాధితుడు బత్తుల మహేందర్, ఆయన తల్లి బత్తుల శంకరమ్మ, మాదిగ టిపిసిసి లీగల్ సెల్ జాయింట్ కన్వీనర్, న్యాయవాది జీడి రవితేజ, ఎంఎస్‌పి జిల్లా అధ్యక్షులు తునికి వసంత్, యువజన సంఘం కాంగ్రెస్ నాయకులు చల్లూరి రాహుల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.

## ప్రజల సహకారంతోనే మంత్రి పదవి

(మొదటి పేజీ తరువాయి..)

అనంతరం కాంగ్రెస్ శ్రేణులు లక్ష్మీనరసింహ ఫంక్షన్ హాల్ లో ఏర్పాటుచేసిన సన్మాన సభలో నియోజకవర్గంలోని వివిధ వర్గాల చెందిన ప్రజలు లక్ష్మణ్ కుమార్ ను ఘనంగా సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ధర్మపురి నియోజకవర్గ ప్రజల రుణం తీర్చుకుంటానని , నియోజకవర్గ అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేస్తానని అన్నారు. ధర్మపురి మండలంలోని నేరెళ్ల గ్రామంలో ఇంటిగ్రేటెడ్ హాస్టల్ మంజూరు అయిందని, త్వరలో రూ. 200 కోట్ల నిధులతో హాస్టల్ నిర్మాణం చేపడతామని హామీ ఇచ్చారు. అలాగే ధర్మారంలో ఐటిఐ కళాశాల ఏర్పాటు, స్తంభం పెల్లిలో ట్రామా సెంటర్ నిర్మాణం కోసం కృషి చేస్తానని పేర్కొన్నారు. మంత్రి పదవి లభించడంతో ప్రజలకు సేవ చేసే బాధ్యత మరింత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గంలోని కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్త



**ఇనుగుర్తి-ప్రభాతవార్త:**

రైతులు ఆధునిక పద్ధతులు అధిక దిగుబడి సాధించడానికి కావలసిన నైపుణ్యాలు తెలుసుకొని తమ సందేహాలను తీర్చుకోవడానికి స్వయంగా శాస్త్రవేత్తలను గ్రామాలకు పంపి విస్తృతంగా చర్చించడానికి వ్యవసాయ విశ్వవిద్యాలయాలు చేపట్టిన మెగా కార్యక్రమమే రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం అని కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ ప్రధాన శాస్త్రవేత్తలు మాలతి, రాంబాబు అన్నారు మండల కేంద్రంలోని రైతు వేదికలో ఇనుగుర్తి,చిన్న ముప్పారం, కోమటిపల్లి,చిన్ననాగరం గ్రామాల రైతులకు వానాకాలం పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా వారు హాజరై మాట్లాడుతూ ఆధునిక యంత్ర పరికరాలను ఉపయోగించుకునే వ్యవసాయాన్ని ఏ విధంగా మార్చుకోవచ్చో వివరించారు వరిలో నాట్లు వేయకుండా నేరుగా వెదజల్లే డ్రం సీడ్ ద్వారా వరి సాగు చేయవచ్చు అని పత్తిలో నూతన సాగు విధానం అయిన అధికసాంద్రత పత్తి సాగు విధానం రసాయన ఎరువులు రసాయన మందులు వాడకుండా సేంద్రియ పద్ధతిలో సాగు విధానం ఉద్యాన పంటలైన పసుపు, మిర్చి, కూరగాయలు మరియు డ్రిప్పు వినియోగంపై అవగాహన కల్పించారు వివిధ పంటలపై యజమాన్య పద్ధతులు చీడపీడల నియంత్రణ రైతుల అనుభవాలు రైతు సందేహాలను నివృత్తి చేశారు అలాగే మండల వ్యవసాయ శాఖ అధికారి భూక్య మహేందర్ మాట్లాడుతూ సేంద్రీయ పద్ధతిలో సాగు విధానం ఆపరాల పంటల సాగు పామాయిల్ పంట మట్టి పరీక్షలపై రైతులకు అవగాహన కల్పిస్తు భూమి పట్టా ఉన్న ప్రతి రైతు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఫార్మర్ రిజిస్ట్రేషన్ రైతు గుర్తింపు కార్డు లో నమోదు చేసుకోవాలన్నారు ఈ కార్యక్రమంలో ఏ ఏం సి డైరెక్టర్ కొట్టం రాము,వ్యవసాయ విస్తరణ అధికారులు భాస్కర్,ముజాహిద్ మరియు వివిధ గ్రామాల రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీ ఎన్నిక

**నర్సింహులపేట జూన్ 10 ప్రభాతవార్త:**



నర్సింహులపేట మండల ఫోటోగ్రాఫర్స్ నూతన కమిటీని మంగళవారం మానుకోట జిల్లా ఫోటో వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షులు తోట సుభాష్ ఆధ్వర్యంలో నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల అధ్యక్షులుగా కొమ్ము మధు ప్రధాన కార్యదర్శిగా పంజా సుమన్ కోశాధికారిగా చిర్ర శ్యామ్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు ఈ సందర్భంగా నూతన అధ్యక్షులు మధు మాట్లాడుతూ తన ఎంపిక కు చేసిన ప్రతి ఒక్కరికి అభినందన తెలియజేస్తూ ఫోటోగ్రాఫర్ అసోసియేషన్ సమస్యల పరిష్కార సాధన కోసం ఎల్లప్పుడూ ముందు ఉండి కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులు వెంకటేష్ కే రవీందర్ ఫక్రుద్దీన్ బాబురావు సోమేష్ రాంబాబు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## పండగ వాతావరణంలో పాఠశాలల పునః ప్రారంభం చేయాలి

**ఎంపిడిఓ పెద్ది ఆంజనేయులు**

**పరకాల జూన్ 10( ప్రభాత వార్త)**

జూన్ 12 న పాఠశాలల పునః ప్రారంభం కానున్న నేపథ్యంలో జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పంచాయతీ కార్యదర్శులు సమన్వయం చేసుకుని పాఠశాలను అందంగా తీర్చిదిద్ది పండుగ వాతావరణంలో పునః ప్రారంభం చేయా లని పరకాల ఎంపీడీఓ పెద్ది ఆంజ నేయులు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పాఠశాలలో ప్రదానోపాద్యాయులు గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారి, పంచాయతీ కార్యదర్శి ,అంగన్వాడీ టీచర్ ఆశా ,పేరెంట్స్ కమిటీ సభ్యులు ,విఓ, లైన్ మెన్ లతో సమన్వయం చేసుకుని అన్ని ఏర్పాట్లు చేసుకోవాలని ఆదేశించారు.ప్రధానోపాధ్యాయులు మద్యాహ్న బోజనానికి సంబంధించి బియ్యం ఇతర దినుసులు సరిగా ఉండేలా చూడాలని సూచించారు. అలాగే స్కూల్ యూనిఫాం నోట్ బుక్స్ పంపిణీ కొరకు సిద్ధంగా ఉంచుకోవాలని మరుగుదొడ్లు , నీటి సరఫరా ఎలక్ట్రిసిటీ మొత్తం సరిగా ఉండేలా చూడాలని కోరారు.పంచాయతీ కార్యదర్శులు వచ్చే రెండు రోజులు సిబ్బందిని పంపించి పాఠశాల పరిసరాలను మొత్తం శుభ్రం చేయాలని ఆదేశించారు.

## మూడు నెలల రేషన్ తో రేషన్ డీలర్లు, ప్రజలు పరేషాన్

**పరకాల -ప్రభాత వార్త:**

వర్షాకాలం ప్రతికూల పరిస్థితుల్లో కేంద్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జూన్, జూలై, ఆగస్టు నెలలకు సంబంధించిన బియ్యాన్ని జూన్ 1 నుంచి పంపిణీ చేస్తున్నారు.మూడు నెలల బియ్యం పంపిణీ ప్రారంభించారు. ఈ క్రమంలో అనేక సమస్యలు ఎదురవుతున్నాయని డీలర్లు వాపోతున్నారు.ఒక్కో లబ్దిదారుడికి ఆరుసార్లు బయోమెట్రికేషన్ తీసుకోవడం ఇబ్బందికరంగా మారిందని డీలర్లు వాపోతున్నారు. వేర్వేరుగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బియ్యం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల బియ్యం వేర్వేరుగా పంపిణీ చేయాల్సి రావడంతో తీవ్ర ఆలస్యంతో పాటు డీలర్లు, ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎన్ఎస్ఎఫ్ఎ కార్డులకు కేంద్రం ఇచ్చే అయిదు కిలోలకు, రాష్ట్రం ఒకకిల కలిపి ఒక్కో యూనిట్కు 6 కిలోలు పంపిణీ చేస్తుంది. వీటికి వేరువేరుగా డీలర్లు బయోమెట్రికేషన్ చేస్తున్నారు. ఇలా ప్రతినెల రెండుసార్లు బయోమెట్రికేషన్ చేస్తుండగా ఈసారి మూడు నెలల రేషన్ కు ఆరుసార్లు బయోమెట్రికేషన్ తీసుకోవాల్సి వస్తుంది. గ్రామాల్లో నెట్వర్క్ లేకపోవడం, సర్వర్ డౌన్ అవ్వడం ఈపాస్ మిషన్లు మోరాయించడం వంటి సమస్యలు తలెత్తుతున్నాయి.డీలర్లు, ప్రజలు మూడు నెలలకు సరిపడ రేషన్ తీసుకోవడంలో పడుతున్న బాధలను ప్రభుత్వాలు గ్రహించి ఆరుసార్లు బయోమెట్రికేషన్ తీసుకోకుండా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కలిపి ఆరు కిలోలకు ఒకసారి బయోమెట్రికేషన్ చొప్పున మూడు నెలలకు మూడుసార్లు మాత్రమే బయోమెట్రికేషన్ తీసుకొని బియ్యం పంపిణీ చేసేలా డీలర్లు,ప్రజలు కోరుతున్నారు.

# అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

**●ఎమ్మెల్యే సంజయ్ కుమార్**

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:





అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలనీ జగిత్యాల ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పేర్కొన్నారు.జగిత్యాల పట్టణ 40వ వార్డులో టి యు ఎఫ్ ఐ డిసి నిధులు 20లక్షలతో బీటీ రోడ్డు పనులకు మంగవారం భూమిపూజ చేసిన జగిత్యాల శాసనసభ్యులు డా సంజయ్ కుమార్ .అంతకుముందు హనుమాన్ ఆలయంలో హనుమంతుణ్ణి దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఎమ్మెల్యే మాట్లాడుతూ40వ వార్డులో 2 కోట్ల తో అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేయటం జరిగింది.60 లక్షల పనులు జరుగుతున్నాయి.రాష్ట్రం లో ఎక్కడాలేని విధంగా డబల్ బెడ్ రూం ఇండ్ల నిర్మాణం.పట్టణ పారిశుద్యం లో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాల్సి ఉంది.లే అవుట్ ప్రకారం నిర్మాణాలు చేపట్టాలి.జగిత్యాల అభివృద్ధికి 70 కోట్ల నిధులు మంజూరు అయ్యాయి..డబల్ బెడ్ రూమ్ ఇండ్ల లో మోలిక సదుపాయాలు కల్పన కోసం 34 కోట్లు మంజూరు కాగా పనులు పూర్తి అయ్యాయి.డబల్ బెడ్ రూం కాలనీలో విద్య వైద్యం తదితర మోలిక సదుపాయాలు కల్పించాల్సి న అవసరం ఉంది.ప్రజలు ఇచ్చిన ఎమ్మెల్యే పదవి అత్యున్నతమయినది...విద్య వైద్యానికి హబ్ గా నేడు జగిత్యాల మారింది.ఎంపీ అరవింద్ గారిని కలిసి అండర్ గ్రౌండ్ డ్రైనేజీ నిర్మాణానికి ప్రతిపాదనలు పంపడం జరిగిందని జగిత్యాల అభివృద్ధి ధ్యేయంగా సీఎం గారితో కలిసి పనిచేస్తా అన్నారు ఎమ్మెల్యే.ఈ కార్యక్రమం లో కమిషనర్ స్పందన,మాజీ మున్సిపల్ చైర్మన్ లు అడువాల జ్యోతి లక్ష్మణ్, గిరి నాగభూషణం,మాజీ వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ కౌన్సిలర్ శివ కేసరి బాబు,ఒరుగంటి నగేష్,కొత్త ప్రతాప్, డి ఈ నాగేశ్వర్, ఏ ఈ శరన్,మున్సిపల్ సిబ్బంది,వార్డు,పట్టణ నాయకులు పాల్గొన్నారు.

## నేరాలు-దారుణాలు

## డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ వారికి జరిమానాలు

**■ మొక్కలు నాటించిన న్యాయయమూర్తి**

గోదావరిఖని, ప్రభాతవార్త:



గోదావరిఖని వన్‌టౌన్ పోలీసులకు డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడ్డ మందుబాబులచే న్యాయమూర్తి సారిక జరిమానా విధించి, మొక్కలు నాటించాలని ఆదేశించారు. డ్రంక్ అండ్ డ్రైవ్‌లో పట్టుబడ్డ మందుబాబును గోదావరిఖని వన్‌టౌన్ కోర్టు డ్యూటీ ఆఫీసర్ అఖి ఒకటవ అదనపు న్యాయమూర్తి ఎదుట హాజరు పరిచారు. దీంతోన్యాయమూర్తి సారిక ఒక్కొక్కరికి 2 వేల జరిమానా విధించారు. అంతేగాకుండా మందు బాబులచే గోదావరిఖని ప్రభుత్వ బాలికల పాఠశాల ఆవరణ శుభ్రం చేయించి, మొక్కలు నాటించాలని ఆదేశించారు. దీంతో పాఠశాల ఆవరణ శుభ్రం చేసి వారు మొక్కలు నాటారు.

## మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి

**◆పోచమ్మ ఆలయం వద్ద మొక్కలు నాటిన నాయకులు**

ఓదెల ప్రభాత వార్త:



బిజెపి పార్టీ నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా బీజేపీ జాతీయ పార్టీ అలాగే రాష్ట్ర పార్టీల పిలుపు మేరకు పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆదేశంతో ఓదెల మండల కేంద్రంలో మండల కన్వీనర్లు కో కన్వీనర్లు తీర్థాల కుమార్ దాత రాకేష్ పటేల్ కరెంగుల నవీన్ అనిల్ రావు ల అధ్యక్షతన పర్యావరణ పరిరక్షణలో భాగంగా అదేవిధంగా నరేంద్ర మోడీ ప్రధానమంత్రిగా 11 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా మండల కేంద్రంలోని బద్ది పోచమ్మ ఆలయం వద్ద మొక్కలు నాటారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జిల్లా మాజీ అధికార ప్రతినిధి అక్కపల్లి క్రాంతి పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్ర మోడీ 11 సంవత్సరాల పాలనలో దేశాన్ని అభివృద్ధి దిశగా నడిపిస్తూ ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. దేశంలోని మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడడం కోసం ప్రతి ఇంటికి మరుగుదొడ్లు ఇచ్చినటువంటి ఘనత కేవలం దేశ ప్రధాని నరేంద్ర మోడీ కె దక్కుతుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో బీజేవైఎం జిల్లా కార్యదర్శి పుల్లూరి పృథ్వీరాజ్ బిజెపి సీనియర్ నాయకులు ఆది సతీష్ రామినేని రాజేంద్రప్రసాద్ తుడి రాజేందర్ లింగాల గోపాల్ రెడ్డి భూషణ వేణి సత్యనారాయణ బిక్షపతి చర్లపల్లి రాజు ఖ్యాతం సాయి తదితరులు పాల్గొన్నారు.

## మందులు లేక ఇబ్బంది పడుతున్న కార్మికులు

గోదావరిఖని, ప్రభాతవార్త:

సింగరేణి ఆస్పత్రులలో మందులు లేక కార్మికులు ఇబ్బందులు పడుతున్నారని సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు భూపాల్ అన్నారు. సింగరేణి కాలరీస్ ఎంప్లాయిస్ యూనియన్ (సిఐటియు) ఆర్జీ 1 బ్రాంచ్ కమిటీ సమావేశం గోదావరిఖని శ్రామిక్ భవన్‌లో ఆరేపల్లి రాజమోళి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఇప్పటికైనా సింగరేణి యాజమాన్యం మందుల కొరత నివారణ చర్యలు యుద్ధ ప్రతిపాదికన చేపట్టాలని ఈ సమావేశంలో ఆయన డిమాండ్ చేశారు. సింగరేణి వ్యాప్తంగా మందుల కొరత నివారణ చర్యలు వెంటనే చేపట్టకపోతే ప్రత్యక్ష పోరాటాలకు దిగుతామని హెచ్చరించారు. సిఐటియు పెద్దపల్లి జిల్లా కార్యదర్శి ఎరవల్లి ముత్యంరావు, ఆర్జీ 1 అధ్యక్ష కార్యదర్శులు ఆరెపల్లి రాజమోళి, మెండె శ్రీనివాస్, తోట నరహరి రావు, పెద్దపల్లి శశికిరణ్, శ్రావణ్, వి.సాగర్ తదితరులు పాల్గొన్నారు.

## పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత

గోదావరిఖని, ప్రభాతవార్త:



పరిసరాల పరిశుభ్రత ప్రతీ ఒక్కరి బాధ్యత పలువురు అన్నారు. 100 రోజుల ప్రణాళికలో భాగంగా రామగుండం నగర పాలక సంస్థ ఆధ్వర్యంలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతీ ఒక్కరూ పరిసరాలను పరిశుభ్రత పాటించాలని, చెత్త ఎక్కడ పడితే అక్కడ వేయవద్దని, ఇండ్లకు వచ్చే చెత్త సేకరణ వాహనాలకు అందించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ పెద్దెల్లి తేజశ్వి ప్రకాష్, డివిజన్ అధ్యక్షులు రాజేష్, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు సమ్మయ్య, మార్గదర్శి స్కూల్ హెడ్ మాస్టర్ రవి, వార్డ్ ఆఫీసర్ మంగ, ఆర్‌పి సరోజ తదితరులున్నారు.

## ఇందిరమ్మ ఇల్లు అర్హులైన పేదలందరికీ మంజూరు చేయాలి

మంగపేట జూన్10, ప్రభాతవార్త:

ఇప్పుడు ఇందిరమ్మ ఇండ్లు లిస్టు లో వచ్చినవాళ్ల లో అనర్హులను తీసివేయాలని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయాలని కొమురం ధనలక్ష్మి ్మ అన్నారు.మంగపేట మండలంలో అర్హులలో కొందరికి మాత్రమే ఇందిరమ్మ ఇళ్ళను మంజూరు చేశారు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయాలి ఈ లిస్టులో అనర్హులను గుర్తించి తీసివేయాలని ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు 6 గ్యారంటీలు వృద్ధాప్య పింఛన్ వికలాంగుల పింఛన్ వితంతు పింఛన్లు వెంటనే పెంచి ఇవ్వాలని తులం బంగారం మహాలక్ష్మి ్మ పథకం రైతు భరోసా రుణమాఫీ నిరుద్యోగ భృతి ఇస్తామని చెప్పి కాంగ్రెస్ పార్టీ ప్రజలను మోసం చేస్తున్నారు.ప్రజా పాలన అని చెప్పుకునే కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజా పాలనలో వచ్చిన ఫిర్యాదులను ఇంతవరకు వాటిని పరిష్కరించలేదు ఎప్పుడు పరిష్కరిస్తారో ప్రజలకు తెలియజేయాలని ఇప్పుడు స్థానిక సంస్థలు ఎన్నికలు దగ్గర పడటంతో ఇందిరమ్మ ఇల్లు అని హడావుడి చేస్తున్నారు ప్రజలను మరోసారి మోసం చేస్తున్నారు.కాంగ్రెస్ పార్టీ మోసపూరిత వాగ్దానాలను నమ్మి ప్రజలు మోసపోవద్దని రానున్న స్థానిక సంస్థల ఎలక్షన్లలో కాంగ్రెస్ పార్టీకి ప్రజలు తగిన బుద్ధి చెప్తారని కొమురం ధనలక్ష్మి ్మ అన్నారు.

## ఖని ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో గుర్తు తెలియని మహిళ మృతదేహం

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



గత 6 రోజుల క్రితం గోదావరి నది ప్రాంతంలో అపస్మారక స్థితిలో పడి ఉన్న గుర్తు తెలియని మహిళను గోదావరిఖని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించగా, మహిళ ఆరోగ్యం, మానసిక స్థితి క్షీ ణించి చికిత్స పొందుతూ మంగళ వారం మృతి చెందిందని గోదావరిఖని వన్ టౌన్ ఇన్స్పెక్టర్ ఇంద్రసేన రెడ్డి తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురిలో గుర్తుతెలియని మహిళ మృతదేహం భద్రపరచడం జరిగిందని, మహిళ యొక్క వివరాలు తెలియ రాలేదని, ఫొటోలో ఉన్న మహిళను ఎవరైనా గుర్తిస్తే 8712656516కి సమాచారం అందించాలని తెలిపారు.

## ఖచ్చితంగా రిజర్వేషన్ విధానాన్ని పాటించాలి

**✸సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్ర.కా సొప్పదండి సింగరేణి కార్పొరేట్ ఎడ్యూకేషన్ జిఎంకు వినతి**

యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:

సింగరేణి ఆర్జీ 2 పాఠశాలలో విద్యార్థుల ప్రవేశాల్లో, బోధన, బోధనేతర సిబ్బంది నియామక విధానాలలో రిజర్వేషన్ విధానాన్ని ఖచ్చితంగా పాటించాలని సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి సొప్పదండి దుర్గాప్రసాద్ డిమాండ్ చేశారు. సింగరేణి కార్పొరేట్ ఎడ్యూకేషన్ జిఎంకు సింగరేణి మాదిగ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మంగళవారం వినతి అందజేశారు. అడ్మిషన్ నోటీసులో రిజర్వ్ సీట్లు, ఉద్యోగ ఖాళీలకు సంబంధించిన స్పష్టమైన మార్గదర్శకాలను ప్రదర్శించాలని, ఎంపికైన అభ్యర్థుల జాబితాను వారి కేటగిరీ వివరాలతోపాటు ప్రచురించడం ద్వారా ఎంపిక ప్రక్రియలో పారదర్శకతను అందించవచ్చని తెలిపారు. సామాజిక న్యాయం, విద్యలో సమానత్వం యొక్క సూత్రాలను నిలబెట్టడానికి అవసరమైన చర్య తీసుకోవాలని అన్నారు. వినతి అందజేసిన వారిలో అడకపురం చంద్రమోళి, గరిగంటి కుమార్, శృతిష్ తదితరులున్నారు.



## ప్రభుత్వ జూనియర్ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**మేడిపల్లి, ప్రభాతవార్త :**

మండల కేంద్రంలో ఉమ్మడి మండలాల దశాబ్దల కోరిక అయినటువంటి జూనియర్ కాలేజ్ మంజూరు ఆయన సందర్భంగా మేడిపల్లి మండల కేంద్రంలో కళాశాల లెక్చరర్లు, స్థానిక నాయకులు మండల కేంద్రంలోని ఇటీవలే టెన్త్ పాసైన విద్యార్థులు ఇంటి వద్దకు వెళ్లి కళాశాలలో చేరాలని ఇంటింటికి వెళ్లి అభ్యర్థించారు. ఈ సందర్భంగా మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు మాట్లాడుతూ ఎన్నికల సందర్భంలో చెప్పిన విధంగా జూనియర్ కాలేజ్ ఇప్పిచినటువంటి వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనన్నకు ఉమ్మడి మండల ప్రజలు, విద్యార్థులు మండల నాయకులు తరుపున హృదయ పూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. మంజూరు ఇప్పించడమే కాకుండా ఇదే సంవత్సరం తరగతులు ప్రారంభించడం జరిగిందన్నారు. జూనియర్ కళాశాలను ఉమ్మడి మండల



విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. మండల కేంద్రంలో దశాబ్దాలకైనటువంటి జూనియర్ కాలేజీ ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనన్న కృషితో సాధించుకున్నామని దాన్ని విద్యార్థులు అధికంగా చేరి విజయవంతం చేయగలరని లెక్చరర్లు స్థానిక నాయకులు కోరారు. ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ ప్రసాద్,రాజు,సాయి కృష్ణ రాంబాబు, అరుణ్, లక్ష్మణ్, జ్ఞానేశ్వర్, నాగేశ్వరి లు పాల్గొన్నారు

# కోరుట్ల వార్త

## ఆర్ఓఆర్ చట్టం అవగాహన

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన భూ భారతి ఆర్ఓఆర్ చట్టం పై మేడిపల్లి మండలం కొండాపూర్ గ్రామంలో రెవిన్యూ సదస్సులు నిర్వహించారు.ఈ సదస్సులో రైతుల నుండి భూ సమస్యల నిమిత్తం 28 అర్జిలను స్వీకరించినైనది. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ పి. మునిందర్, డిప్యూటీ తహసీల్దార్ ఆనంద్, కుమార్, ఆర్ఐ రమేష్, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు

**మేడిపల్లి, ప్రభాతవార్త :**



ప్రభుత్వ విప్,వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ ఆదేశాల మేరకు, మేడిపెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి గారి ఆధ్వర్యంలో మేడిపెల్లి మండల కేంద్రంలో పలువురికి సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేశారు. మండల కేంద్రానికి చెందిన మర్రిపెల్లి లింగం గౌడ్, అర్మూరి సంజన , గోపు రాజు, పెద్దవేన్ని రాజేష్ సీఎం సహాయనిధి చెక్కులను స్థానిక కాంగ్రెస్ నాయకులు లబ్ధిదారులకు చెక్కులను అందించారు. ముఖ్యమంత్రి సహాయనిధి నుండి ఆర్థిక సహాయం అందించడానికి కృషి చేసినటువంటి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, మేడిపెల్లి మండల అధ్యక్షులు ఏనుగు రమేష్ రెడ్డి, స్థానిక నాయకులకు లబ్ధిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చేపూరి నాగరాజు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ బలగం రాజేష్ మాజీ సర్పంచ్ ఉరుమడ్ల నర్సయ్య, మండల యూత్ ప్రధాన కార్యదర్శి మార్గం నవీన్, సీనియర్ నాయకులు గోపు రాజిరెడ్డి, వేములవాడ మధుకర్, తోట రాజేందర్, బొద్దుపల్లి చందు, దుమాల ప్రవీణ్, కుందారపు వినోద్, సల్మాన్, అంతడుపుల తిరుపతి తదితరులు పాల్గొన్నారు

## ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి మార్కింగ్స్

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



కోరుట్ల మండలంలోని గుమ్లాపూర్, మోహన్ రావు పేట గ్రామాల్లో ఇందిరమ్మ ఇండ్లకు మార్క్ అవుట్ కార్యక్రమం మంగళవారం చేపట్టారు . ప్రభుత్వ నిబంధన ప్రకారం 400 ఎస్ఎఫ్టీ నుంచి 600 ఎస్ఎఫ్టి లోపు ఇంటి నిర్మాణం ఉండేలా చూసుకోవాలని, ఇంటి నిర్మాణ పనులు వేగవంతంగాపూర్తి చేయాలని ఎంపీడీవో వోదెల రామకృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ నీరజ్, పంచాయతీ కార్యదర్శులు శ్రీనివాస్, సరిత,ఆయా గ్రామాల లబ్ధిదారులు, ఇందిరమ్మ కమిటీ మెంబర్లు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు ప్రకటించినందున ఆలయాల్లో ప్రత్యేక పూజలు

**కోరుట్ల, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అర్చక, ఉద్యోగులకు, ధూపదీప నైవేద్య అర్చకులకు పలు సంక్షేమ పథకాలు ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ స్థానిక శ్రీ వేంకటేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రి కొండా సురేఖ ల పేర్లపై ప్రత్యేక అర్చన, పూజా కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ యతిరాజం నరసయ్య, ధర్మకర్తలు శ్రీనివాస్, విజయ్ కుమార్, దివాకర్, రాములు, గంగాధర్, పద్మ, ఆలయ అర్చకులు బీర్నంది నరసింహాచారి, ఆలయ ఈవో విక్రమ్, జూనియర్ అసిస్టెంట్ నరసయ్య, సిబ్బంది పద్మ తదితరులు పాల్గొన్నారు

## పలు ఆలయాలకు తాత్కాలిక రోడ్లు ఏర్పాటు

**కోరుట్ల,ప్రభాతవార్త :**



రాబోయే ఆషాడ మాస సందర్భంగా గ్రామదేవతలకు నిర్వహించే పూజా కార్యక్రమాల్లో భాగంగా ఆలయాలకు తాత్కాలిక రోడ్లు మున్సిపల్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. పట్టణ శివారులోని మారమ్మ, మహాలక్ష్మి, పెద్దమ్మ, మదేలయ్య, ఐదు చేతుల పోచమ్మ దేవాలయం లకు వాగు మార్గం నుండి వెళ్ళుటకు రోడ్డు చదును చేశారు. ఈ సందర్భంగా వార్డ్ మాజీ కౌన్సిలర్ మోర్తాడ్ లక్ష్మీనారాయణ మాట్లాడుతూ పట్టణంలోని అన్ని వర్గాల ప్రజలు ఇట్టి ప్రాంతానికి వచ్చి మారమ్మ మహాలక్ష్మి ఐదు చేతుల పోచమ్మ పెద్దమ్మ మదేలయ్యా లకు మొక్కులు తీర్చుకొని వారి యొక్క కరుణాకటాక్షాలు పొందుతారణి, ప్రస్తుత వర్షాకాలం వర్షాలు చక్కగా కురిసి పంటలు సకాలంలో పండి రైతులందరూ చల్లగా ఉండాలన్నారు. ఇట్టి ఆలయాలకు తాత్కాలిక రోడ్డు ఏర్పాటు చేసి వాటికి మరమ్మత్తులు చేయడం హర్షనీయమన్నారు. ఈ కార్యక్రమంలో మాదిగ సంఘం అధ్యక్షులు శనిగారపు రాజేశం, మున్సిపల్ సిబ్బంది చిట్యాల రమేష్, సాయిలు తదితరులు పాల్గొన్నారు

## మధ్యాహ్న భోజన సహాయకులకు శిక్షణ


**కోరుట్ల, ప్రభాతవార్త :**



కోరుట్ల పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల పాఠశాలలో కాంప్లెక్స్ పరిధిలోని ప్రాథమిక,ప్రాథమికోన్నత, ఉన్నత,మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్,ప్రధానోపాధ్యాయులకు, మధ్యాహ్న భోజన సహాయకులకు శిక్షణ కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి గంగుల నరేశం మాట్లాడుతూ ప్రతి పాఠశాల పరిసరాలు, వంట పాత్రలు ,త్రాగునీరు, వంట సామాగ్రి శుభ్రంగా ఉండాలని వేడిగా ఉన్న పౌష్టికార ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని, రోజు వారీ మెనూ తప్పకుండా పాటించాలన్నారు. మధ్యాహ్న భోజన సహాయకులు విధిగా గ్లౌజులు ధరించాలని, చేతులను ఎప్పటికప్పుడు పరిశుభ్రం చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మండల నోడల్ అధికారి మార్గం రాజేంద్రప్రసాద్, కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు కృష్ణ మోహన్, సి.ఆర్.పి లు పి.గంగాధర్, జ్యోతి, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు సన్మానం

**కోరుట్ల రూరల్, ప్రభాతవార్త :**



తెలంగాణ రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన సందర్భంగా ధర్మపురి నియోజక వర్గ శాసన సభ్యులు, మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను కోరుట్ల మండల కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మంత్రిని మర్యాదపూర్వగా కలిసి శాలువాతో సత్కరించి అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు కొంతం రాజం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు మంతెన గంగానరసయ్య, మండలకార్యదర్శి ఎండి జనిల్, బహుజనగళం లింగంపల్లి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ సంఘం అధ్యక్షునిగా చెన్నవేని తిరుపతి..

తంగళ్ళపల్లి,ప్రభాతవార్త ..తంగళ్ళపల్లి మండలం పాపయ్య పల్లె గ్రామ యాదవ సంఘం నూతన కమిటీని సంఘ సభ్యుల సమక్షంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.యాదవ సంఘం అధ్యక్షులు గా చెన్నవేణి తిరుపతి, ఉపాధ్యక్షులు గా వేల్పుల మల్లేశం,కోశాధికారి గా గోగు మల్లేశం,ప్రధాన కార్యదర్శిగా చెన్నవేణి తిరుపతి,వేల్పుల సాయిప్రసాద్,సొల్ల లచ్చయ్య,సొల్ల చంద్రయ్య లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా తిరుపతి మాట్లాడుతూ యాదవ సంఘం బలోపేతానికి,అభివృద్ధికి కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో యాదవ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు..

# చినుకు పడితే చిత్తడే..

**◗రోడ్డును బాగు చేపించే నాధుడే లేడా..?**

**◗ప్రశ్నిస్తున్న కొల్వాయి యువత**

బీర్‌పూర్ ప్రభాతవార్త:

జగిత్యాల జిల్లా బీర్పూర్ మండలం కోల్వాయి గ్రామం నుండి చిన్న కోల్వాయి ఆరెపల్లి వెళ్లే మార్గం చినుకు పడితే చాలు చిత్తడిగా మారిపోతుంది. నిత్యం గోదావరికి ట్రాక్టర్లు టిప్పర్ల రాకపోకలతో రద్దీగా ఉండే రోడ్డు ప్రాంతాన్ని పట్టించుకునే వారే లేరని కొల్వాయి గ్రామస్తులు వాపోతున్నారు. గోదావరి నుండి వాహనాలు రాకపోకలు నిత్యం సాగడం వలన రోడ్డుపై ఎక్కడికి అక్కడ గుంతలు ఏర్పడి వర్షం పడితే రోడ్డు మొత్తం బురదమయం అవుతుందని తెలుపుతున్నారు. ఇటీవల కురుస్తున్న వర్షాలతో వాహనదారులు ఈ రోడ్డు కూడా ప్రయాణించాలంటే చాలా ఇబ్బంది పడుతున్నట్టు తెలిపారు. చాలా రోజుల నుండి సమస్యను సోషల్ మీడియా మాధ్యమాల ద్వారా అధికారుల దృష్టికి తీసుక వెళ్లేందుకు ప్రయత్నం చేస్తున్నప్పటికీ ఎవరు పట్టించుకోవడంలేదని కొలువై గ్రామ ప్రకలు యూత్ సభ్యులు తెలుపుతున్నారు. రాబోయే కొద్ది రోజుల్లో వర్షాకాలం మొదలు కాబోతున్నందున అధికారులు, నాయకులు, మాజీ ప్రజా ప్రతినిదులు సమస్య మీద దృష్టిదలిచి బురద మయం అవుతున్న రోడ్డు సమస్యను పరిష్కరించడానికి కృషి చేయాలని కోరుతున్నారు.





## మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఎస్పీ అశోక్ కుమార్

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ధర్మపురిలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రికి పూల బోకెన్ అందించి శుభాకాంక్షలు తెలియజేశారు

## కుల సంఘ భవనాలకు స్థలం కేటాయించాలి

**-ఇంచార్జ్ తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేసిన గ్రామస్తులు**

కొడిమ్యాల, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం 2025 సందర్భంగా నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ గ్రామ సభను మంగళవారం రోజున జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని చెప్యాల గ్రామంలో మండల ఇన్చార్జి తహసిల్దార్ కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా నూతన చట్టాలపై లబ్ధిదారులకు అవగాహన కల్పిస్తూ దరఖాస్తులు స్వీకరణ నిర్వహించారు. అనంతరం గ్రామంలోని రామాలయం ఆవరణలో సర్వేనెంబర్ 319 ప్రభుత్వ భూమి లో అన్ని కుల సంఘాల భవనాల నిర్మించుకోవడానికి అప్పటి గ్రామ పంచాయతీ పాలకవర్గం తీర్మానించిందని ఇట్టి కుల సంఘ భవనాల నిర్మాణానికి రెవెన్యూ పట్టాలు మంజూరు చేయాలని కోరుతూ మండల ఇన్చార్జ్ తహసీల్దార్ కిరణ్ కుమార్ కి మంగళవారం రోజున వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ ఎంపీటీసీ ఊట్కూరి మల్లారెడ్డి, తాజా మాజీ సర్పంచ్ ఊట్కూరి రాజశేఖర్ రెడ్డి, తాజా మాజీ ఉపసర్పంచ్ అక్క పెల్లి రాజేశం, బిజెపి మాజీ మండల అధ్యక్షులు అక్క పెల్లి రవీందర్, పద్మశాలి సంఘం అధ్యక్షులు బుచ్చి రాములు, రెడ్డి సంఘం అధ్యక్షులు నోముల రామ్ రెడ్డి, చిర్ర ప్రసాద్, గొర్ల కొమురయ్య, రాజగోపాల్ రెడ్డి, లక్ష్మీ ్మనారాయణ, గంగాధర్, నాగభూషణ చారి, గ్రామంలోని వివిధ సంఘాల సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## కూరగాయల సాగు, పశుపోషణపై అవగాహన

కొడిమ్యాల, ప్రభాతవార్త:



జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని పూడూరు గ్రామ రైతు వేదికలో రైతు నేస్తం కార్యక్రమాన్ని మంగళవారం రోజున మండల వ్యవసాయ అధికారిని జ్యోతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఇట్టి వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమంలో రైతులు నేరుగా తమ సందేహాలను శాస్త్రవేత్తలతో అడిగి తెలుసుకునే అవకాశం ఉంటుందని తెలియజేశారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు వానాకాలంలో పశువులలో వచ్చే వివిధ వ్యాధులపైన పాడి రైతులకు అవగాహన కల్పించారు. అదే విధంగా కూరగాయల సాగు పైన శాస్త్రవేత్తలు అవగాహన కల్పించగా పూడూరు గ్రామ రైతు రామ్ రెడ్డి టమాట పంటలో సూది పురుగు నివారణ గురించి తమ సందేహాన్ని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ అధికారులు శ్రీలత, గ్రీష్మ, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## జాతీయ జల్ జీవన్ మిషన్‌ని పకడ్బందీగా అమలు చేయాలి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



జాతీయ జల్ జీవన్ మిషన్ నిపకడ్బందీగా అమలు చేయాలనీ అధికారులు పేర్కొన్నారు. జాతీయ జల్ జీవన్ మిషన్ ని కార్యక్రమం అమలు చేయటం లో భాగంగా మంగళవారం తెలంగాణ రాష్ట్రము లోని 16 జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ని జాతీయ ఆదనపు సెక్రటరీ మరియు మిషన్ డైరెక్టర్ నిర్వహించారు. జిల్లాలో జరుగుతున్న గ్రామీణ నీటి సరఫరా, అంగన్వాడీలకు , గ్రామీణ స్కూల్స్ కి నీటి సరఫరా గురించి వివరించారు కార్యక్రమంలో జగిత్యాల జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్, రమేష్, మిషన్ భగీరథ ఇంట్రా ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ పాల్గొన్నారు.

# జగిత్యాల వార్త



## గల్ఫ్ కార్మికుల పిల్లలకు గురుకుల అడ్మిషన్లు మార్గదర్శకాల విడుదలకు మంత్రి పొన్నంకు విజ్ఞప్తి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ప్రభుత్వ గురుకుల పాఠశాలల్లో గల్ఫ్ కార్మికుల పిల్లలకు ఈ విద్యా సంవత్సరం నుంచి అడ్మిషన్లు ఇవ్వాలని రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ను స్టేట్ ఎన్నారై అడ్వయిజరీ కమిటీ చైర్మన్ మంద భీంరెడ్డి, మెంబర్ సింగిరెడ్డి నరేష్ రెడ్డి లు మంగళవారం హైదరాబాద్ లో కలిసి విజ్ఞప్తి చేశారు. ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి ఆదేశాల మేరకు గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీ.ఓ. నెం. 205 ప్రకారం... ప్రభుత్వ రెసిడెన్షియల్ స్కూల్స్ అడ్మిషన్ల మార్గదర్శకాలు విడుదల చేయాలని వారు కోరారు. గల్ఫ్ బాధితుల పిల్లలకు మొదటి ప్రాధాన్యత ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

## మోరపలిలో అమ్మ మాట.. అంగన్వాడి బాట కార్యక్రమం

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ మోరపల్లి గ్రామంలోని అంగన్వాడి కేంద్రం



2 లో మంగళవారం రోజున అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం లో భాగంగా ప్రీ స్కూల్ కి కొత్తగా వస్తున్న పిల్లలను ఆహ్వానించి పిల్లల తల్లులతో సెల్ఫీ తీసుకోవడం జరిగింది అనంతరం ఆరోగ్య లక్షి ్మ కమిటీ సభ్యులతో మహిళా సంఘాలసభ్యులతో సమావేశం ఏర్పాటు చేశారు ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ సంకోజి పద్మారాణి మాట్లాడుతూ 3 నుండి 6 సంవత్సరాల పిల్ల లను అంగన్వాడి స్కూల్ కి పంపించాలని కోరారు ఈ కార్యక్రమంలో పిల్లల తల్లిదండ్రులు మహిళా సంఘం ఆరోగ్య లక్షి ్మ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌కు వినతి పత్రం అందజేసిన గౌడ సంఘం సభ్యులు

జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:

జగిత్యాల మండలం రూరల్ హస్నాబాద్ గ్రామ గౌడ యోజన సంక్షేమ సంఘం సభ్యులు మంగళవారం రోజున జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ని ఎమ్మెల్యే క్వార్టర్స్ లో కలిసి గ్రామంలో గతంలో ఎమ్మెల్యే నిధులతో గౌడ సంఘ భవనం నిర్మించడం జరిగిందని ధన్యవాదాలు తెలిపి ఇట్టి గౌడ సంఘ భవనానికి బోరు మోటర్ ప్రహరీ గోడకు నిధులు మంజూరు చేయాలని వినతిపత్రాన్ని అందజేశారు సానుకూలంగా స్పందించిన ఎమ్మెల్యే నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో సభ్యులు వెంకటరాజం జలంధర్ ధర్మరాజు నాగరాజు సత్తయ్య గణేష్ నాగరాజు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# పొరుగు జిల్లా మహిళకు మండలంలో ఇందిరమ్మ ఇల్లు ?

## ● అధికారుల తీరుపై సర్వత్ర విమర్శలు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :

పేదవారి కలలను సహకారం చేయాలని ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లు ప్రవేశపెడుతుంటే గ్రామస్థాయిలో ఉన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు పారదర్శకంగా ఉండవలసిన అధికారులపై ఒత్తిడి తెచ్చి పొరపాట్లు చేస్తున్నారనే ఆరోపణలు ఉన్నాయి. ఊరి మహిళ కాకున్నా డబ్బా గ్రామంలో మేము ఇంత వరకు ఆమెను గ్రామంలో చూడలేదని ఆ పేరు వినలేదని, ఆయిన ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేయడంపై గ్రామస్తుల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో ఇందిరమ్మ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో 26 ఇందిరమ్మ ఇండ్లకు కమిటీ సభ్యులు ఆమోదం తెలిపారు. అనంతరం ఆ నివేదికను ఉన్నతాధికారులకు పంపించారు. ఇందిరమ్మ కమిటీ సభ్యులకు తెలియకుండానే ఇతర పేర్లను చేర్చి మంజూరు పత్రాలు అంద చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. మండల ఎంపీఓ ఆధ్వర్యంలో అధికారులు సర్వే నిర్వహించారు. కాని సర్వే చేసిన వారికి మాత్రం ఇందిరమ్మ ఇండ్లు రాలేదు. ఎంతో ఆశతో నూతనంగా ఇల్లు నిర్మించుకోవాలని ఉద్దేశంతో ఉన్న వారికి కాకుండా వేరే వారికి ఇచ్చారని సర్వేలో పాల్గొన్న కుటుంబాల సభ్యులు ఆరోపిస్తున్నారు .ఇదిలా ఉంటే నాగుల విజయలక్ష్మి ్మ అనే మహిళకు డబ్బా గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు ను అధికారులు కేటాయించారు. ఆ మహిళ ది డబ్బా గ్రామమే కాదాని ఉమ్మడి నిజామాబాద్ జిల్లా కమ్మర్ పెల్లి మండలంలోని ఓ గ్రామానికి చెందిన మహిళకు, డబ్బాలో ఉంటున్నట్లు నకిలీ ఆధార్ కార్డును సృష్టించి ఇల్లు మంజూరి చేశారని గ్రామంలో ఆరోపణలు వెల్లు వెత్తుతున్నాయి. గ్రామంలో ఉన్న వారికి కాకుండా వేరే వారికి ఎలా ఇస్తారు అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. ఆమె ఆధార్ కార్డు ద్వారా సర్వేను పూర్తి చేశామని అధికారులు చెప్తున్నారు. అయితే ఆ ఆధార్ కార్డు ఎక్కడిది ఆ ఇంటి నెంబర్ ఎవరిది అనేది ప్రశ్నార్థకంగా మారింది. కాంగ్రెస్ నాయకుల



ఒత్తిడి వల్ల అధికారులు ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేశారా ? లేక ఇంకా ఏదైనా కారణమా అనే సందేహాలు గ్రామంలో వ్యక్తం అవుతున్నాయి. సదర్ మహిళా నిజామాబాద్ జిల్లాలోని ఓ గ్రామం అని సమాచారం. అధికారులు ఇప్పటికైనా గ్రామంలో పూర్తి విచారణ చేసి అర్హులైన వారికి ప్రభుత్వం కేటాయించిన ఇండ్లను ఇవ్వాలని గ్రామస్తులు కోరుతున్నారు. కాగా సదర్ మహిళా చూపించిన ఆధార్ కార్డు పై ఉన్న ఇంటి నెంబర్ డబ్బా గ్రామానికి చెందిన మరో వ్యక్తి ఇంటి నెంబర్ గా చూపుతుంది. అధికారులు ఆధార్ కార్డు పై ఇంటి నెంబర్ పై గ్రామ పంచాయతీలో రికార్డులను పరిశీలించగా వేముల గోవర్ధన్ పేరు ఉన్నట్లు సమాచారం. కాగా వేముల గోవర్ధన్ సైతం పై మహిళ తన ఇంటిపై ఆధార్ కార్డ్ ఎలా పొందింది అనే విషయం తనకు తెలియదని మండల ఎంపీడీవోకు ఫిర్యాదు చేసినట్లు సమాచారం. దీంతో ఇందిరమ్మ ఇండ్ల ఎంపికలు అధికారులకు తెలియకుండా రాజకీయ నాయకుల ప్రమేయంతో జరిగిందనేది తెలియకనే తెలుస్తుంది అనేది నిజం. ఈ సంఘటనతో అధికారులు తిరిగి పూర్తిస్థాయిలో ఇంటింటా విచారణ జరిపి సరి అయిన లబ్ధిదారులకు ఎంపిక చేయాల్సి న అవసరం ఎంతైనా ఉంది.

# ప్రభుత్వ ఆసుపత్రిలో మెరుగైన వైద్య సేవలు

## ◗జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ ఆసుపత్రుల్లో మెరుగైన వైద్య సేవలు అందించడం జరుగుతుందని,ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ అన్నారు.పట్టణంలోని కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల వైద్యాధికారులు, సూపర్వైజర్లు,ఏఎన్ఎం లు,గర్భిణీ స్త్రీలతో మంగళవారం సమన్వయ సమావేశం ఏర్పాటుచేసారు.ఈసందర్భంగా డా.ప్రమోద్ కుమార్ మాట్లాడుతూ..గర్భిణుల 100!! కాన్పులు ప్రభుత్వ ఆసుపత్రిలో అయ్యేటట్లుగా ప్రతి గర్భిణీ స్త్రీ కి అవగాహన కలిగించాలని వైద్య సిబ్బందికి సూచించారు.అలాగే సాధారణ కాన్పుల వల్ల కలిగే లాభాలు గురించి గర్భిణీ స్త్రీలకు, తల్లులకు గ్రామాలలో అవగాహన కల్పించాలని,ప్రభుత్వ ఆసుపత్రిలో/ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో గర్భిణీ స్త్రీలకు అందించే సేవల గూర్చి క్షేత్రస్థాయిలో ఏఎన్ఎంలు,ఆశ కార్యకర్తలు వివరించాలని అన్నారు.ఆసుపత్రులకు వివిధ రకాల ఇబ్బందులతో వచ్చే వారికి వైద్య



సిబ్బంది అందుబాటులో ఉంటూ సేవలు అందించాలని పేర్కొన్నారు.అనంతరం గర్భిణీ స్త్రీలకు డా. కె .ప్రమోద్ కుమార్ పండ్లను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ సాజిద్ అహ్మద్,జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ శ్రీనివాస్,జిల్లా మాత శిశు అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి,జిల్లా ప్రోగ్రాం అధికారి డాక్టర్ సమ్యుద్దిన్,మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్ రెడ్డి,గైనకాలజిస్ట్ డాక్టర్ మాధవి,వైద్య సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# అనుమతి లేని ఆసుపత్రులపై చర్యలు

## ◆ పట్టణంలో పలు ప్రైవేటు ఆసుపత్రిల తనిఖీ
## ◆ జిల్లా వైద్య,ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కె.ప్రమోద్ కుమార్

మెట్‌పల్లి,ప్రభాతవార్త:

ప్రభుత్వ అనుమతి లేకుండా ప్రైవేటు ఆసుపత్రిలు,డయాగ్నొస్టిక్ సెంటర్ లు నిర్వహిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్ పేర్కొన్నారు. పట్టణంలోని పలు ప్రైవేట్ ఆసుపత్రులు డయాగ్నస్టిక్ సెంటర్ లను మంగళవారం జిల్లా వైద్యాధికారి తనికీ చేయగా.. అందులో శ్రీ గణేష్ హస్పిటల్,యశోద హాస్పిటల్, యస్ యస్ డయాగ్నస్టిక్,స్వాతి డయాగ్నస్టిక్ సెంటర్ లు ఆకస్మికంగా తనిఖీ చేసి నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న వీటికి నోటీసులు జారీ చేసినట్లు తెలిపారు. పట్టణంలోనిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న ప్రైవేటు ఆసుపత్రులు, డయాగ్నస్టిక్ సెంటర్ లపై కఠినమైన చర్యలు తీసుకుంటామని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా మాత శిశు ప్రోగ్రాం అధికారి డాక్టర్ జైపాల్ రెడ్డి,మండల వైద్యాధికారి డాక్టర్ అంజిత్ రెడ్డి,వైద్య సిబ్బంది పాల్గొన్నారు.



# మెట్‌పల్లి వార్త



## ఇంటి నెంబర్‌పై ఎంపీడీవోకు ఫిర్యాదు

ఇబ్రహీంపట్నం, ప్రభాతవార్త :



మండలంలోని డబ్బా గ్రామానికి చెందిన తన ఇంటి నెంబర్ పై డబ్బా గ్రామంలో ఓ మహిళకు ఇందిరమ్మ ఇల్లు కేటాయించడంపై మంగళవారం ఎంపీడీవో చంద్రశేఖర్ కు వేముల గోవర్ధన్ ఫిర్యాదు చేశారు. ఆయన తెలిపిన వివరాల ప్రకారం డబ్బా గ్రామంలో ఓ మహిళకు ఇందిరమ్మ ఇల్లును ఆధార్ కార్డు ఆధారంగా ఇల్లును కేటాయించామని అధికారులు చెబుతుండగా. ఆమెకు కేటాయించిన ఆధార్ కార్డు పై, వేముల గోవర్ధన్ ఇంటి నెంబర్ సదర్ మహిళా ఇచ్చిన ఆధార్ కార్డు పై ఉన్న నెంబరు ఒకేలా ఉండడంతో గ్రామస్థాయి పంచాయతీ కార్యదర్శి రవళి దగ్గరకు వచ్చి అడగగా. నాకు ఏం తెలియదు నాకు ఏం సంబంధంలేదు, ఎంపీడీవో కార్యాలయానికి వెళ్ళండి అని సూచించడంతో ఎంపీడీవో కార్యాలయానికి వెళ్లి ఇంటి నెంబర్ల పై విచారించి తగు చర్యలు తీసుకోవాలని ఎంపీడీవోకు లిఖితపూర్వకంగా ఫిర్యాదు చేసినట్లు వేముల గోవర్ధన్ తెలిపారు.

## కాశీబాగ్ మందిరం ఇన్చార్జిగా లక్ష్మణ్

మెట్‌పల్లి అర్బన్ ప్రభాత వార్త:



పట్టణంలోని కాశీభాగ మందిరానికి పాత పాలకవర్గం సమయం ముగించి నందున జువ్వాడి నర్సింగ్ రావు ఆదేశానుసారం మంగళవారం మెట్పల్లి పట్టణంలోని కాశీ బాగ్ మందిరం పాత కమిటి సభ్యులు కొత్త కమిటీ పాలకవర్గం గురించి చర్చించడం జరిగింది. కాశి బాగ్ మందిరం తాత్కాలిక ఇంచార్జిగా దొంతుల లక్ష్మణ్ (గణేష్ మెడికల్) నియమించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మెట్పల్లి పట్టణ అధ్యక్షులు జెట్టి లింగం, యమ రాజయ్య, ఎర్రోళ్ల హనుమాన్లు, నాయిని సురేష్ కాశి బాగ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా గంగాధర్

మెట్ పల్లి,ప్రభాతవార్త:

పట్టణంలోని గోల్ హనుమాన్ మున్నూరు కాపు సంక్షేమ సంఘం అధ్యక్షుడిగా సంగు గంగాధర్‌తో పాటు కార్యవర్గాన్ని మంగళవారం ఏక గ్రీవంగా ఎన్నుకున్నారు.ఉపాధ్యక్షులుగా వొల్లడపు లింబాద్రి ,పుప్పాల ఆత్మరాం,కార్యదర్శిగా బెజ్జంకి నవీన్,కోశాధికారిగా బొడ్ల రాజేందర్ లను సంఘ సభ్యులందరు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందని తెలిపారు.ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు సంగు గంగాధర్ మాట్లాడుతూ..నన్ను ఏకగ్రీవంగా ఎన్నుకున్న సంఘ సభ్యులందరికీ ఆయన కృతజ్ఞతలు తెలుపుతూ, సంఘ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని పేర్కొన్నారు.ఈకార్యక్రమంలో సంఘ సభ్యులు పాల్గొన్నారు.



# దారి ఇలా.. ఆసుపత్రికి వెళ్ళేది ఏలా

గంభీరావుపేట, ప్రభాతవార్త

:అధికారులు నాయకుల నిర్లక్ష్యం ఆసుపత్రికి వెళ్లే రోగులకు అవస్థలు తప్పడం లేదు. గంభీరావుపేట మండల కేంద్రంలోని సామాజిక ఆరోగ్య కేంద్రానికి వెళ్లే దారి అధ్వానంగా మారింది. దారి ఇలా ఉంటే వెళ్ళేది ఎలా అని ఆసుపత్రికి నిత్యం వెళ్లే ప్రాంత ప్రజలు మండి పడుతున్నారు. ఆస్పత్రికి వెళ్లే ప్రధాన రహదారిలో బోరు మోటర్ ఉండి నిత్యం నీరు ప్రవహిస్తుండడం రహదారి బురద కూపముగా మారింది. వివిధ చికిత్సలకై ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్లే ప్రజలు బురద మయంగా ఉన్న దారి గుండా ఆసుపత్రికి వెళ్లడానికి నానా అవస్థలు పడుతున్నారు. నెలల తరబడిగా ఇదే తంతు కొనసాగిన ఆసుపత్రి పర్యవేక్షణకు వచ్చే అధికారులు, నాయకులకు కళ్ళ ఎదుట కనిపించిన వారు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు తప్ప మరమ్మత్ చర్యలు తీసుకున్న దాఖలాలు మాత్రం కనిపించడం లేదు. వర్షాకాలం ముందే రహదారి వెంట నిత్యం ఈ పరిస్థితి నెలకొని ఉంటే



మునుముందు భారీ వర్షాలతో ఈ ప్రాంతం బురద మయమై నడవలేని పరిస్థితి ఏర్పడుతుందని ప్రాంత ప్రజలు వాపోతున్నారు. నీరు నిల్వ ఉండకుండా సీజన్ వ్యాధులు ప్రబలకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకునే అధికారులకు బురదమయంగా మారిన రోడ్డు మాత్రం వారికి కనిపించడం లేదని ప్రజలు బాహాటంగా ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు, ప్రాంత నాయకులు ఆసుపత్రి రహదారి వెంట నీరు నిల్వ ఉండకుండా రోడ్డు బాగుకు తగు చర్యలు తీసుకోవాలని ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

# సిరిసిల్ల వార్త

# ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులందరికీ ఇందిరమ్మ ఇండ్లు

వీర్నపల్లి ప్రభాత వార్త:



రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజాపాలన ప్రభుత్వంలో అర్హులైన పేదలందరికి ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వడం జరుగుతుందాని కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మండలంలోని బాబాయి చెరువు తండా గ్రామంలో మంగళవారం రోజు భూక్య గేనిబాయికి చెందిన ఇందిరమ్మ ఇంటికి ఇందిరమ్మ ఇండ్ల గ్రామ కమిటీ సభ్యులు, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు భూక్య సంతోష్ నాయక్ మండల ఎంపిడిఒ వాజిద్,హోసింగ్ ఏ ఇ చైతన్య,గ్రామ కార్యదర్శి వెన్నెలతో కలసి భూమి పూజ చేయడం జరిగింది కార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య మదన్ నాయక్,అజ్మీరా గోవింద్ నాయక్, బానోత్ దుపా నాయక్, లకావత్ రాజవ్వ, భూక్య లహరి,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు భూక్య సంతోష్ నాయక్, లకావత్ శ్రీను నాయక్, భూక్య ప్రకాష్ నాయక్, ఫీల్డ్ అస్టెంట్ అజ్మీరా రాజు నాయక్ తదితరులు పాల్గొనడం జరిగింది

# గోరంటాలలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు



గంభీరావుపేట, ప్రభాతవార్త:

ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం అనుబంధ కళాశాల బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, జిల్లెల్ల శాస్త్రవేత్తల మరియు కృషి విజ్ఞాన కేంద్రం, జమ్మికుంట శాస్త్రవేత్తల ఆధ్వర్యంలో మంగళవారం గంభీరావుపేట మండలం గోరంటాల గ్రామపంచాయతీ కార్యాలయంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు మరియు వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా డా. జి. ప్రియదర్శిని, వ్యవసాయ శాస్త్రవేత్త మాట్లాడుతూ సుస్థిర వ్యవసాయంలో భాగంగా మట్టి పరీక్ష ఆధారంగా ఎరువుల వాడకం, యూరియా వాడకాన్ని ఎలా తగ్గించుకోవచ్చు, సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పచ్చి రొట్ట , పశువుల ఎరువు వాడకం, బిందు సేద్యం, రసీదులను ఎలా భద్రపరుకోవాలి, సాగు నీటిని ఆదా చేయడం, పంట మార్పిడి పాటించడం, చెట్లను పెంచడం తద్వారా పర్యావరణాన్ని కాపాడడం వంటి అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు.కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సంపన్న రైతు దేశానికి గర్వ కారణం అనే ఉద్దేశ్యం తో వికసిత్ కృషి సంకల్ప్ అభియాన్ అనే కార్యక్రమంను కేంద్ర మరియు రాష్ట్ర ప్రభుత్వ పథకాల గురించి రైతులకు నేరుగా శాస్త్రవేత్తలు అవగాహన కల్పించారు రైతుల పంటల సాగులో ఎదురవుతున్న సమస్యలను, నూతన సాంకేతిక పరిజ్ఞానం గూర్చి రైతులకు క్లుప్తంగా వివరించారు. రైతులు అడిగిన పలు సందేహాలను శాస్త్రవేత్తలు నివృత్తి చేశారు. కార్యక్రమంలో బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, డా. ఎం. సంధ్యారాణి భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి, కృషి విజ్ఞాన కేంద్రం విజయ్, ఏ. ప్రశాంతి, మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్, వ్యవసాయ విస్తరణాధికారులు సాయితేజ, ముకుందం, వ్యవసాయ శాస్త్ర విద్యార్థులు సుభాష్, నవ్య లతో పాటు పలువురు రైతులు మహిళలు పాల్గొన్నారు.

# వీర్నపల్లి మండల రైతుల ముంగిట్లో వ్యవసాయ శాస్త్రవేత్తలు

వీర్నపల్లి ప్రభాత వార్త:



వీర్నపల్లి మండల కేంద్రంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల శాస్త్రవేత్తలు వీర్నపల్లి మండల రైతు వేదికలో "రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు " కార్యక్రమన్ని మంగళవారం రోజు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో రైతులు పంటలకు సిఫార్సు చేసిన మోతాదులోనే యూరియాను వినియోగించాలని , అధిక మోతాదులో యూరియా వాడకం వలన కలిగే నష్టాలను వివరిస్తూ, పచ్చిరొట్ట ఎరువులు, వర్మీ కంపోస్ట్, పేడ ఎరువులను వినియోగించాలని సూచించారు. భూసార పరీక్షల ఫలితాలను బట్టి పంటలకు ఎరువులను వాడడం వలన సాగు ఖర్చు తగ్గించవచ్చు అని సూచించారు. అన్తేకాకుండా, చీడ పీడల ఉధృతిని బట్టి సరియైన మోతాదులో రసాయనిక మందులను వాడడం, జీవ ఎరువుల పై అవగాహన కల్పించారు.అలాగే పంట మార్పిడి అవశ్యకత పచ్చిరొట్టల ఎరువు లాభాల గురించి తెలపడం జరిగింది. వాటితో పాటు పామాయిల్ సాగు వలన కలిగే లాభాలను గురించి తెలపడం జరిగింది. పంటల్లో సమగ్ర సస్యరక్షణ పద్ధతులను పాటించడం, పంట వైఫల్యాల సమయంలో పంట భీమా పొందే విధి విధానాలను రసాయనిక మందుల కొనుగోలు రసీదులను భద్రపరచడం యొక్క ఆవశ్యకతను విపులంగా వివరించారు. సుస్థిరమైన వ్యవసాయంలో పంట మార్పిడి యొక్క ప్రాముఖ్యతను, సాగునీటి యాజమాన్యం నిర్వహణపై సమాచారాన్ని వివరించారు. రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తలతో అధికారులతో పంటకు సంబంధించిన విషయాలపై చర్చించి సందేహాలను నివృత్తి చేసుకున్నారు.అనంతరం శాస్త్రవేత్తలు, రైతులు, అధికారులు, ఈ కార్యక్రమంలో తెలుసుకున్న అంశాలను పాటిస్తామని రైతులచే ప్రతిజ్ఞ చేయించారు ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ రాములు నాయక్, వైస్ చైర్మన్ లెంకల లక్ష్మన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ భూక్య మదన్ నాయక్, జోగుల మంజుల కాంతయ్య, బాబు జగ్జీవన్ రామ్ వ్యవసాయ కళాశాల, సిరిసిల్ల, వ్యవసాయ శాస్త్రవేత్తలు, డా. కె. కనక దుర్గ, కె. భవ్యశ్రీ., న్యఏ.ఓ. కొత్తపల్లి జయ, ఏ.ఈ.వో. నేరెళ్ల దీపిక, ఏ.ఈ.వో. టి.వి.రామరావు, విద్యార్థులు, ఆర్. ఆశిష్,బి. సుచిత్ర, రైతులు గంగాధరి సంజీవ్, దేవానందం, మోజెస్, పాటి సుదర్శన్, పద్మయ్య, మండేపల్లి రవి, జోగుల యాకోబు, జక్కుల నరేష్ భూక్య సంతోష్ నాయక్ చిదుర రమేష్, లక్ష్మి నారాయణ, మడుగుల శేఖర్,మహిళా రైతులు పాల్గొన్నారు.

# పెంచిన స్టూడెంట్స్ బస్ పాస్ ఛార్జీలు తక్షణమే తగ్గించాలి

సిరిసిల్ల బ్యూరో, ప్రభాతవార్త





తెలంగాణ రాష్ట్ర ఆర్టీసీ యాజమాన్యం విద్యార్థుల బస్ పాస్ ఛార్జీలను 20!! పెంచుతూ తీసుకున్న నిర్ణయాన్ని తక్షణమే వెనక్కి తీసుకోవాలని, జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అనుమతులు లేకుండా నడిపిస్తూ అడ్మిషన్స్ చేస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఎస్ఎఫ్ఐ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు శనిగరపు రజనీకాంత్ మాట్లాడుతూ ఇప్పటికే గతంలో పెంచిన బస్ ఛార్జీలు, స్టూడెంట్స్ పాస్ ఛార్జీలు కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. మళ్లీ 20!! ఛార్జీలు పెంచి అమలు చేస్తే బలహీన వర్గాలకు చెందిన విద్యార్థులు ప్రధానంగా ఉన్నత విద్య కోసం బస్ నమ్ముకున్న విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొని చదువుకు దూరం అయ్యే ప్రమాదం ఉంది. ఆర్టీసీ యాజమాన్యం ఇప్పటికే చాలా రూట్లలో విద్యార్థులు కోసం బస్సులు నడపడం లేదు. ఒక ప్రక్క బస్సులు సంఖ్య పెంచి, ఉచిత బస్ సౌకర్యం కల్పించాలని డిమాండ్ వస్తున్న నేపథ్యంలో ఛార్జీలు, బస్ పాసులు పెంచే ఆలోచన చేయడం దుర్మార్గపు చర్య. తక్షణమే పాసుల ఛార్జీలు పెంపు ఆలోచనలు విరమించుకోవాలి. లేకుంటే అన్ని డిపోల ఎదుట ఎస్ఎఫ్ఐ ఆందోళన కార్యక్రమాలకు పిలుపునిస్తామని అన్నారు, అదేవిధంగా జిల్లా వ్యాప్తంగా అనుమతులు లేని పాఠశాలలు ఉన్నాయని వాటిని పర్యవేక్షణ చేయడంలో జిల్లా విద్యాధికారుల లోపం స్పష్టంగా కనబడుతుందని వెంటనే పర్మిషన్ లేని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలను సీజ్ చేయాలని అన్నారు అదేవిధంగా విద్యా సంవత్సరం ప్రారంభమైతున్న నేపథ్యంలో ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతులు కల్పించాలని, అద్దె భవనాల్లో నడుస్తున్న గురుకులాలు, కేజీబీవీలు, సంక్షేమ హాస్టళ్లకు ,పక్కా భవనాలు నిర్మించాలని పెండింగ్ లో ఉన్న స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ వెంటనే విడుదల చేయాలని విద్యాశాఖ మంత్రిని నియమించాలని డిమాండ్ చేశారు, లేని యెడల ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఉద్యమాలు ఉధృతంగా నిర్వహిస్తామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు కళ్యాణ్ కుమార్, జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్, జిల్లా గర్ల్స్ కన్వీనర్ సంజన, జిల్లా కమిటీ సభ్యులు సాయి భరత్, శివ ,నాయకులు జస్వంత్, అఖిల్, అక్షయ్, రాకేష్, తదితరులు పాల్గొన్నారు.

# వల్లంపట్లలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని వల్లంపట్ల గ్రామంలో మంగళవారం అమ్మ మాట అంగన్ బాట కార్యక్రమం జరిగింది. మహిళా శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమానికి సిడిపివో ఉమారాణి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.అంగన్ వాడి బాట లో భాగంగా కేంద్రాన్ని అలంకరించిన తీరుకు అధికారి సంతోషం వ్యక్తం చేశారు. మామిడి ఆకుల తోరణాలతో అంగన్ వాడి కేంద్రాన్ని సర్వాంగ సుందరంగా తయారు చేశారని కొనియాడారు. అనంతరం ఆమె పిల్లల తల్లిదండ్రులను ఉద్దేశించి మాట్లాడారు. తల్లిదండ్రులతో పాటు గ్రామ పెద్దలుకార్యక్రమంలో భాగస్వాములు కావాలని కోరారు. కేంద్రములో నూతన చేరికల పిల్లలను ప్రోత్సహించాలన్నారు. చిన్న వయస్సులో పిల్లలను ప్రయివేట్ పాఠశాలకు పంపిస్తే మానసికంగా,శారీరకంగాఇబ్బందులు ఎదుర్కొంటారని సూచించారు. ప్రభుత్వం అంగన్ వాడి కేంద్రాలలో అన్ని వసతులతో పాటు నాణ్యమైన ఆహారాన్ని అందిస్తున్నారని తెలిపారు.పౌష్టిక ఆహారముతో పాటు ప్రతి పిల్ల వాడికి కోడి గుడ్డు గర్భవతులకు పాలు, కోడి గుడ్డు అందజేస్తున్నామని అన్నారు.పిల్లలకు అంగన్ వాడి కేంద్రాలే పునాదులు అన్నారు. అంతే కాకుండా రాబోయే రోజుల్లో ఇంకా బలవర్ధకమైన ఆహారాన్ని అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని సూచించారు. అంగన్ వాడి పరిసరాలను శుభ్రంగా తయారు చేయాలని, స్వంత ఇల్లు లాగ అలంకరించాలని టీచర్లకు తెలిపారు. షెడ్యూల్ ప్రకారం ఈ నెల 10 నుండి 17 వరకు కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ చంద్రకళ, టీచర్లు దొడ్డ రేఖ,చిత్ర రేఖ, పిల్లలు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.



# ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

- ప్రతి పల్లెలో కార్యకర్తల ఆధ్వర్యంలో కేక్ కటింగ్, పండ్లు పంపిణీ

**మానకొండూర్, ప్రభాతవార్త:**



మానకొండూరు మండల కేంద్రంలోని పల్లె మీద బస్టాండ్ వద్ద మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి ఆధ్వర్యంలో మానకొండూరు ఎమ్మెల్యే, డిసిసి అధ్యక్షుడు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. ముందుగా మండల అధ్యక్షుడు రవీంద్రచారి, కాంగ్రెస్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి తాళ్ల పెల్లి సంపత్ గౌడ్, మండల కాంగ్రెస్ నేతలు కలిసి కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేపట్టారు. అలాగే కరీంనగర్ వరంగల్ ప్రధాన జాతీయ రహదారిపై టపాసులు పేల్చి, పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు రవీంద్ర చారి మాట్లాడుతూ ప్రజా సమస్యలపై నిరంతరం కృషి చేస్తున్న గొప్ప నేత మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ అని తెలిపారు. ఎమ్మెల్యే కవ్వంపల్లి ప్రజల ఆశీస్సులతో భవిష్యత్తులో మరింత ఉన్నత పదవులు పొందాలని, ఆయన ఆయురారోగ్యాలతో నిండు నూరేళ్ల జీవించాలని ఆకాంక్షించారు. అలాగే మండల పరిధిలోని గంగిపల్లి, గట్టు దుద్దెనపల్లి,వెల్ది,జగ్గయ్యపల్లి,దేవంపల్లి, లలితాపూర్, అన్నారం, పచ్చునూర్, ఊటూర్, పలు గ్రామాలలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, గ్రామ నేతల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి జన్మదిన వేడుకల సందర్భంగా కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేపట్టారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ ఓదెలు, మార్కెట్ వైస్ చైర్మన్ రామిడి తిరుమల్ రెడ్డి,ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, రామిడి తిరుపతి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు కొంద్ర సురేష్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు కనకం అశోక్, మండల కిషన్ సెల్ అధ్యక్షుడు బుర్ర శ్రీకాంత్ గౌడ్, ననుమాల బాబురావు, గుజ్జ ప్రభాకర్, ఏనగంటి శ్రీకాంత్, కనకం కుమార్, బుర్ర శ్రీధర్, కనకం రాకేష్, గుడాల మహేందర్ గౌడ్, మాడ తిరుపతిరెడ్డి, చల్లపల్లి నర్సయ్య, రామిడి శ్రీనివాసరెడ్డి, గోపు శ్రీనివాస్ రెడ్డి, ప్రభాకర్, శ్రీనివాస్, ప్రేమ్ కుమార్, ఎడ్ల శ్రీధర్, రాపాక సుభాష్,మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# కొండపల్కల గ్రామంలో రెవెన్యూ సదస్సులు

**మానకొండూర్,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని కొండపల్కల గ్రామంలో మంగళవారం భూ భారతి రెవెన్యూ సదస్సు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మండల తాహసిల్దార్ విజయ్ కుమార్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేపట్టిన భూభారతి ఆర్ఓఆర్ చట్టం ద్వారా భూ సమస్యలు పరిష్కారం అవుతాయని, రైతులు తమ సమస్యలను రెవెన్యూ సదస్సులో అధికారుల దృష్టికి తీసుకువస్తే పరిష్కారం కోసం కృషి చేస్తామన్నారు. రెవెన్యూ సదస్సులను మండల ప్రజల సద్వినియోగం చేసుకోవాలని కోరారు. గ్రామంలో భూ సమస్యలపై 278 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నయాబ్ తాహసిల్దార్ సమ్మయ్య, ఆర్ఐ లు ప్రీతి, రాములు సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటింటా బడిబాట కార్యక్రమం

కరపత్రాల పంపిణీ

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త**




జగిత్యాల మండల రూరల్ పరిధిలోని జాబితాపూర్ గ్రామంలో మంగళవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయుల ఆధ్వర్యంలో బడిబాట కార్యక్రమం నిర్వహించారు పాఠశాలకు సంబంధించిన వసతులు తెలియజేస్తూ కరపత్రాలను వాడవాడలో పంపిణీ చేశారు ఎన్.ఎం.ఎం.ఎస్ స్కాలర్షిప్ పొందిన విద్యార్థిని సుహానా ను ఉపాధ్యాయులు అభినందించారు అత్యధిక విద్య అర్హత ఉపాధ్యాయులు ఉన్నారని ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను చేర్పించాలని ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేష చలపతి కోరారు ఈ కార్యక్రమంలో రాజ శేఖర్ రాజు శ్రీనివాస్ గణేష్ అంగన్వాడి టీచర్ కళావతి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికలకు బిజెపి నేతలు సిద్ధంకండి

మానకొండూర్ లో బిజెపి మండల కార్యవర్గ సమావేశం

**మానకొండూర్, ప్రభాతవార్త :**



మండల కేంద్రంలో మంగళవారం బిజెపి మండల పార్టీ అధ్యక్షులు కంది రాజిరెడ్డి ఆధ్వర్యంలో బిజెపి కార్యవర్గ సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి జిల్లా కోశాధికారి వైద రామానుజం హాజరై మాట్లాడుతూ నరేంద్రమోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 11 సంవత్సరాల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 370 ఆర్టికల్ రద్దు, అయోధ్య రామమందిర నిర్మాణం, ట్రిపుల్‌తలాక్ బిల్లు,వంటి సాహసోపేతమైన నిర్ణయాలను నరేంద్రమోడీ చేపట్టి విజయం సాధించారని గుర్తుచేశారు.పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్ ముష్కరులను హతమార్చిన తీరును యావత్ ప్రపంచమే మెచ్చుకుందన్నారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు గుర్రాల వెంకట్ రెడ్డి, రంగు భాస్కరాచారి మాట్లాడుతూ కార్యకర్తలందరూ స్థానిక సంస్థల ఎన్నికలకు సిద్ధంగా ఉండాలని అత్యధిక స్థానాల్లో బిజెపి అభ్యర్థులు గెలుపొందాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు గుర్రాల వెంకటరెడ్డి జన్మదిన వేడుకల సందర్భంగా మండల అధ్యక్షుడు కందిరాజిరెడ్డి ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అప్పాని తిరుపతి,బిజెపి మాజీ మండల అధ్యక్షులు రాపాక ప్రవీణ్, ఓబీసీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మియాపురం లక్ష్మణాచారి, జిల్లా కార్యవర్గ సభ్యులు దూలం కిరణ్‌గౌడ్, మండల నాయకులు పోచంపల్లి శ్రీనివాస్, శీలం కుమార్ యాదవ్, మార్గొండ రమేష్ పటేల్, గాడిచర్ల భూమయ్య,మీసా రమణయ్య, మాచర్ల కోటేశ్వర్,ఆది మూలం శ్రీనివాస్, ఆరెపల్లి సునంద్ కుమార్, బుద్దుల తిరుపతి,కోల శ్రీనివాస్,సంఘసాని నరసింహారెడ్డి,మంద శ్రీనివాస్, ఉప్పు సాయినితీష్ పటేల్, ముత్యం వినయ్, ఆకుల మధు, మారం సంపత్, కూరాకుల రాజు, తుడిచర్ల మహేందర్, నందగిరి బలరాం, తుడిచెర్ల మహేందర్, బుద్దుల దేవేందర్,దాడి ప్రవీణ్,గంగాదేవి శ్రీనివాస్, బీరాల సురేష్, వైద వైదికరావు, రుద్రవరం మధుకర్, తంగళ్ళపల్లి సంపత్, ముద్దసాని కార్తీక్, దొంగల శ్రీధర్,కట్కూరి రాజిరెడ్డి, మాదాసు కుమారస్వామి,బొంగాని మధు తదితరులు పాల్గొన్నారు.

# జిల్లావ్యాప్తంగా డీసీసీ చీఫ్ పుట్టినరోజు వేడుకలు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ అధ్యక్షుడు,మానకొండూరు ఎమ్మెల్యే డా.కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా మంగళవారం జిల్లావ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు కేక్ కటింగ్ చేయడంతో పాటు ఆలయాల్లో ప్రత్యేక పూజలు, అనాథలు వికలాంగులకు పండ్లు బ్రెడ్ పంపిణీ,పలు సమాజ సేవ కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది.పుట్టినరోజు వేడుకలపై కరీంనగర్ డిసిసి కార్యాలయం నుంచి ప్రెస్ నోట్ విడుదల చేసి వివరాలు వెల్లడించారు. కరీంనగర్ పట్టణంలో ఎస్సీ సెల్ నాయకుడు అస్తపురం రమేష్ ఆధ్వర్యంలో శాతవాహన యూనివర్సిటీ వద్ద కేక్ కటింగ్ చేశారు.జిల్లా కాంగ్రెస్ ఎస్టి సెల్ ఆధ్వర్యంలో చింతకుంట శాంతినగర్ స్టేజి వద్ద కేక్ కటింగ్ చేయడం జరిగింది.

# గ్రామ మహిళా సంఘాల పధధికారులకు శిక్షణ తరగతులు

**జగిత్యాల రూరల్ ప్రభాతవార్త:**



జగిత్యాల మండలంలోని ఐకెపి కార్యాలయంలో గ్రామ మహిళాసంఘాల పదాధికారులకు శిక్షణ తరగతులను మంగళవారం రోజున నిర్వహించారు జిల్లా ఐకెపి సెర్ప్ ఎపిడి చరణ్ దాస్ శిక్షణ తరగతులకు హాజరై మాట్లాడుతూ స్టేట్ సెర్ప్ సి. ఇ. ఓ.ఆదేశాల మేరకు జిల్లా డి. ఆర్. డి. ఓ. పర్యవేక్షణ లో జిల్లాలో అన్ని మండలాల్లో నూత్నంగా ఎన్నికైన గ్రామ మహిళా సంఘాల కార్యవర్గ సభ్యులకు రెండు రోజుల చొప్పున వారి విధులు బాధ్యతలు గ్రామ సంఘాల నిర్వహణ కట్టుబాట్లు ఆర్థిక లావాదేవీలపై అవగాహన ప్రభుత్వం ద్వారా అందించే సేవలు ఆయా శాఖల తో సమన్వయం స్వశక్తి సంఘాల పర్యవేక్షణ మండల జిల్లా సమాఖ్యలో బాధ్యతలు తదితర అంశాల గూర్చి చెప్పడం జరుగుతుందని అన్నారు జిల్లా ఐ.బి. డి.పి. యం. మాణిక్ రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో పాత 18 మండలాల్లో రోజు వారిగా ఎస్.ఆర్. పి లచే శిక్షణ తరగతులు ఇవ్వడం జరుగుతుందన్నారు. సెర్ప్ ద్వారా వచ్చిన స్టేట్ రిసోర్స్ పర్సన్ యు. లలిత, కే. అన్నపూర్ణ శిక్షణ తరగతులు ఇవ్వడం జరిగింది ఈ శిక్షణ తరగతులకు జిల్లా ఏ.పి.యం.హుస్సేన్ సి.సి. లు పి. గంగారం, బి.రవీందర్ జీ.శ్రీనివాస్ మండల సమాఖ్య అధ్యక్షురాలు మారు సత్తవ్వ, కార్యదర్శి కవిత సమాఖ్య అసిస్టెంట్ పద్మ రెండు క్లస్టర్ ల గ్రామ సమాఖ్య కార్యవర్గ సభ్యులు తదితరులు హాజరయ్యారు.

# ట్రాఫిక్ ఏసిపిని కలిసిన ఓదెల మాజీ సర్పంచ్ మహేందర్

**ఓదెల ప్రభాత వార్త:**




రామగుండం ఏసిపి.సి హెచ్ శ్రీనివాస్ ను ఓదెల మాజీ సర్పంచ్, కాంగ్రెస్ నాయకులు ఆకుల మహేందర్ కలిశారు. ఇటీవల రామగుండం ఏ సి పి గా బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసును మంగళవారం సాయంత్రం రామగుండం ఏ.సి.పి కార్యాలయంలో ఓదెల మాజీ సర్పంచ్ ఆకుల మహేందర్ మర్యాదపూర్వకంగా కలిసి పూల బొకే అందించి శుభాకాంక్షలు తెలిపి శాలువాతో ఘనంగా సన్మానం చేశారు.

# పర్వతారోహకుడికి అభినందన

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**

తెలంగాణకు చెందిన యువ పర్వతారోహకుడు భూక్య యశ్వంత్ యువతకు ఆదర్శంగా నిలుస్తున్నాడని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. మంగళవారం యశ్వంత్ జిల్లా కలెక్టర్ ను కలిసి తాను అధిరోహించిన మిజోరం, మణిపూర్, త్రిపుర, అరుణాచల్ ప్రదేశ్, రాజస్థాన్ రాష్ట్రాల్లోని ఎత్తైన శిఖరాల ఫోటోలను కలెక్టర్ కు అందించారు. ఈ సందర్భంగా యశ్వంత్ ను కలెక్టర్ అభినందించారు. భవిష్యత్తులో మరింత ఎత్తైన శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు.

# ఊపిరి ఉన్నంత వరకూ ప్రజలకు సేవ చేస్తా

◉ జన్మదిన వేడుకలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి

**మానకొండూరు,ప్రభాతవార్త:**



ఊపిరిఉన్నంత వరకు ప్రజలకు సేవ చేస్తానని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ స్పష్టం చేశారు.మంగళవారం తిమ్మాపూర్ మండలం అల్గునూరు లోని ఉన్నతి కన్వెషన్ లో పార్టీ శ్రేణుల మధ్య ఆయన జన్మదిన వేడుకలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు తుద వరకు శ్రమిస్తానన్నారు. కష్టాల్లో వెన్నంటి ఉంటూ వస్తున్న పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటానని,వారి కష్టసుఖాల్లో పాలుపంచుకుంటానన్నారు.చివరి క్షణంలో మంత్రి పదవి రాకపోవడంపై డాక్టర్ కవ్వంపల్లి వ్యాఖ్యానిస్తూ పదవులు శాశ్వతం కాదని, అనుబంధాలే శాశ్వతమన్నారు. మంత్రి పదవి రాలేదని ఎవరూ నిరాశపడవద్దని, ప్రజల ప్రోత్సాహంతో ఆ ప్రయత్నాన్ని కొనసాగిస్తానని, ప్రయత్నించే వారికే విజయం సొంతమవుతుందన్నారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసేందుకు తరలివచ్చిన ప్రజలకు,పార్టీ శ్రేణులకు, అభిమానులకు ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు.

**సుల్తానపూర్ లో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు**

మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణజన్మదిన వేడుకలు పార్టీ శ్రేణుల మధ్య జరుపుకునేందుకు హైదరాబాదు నుంచి సతీసమేతంగా విచ్చేసిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కు తిమ్మాపూర్



మండలం నుస్తులాపూర్ గ్రామంవద్ద ఘన స్వాగతం లభించింది.ఎమ్మెల్యే వస్తున్న విషయం తెలుసుకున్న పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో నుస్తులాపూర్ చేరుకుని ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన వేదికపై కేక ను కట్ చేశారు. అనంతరం స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. తదుపరి గ్రామంలోని హనుమాన్ గుడిలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ పూజారులు తీర్థ ప్రసాదాలు ఇచ్చి ఆశీర్వచనాలు అందజేశారు.

# విద్యార్థులకు నాణ్యమైన భోజనం తయారు చేయాలి

**కలెక్టర్ పమేలా సత్పతి**

**కరీంనగర్ రూరల్,ప్రభాతవార్త:**



ప్రభుత్వ వసతి గృహాల్లోని విద్యార్థులకు నాణ్యమైన భోజనాన్ని తయారు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి వంట చేసే సిబ్బందికి సూచించారు.జిల్లాలోని అన్ని కేజీబీవీలు,బాలికల రెసిడెన్షియల్ హాస్టళ్లలో వంట చేసే 90 మంది సిబ్బందికి రామడుగు మండలం వెదిర గ్రామంలోని కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో ఒకరోజు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు.ఈ శిక్షణ కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి హాజరై సిబ్బంది వంట చేస్తున్న విధానాన్ని పరిశీలించారు. శిక్షణలో భాగంగా వంట సిబ్బంది తయారుచేసిన భోజనాన్ని రుచి చూశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వంట సిబ్బంది వ్యక్తిగతంగా పరిశుభ్రత పాటిస్తూ వంటగది పరిసరాలను కూడా శుభ్రంగా ఉంచుకోవాలన్నారు.వంట చేసేందుకు పరిశుభ్రమైన నీరు వాడాలని,నాణ్యతతో కూడిన భోజనం తయారు చేయాలని అన్నారు.డైట్ మెనూలో పేర్కొన్న విధంగా వివిధ రకాల పిండి వంటలు,ఫలహారం వంటివి రుచికరంగా చేయాలన్నారు. శిక్షణలో నేర్చుకున్న ప్రకారం వంట చేయాలని సూచించారు. కేజీబీవీలలో స్థలం ఉన్నందున వంటకు ఉపయోగకరమైన కరివేపా వంటి మొక్కలు నాటాలని,స్వీట్ పొటాటో వంటి పాదులు వేయాలని,కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసిల్దార్ రాజేశ్వరి, జిల్లా బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి,కేజీబీవీ ప్రిన్సిపాల్ కవిత పాల్గొన్నారు.

## బండి సంజయ్ కేంద్రం నుంచి చిల్లిగవ్వ తేలేదు

**కరీంనగర్ టౌన్,ప్రభాతవార్త:**



కరీంనగర్ ఎంపీగా రెండవసారి బండి సంజయ్ కుమార్ గెలిచి కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి అయి సంవత్సరం గడిచినప్పటికీ కేంద్ర ప్రభుత్వం నుంచి చిల్లిగవ్వ కూడా తెలేదని బిఆర్ఎస్ పార్టీ నగర అధ్యక్షుడు చల్ల హరిశంకర్ ఆరోపించారు.మంగళవారం కరీంనగర్ ఆయన ప్రెస్ మీట్ నిర్వహించి మాట్లాడారు. ఈజీఎస్, అమృత్,లాంటి ఆన్ గోయింగ్ పథకాల పనులను చూపెట్టి అబద్ధాన్ని నిజమని నమ్మించే ప్రయత్నం బీజేపీ నేతలు చేస్తున్నారని విమర్శించారు.బండి సంజయ్ కు చిత్తశుద్ధి ఉంటే కేంద్రం నుండి ఉమ్మడి కరీంనగర్ జిల్లాకు నవోదయ పాఠశాలలు సైనిక్ స్కూల్స్ మంజూరు చేయించాలని తెలిపారు.వేములవాడ, కొండగట్టు, ఇల్లందకుంట ఆలయాలను ప్రసాద్ స్కీంలో చేర్చి అభివృద్ధి చేయాలన్నారు. కరీంనగర్ నుండి తిరుపతికి ప్రతిరోజు రైలు నడిచేలా చర్యలు తీసుకోవాలన్నారు.నిరుద్యోగ యువత ఉపాధి కోసం కేంద్రం నుంచి కొత్త పరిశ్రమలు ఏర్పాటు చేయించాలని డిమాండ్ చేశారు.

## ప్రాంగణ నియామకాల్లో వాగేశ్వరీ విద్యార్థుల ఎంపిక

**తిమ్మాపూర్, ప్రభాత వార్త :**

కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం రామకృష్ణ కాలనీ లో గల వాగేశ్వరి కాలేజ్ ఆఫ్ ఫార్మసి కళాశాలలో మెడికో ఇంక్ ఆధ్వర్యంలో ప్రాంగణ నియమాలు జరిగిగాయని వాగేశ్వరి విద్యా సంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంధ్ర శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఈ నియమాకాల్లో సుమారు 120 మంది విద్యార్థులు పాల్గొనగా, అన్ని విభాగాల్లో ఉత్తమ ప్రతిభ కనబర్చి 59 మంది విద్యార్థులు ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వారిని వాగేశ్వరి విద్యాసంస్థల ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంధ్ర శ్రీనివాస్ రెడ్డి అభినందించారు. ఈ కార్యక్రమం లో వాగేశ్వరి విద్యాసంస్థ ప్రధాన కార్యదర్శి డాక్టర్ గంధ్ర శ్రీనివాస్ రెడ్డి, సంయుక్త కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్స్ సీ. హెచ్ ప్రకాష్ రెడ్డి, వి. వినోద్,ప్రిన్సిపాల్స్ ఎం. శ్రీనివాస్ రెడ్డి, ఆర్. రామకృష్ణ, ప్లేస్మెంట్ అధికారి. వి. శ్రవణ్ కుమార్, అధ్యాపకులువిద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## పూల మొక్కను అందజేసిన జిల్లా అధికార ప్రతినిధి మధుకర్

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన సందర్భంగా మండలంలోని కాచాపూర్ గ్రామానికి చెందిన ఊకంటి మధుకర్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి మంగళవారం పూల మొక్కను అందజేశారు ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి ఎలుక పెల్లి సంపత్ నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడీ బడి బాట

**తిమ్మాపూర్, ప్రభాత వార్త:**



వీకరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలంలోని అలుగునూరు కాకతీయ కాలనీలో గల అంగన్వాడీ 2 కేంద్రంలో అంగన్వాడి బడి బాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో జిల్లా డి డబ్ల్యూవో సరస్వతి హాజరై మాట్లాడుతూ బడికి వెళ్ళని పిల్లలను గుర్తించి వారి తల్లిదండ్రులకు బడికి వెళ్లడం యొక్క ప్రాముఖ్యతను తెలపాలన్నారు.ప్రతి ఇంటికి వెళ్లి మూడు నుంచి ఐదు సంవత్సరాల పిల్లలను గుర్తించి వారిని బడికి పంపాల్సిందిగా తల్లిదండ్రులను ప్రోత్సహించాలని తెలిపారు.పిల్లల విద్యభ్యాసానికి ప్రతి తల్లిదండ్రులు కృషి చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో సీడీపీఓ సీ.హెచ్ శ్రీమతి,సూపర్వైజర్ ఇస్రత్,అంగన్వాడీ టీచర్,తల్లిదండ్రులు, పాల్గొన్నారు.

# కరీంనగర్ వార్త

## మృతుల కుటుంబాలకు బియ్యం పంపిణీ

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని కేశవపట్నం గ్రామానికి చెందిన సుతారి రాంబాబు, గొల్లపల్లి కనకయ్య, మేకల రమేష్ లకు అదే గ్రామానికి చెందిన సముద్రాల సంపత్, మాదిగ హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంగళవారం వివిధ కారణాల వలన ఇటీవల మృతి చెందిన కుటుంబాలను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. కుటుంబానికి 25 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎండి సాబీర్ ఎస్టి నవాబ్ రాచర్ల సమ్మయ్య ఎండి సాజిత్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి జన్మదిన వేడుకలు

**శంకరపట్నం, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలో మంగళవారం మానకొండూరు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగోని బసవయ్య ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో హుజురాబాద్ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ నాంపల్లి తిరుపతి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గోపగాని బసవయ్య మాజీ జెడ్పిటిసి శ్రీనివాస్ గౌడ్ కాంగ్రెస్ పార్టీ జిల్లా కార్యదర్శి గట్టు తిరుపతి అన్ని గ్రామాల అధ్యక్షులు మాజీ ప్రజాప్రతినిధులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## యంబిఏ విద్యార్థులకు వీడ్కోలు

**తిమ్మాపూర్, ప్రభాతవార్త:**



మండల కేంద్రంలోని రామకృష్ణ కాలనీ లోని వాగేశ్వరి ఇంజనీరింగ్ కళాశాలలో ఎంబీఏ విభాగము విద్యార్థులు" హోరిజన్స్ " పేరుతో జూనియర్ ఎంబీఏ విద్యార్థులు సీనియర్స్ ఎంబీఏ విద్యార్థులకు ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా వాగేశ్వరి కళాశాల జనరల్ సెక్రటరీ డాక్టర్ గంధ్ర శ్రీనివాస్ రెడ్డి హాజరై మాట్లాడుతూ ఎం బి ఎ పూర్తి చేసికొని వెళ్తున్న విద్యార్థులు నిజ జీవితం లో అడుగుపెడుతున్నందుకు చాలా ఆనందం గా ఉందని,విద్యార్థులు ఉన్నత రంగాల్లో రాణించి తల్లి దండ్రులకు కళాశాల కు మంచి పేరు తీసుకరావాలని, అలాగే తమ కళాశాలకు అతిథిగా రావాలని ఆకాంక్షించారు. అనంతరం కళాశాల సంయుక్త కార్యదర్శి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ యంబిఏ విద్యార్థులు ఉద్యోగం కోసం చూడకుండా మంచి వ్యవస్థాపకులుగా ఎదగాలని అన్నారు.ఈ కార్యక్రమం లో ప్రిన్సిపాల్ సీ హెచ్ శ్రీనివాస్, విభాగాదిపతి మనోహర్ అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో గొల్లకురుమలను విస్మరించిన ప్రభుత్వం..

### గొర్రెల పెంపకందారుల సహకార సంఘం కార్యదర్శి నరేష్

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత గొల్లకురుమలకు అన్ని రంగాలలో తీవ్ర అన్యాయం జరుగుతున్నదని, రెండు రోజుల క్రితం జరిగిన మంత్రివర్గ విస్తరణలో కాంగ్రెస్ ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇస్తామని ఊరించి.. ఉడికించి, చివరికి మొండి చేయి చూపించారని జమ్మికుంట మండలం గొల్లకురుమల, గొర్రెల పెంపకందారుల సహకార సంఘం కార్యదర్శి కొమ్ము నరేష్ ఆందోళన వ్యక్తం చేసారు. రాష్ట్రంలో ప్రభుత్వం బిసి సామాజిక వర్గానికి పెద్దపీట వేస్తున్నామని చెపుతున్నప్పటికి బిసిలకు ఎక్కడ న్యాయం జరగడంలేదని ఆయన అన్నారు. ప్రభుత్వ మంత్రివర్గ విస్తరణలో కురుమ గొల్లలకు మంతి పదవి కేటాయించకపోవడమే నిలువెత్తు సాక్ష్యం అన్నారు. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగినటువంటి రెండోవ బిసి సామాజిక వర్గం కురుమల గొల్ల కులం. ఆ కులానికి మంత్రి పదవి ఇవ్వకపోవడం కాంగ్రెస్ ప్రభుత్వానికి మాయని మచ్చ అన్నారు. నాడు తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీ ముఖ్యమంత్రి కేసిఆర్ అధికారంలో ఉన్న రోజుల్లో కురుమలకు, గొల్లలకు మంత్రి పదవి ఇచ్చి, గొర్ల యూనిట్లను కేటాయించి, ఒక నూతన ఒరవడికి శ్రీకారం చుట్టిందని, అలాంటి కురుమలకు దశల వారిగా రావల్సిన గొర్ల యూనిట్ల స్కీంను కాంగ్రెస్ ప్రభుత్వం ఇవ్వకపోవడమే కాకుండా ఈ రోజు మంత్రి పదవి కేటాయించకపోవడం ఈ ప్రభుత్వానికి కక్షపూరితమైనటువంటి స్వభావం ఉందని నరేష్ తీవ్రంగా దుయ్యబట్టారు. కాంగ్రెస్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు వెంటనే మంత్రివర్గ విస్తరణలోకి తీసుకుని మంత్రి పదవి ఇవ్వాలని డిమాండ్ చేసారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా కురుమ గొల్ల బిడ్డలు ఏకమై రాష్ట్ర వ్యాప్తంగా నిరసన కార్యక్రమాలు చేపడుతామని నరేష్ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు జింకరి రమేష్, తనుగుల రాకేష్, నీలం సిద్దులతో పాటు పలువురు పాల్గొన్నారు.



# ఇల్లందకుంటలో ఘనంగా.. డిసిసి అధ్యక్షులు కవ్వంపల్లి జన్మదిన వేడుకలు..

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ నియోజకవర్గంలోని ఇల్లందకుంట మండల కేంద్రంలో మంగళవారం జిల్లా డిసిసి అధ్యక్షులు, మానకొండూర్ ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు నియోజకవర్గ ఇంచార్జి ఒడితల ప్రణవ్ ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పెద్దికుమార్ ఆధ్వర్యంలో సీతారామచంద్రస్వామి దేవస్థానం ముందు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు కేకు కట్ చేసి సత్యనారాయణ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షులు పెద్ది కుమార్ మాట్లాడుతూ కరీంనగర్ జిల్లా పార్టీ అధ్యక్షులు కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా అపరఅయోధ్య శ్రీ సీతారామచంద్రస్వామి దేవాలయంలో ఈ సందర్భంగా ప్రత్యేక అర్చనలు, పూజలు చేసి, కేకు కట్ చేయడం జరిగిందని పెద్దికుమార్ అన్నారు. కవ్వంపల్లి సత్యనారాయణ డిసిసి అధ్యక్షులుగా, ఎమ్మెల్యేగా కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కీలకంగా పనిచేస్తూ ప్రజాప్రభుత్వంలో వినూత్న కార్యక్రమాలను ప్రజల వద్దకు తీసుకెళ్లి, ప్రజలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటున్నాడని కుమార్ కొనియాడారు. మానకొండూర్ నియోజకవర్గంలో మొదటి సారిగా గెలిచిన సత్యనారాయణ ఎమ్మెల్యే ఆన్ వీల్స్ పేరుతో కొత్త కార్యక్రమాన్ని చేపట్టారని కుమార్ అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కనుమల్ల సంపత్, పెద్ది శివ, వి రామకృష్ణ, మహేష్, ఎస్ గోపాల్, యండి లాల్‌మమ్మద్, కిషన్, పరమేశ్వర్, చిరంజీవి, యం మల్లేష్, యం వీరారెడ్డిలతో పాటు పలువురు కాంగ్రెస్ పార్టీ నేతలు పాల్గొన్నారు.



# ప్రతివ్యక్తి.. తన పుట్టినరోజు కానుకగా ఒక మొక్కను నాటాలి.. మున్సిపల్ కమీషనర్ పిలుపు

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:*

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం జూన్ రెండోవ తేది తెలంగాణ రాష్ట్ర ఆవతరణ దినోత్సవం నుండి రాష్ట్ర వ్యాప్తంగా మున్సిపాలిటీలు, కార్పోరేషన్‌లలో వంద రోజుల ప్రత్యేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాల పండుగను జరుపుకునే విధంగా ప్రణాళికలు రూపొందించారు. అందులో భాగంగానే మంగళవారం కరీంనగర్ జిల్లా హుజూరాబాద్ మున్సిపాలిటీ కార్యాలయంలో బుడిగ జంగాల కాలనీకి చెందిన అంగన్వాడీ టీచర్, సామాజిక కార్యకర్త కోటోజు జ్యోతిరాణి ముందుకు వచ్చి తన కుమారుడి జన్మదినం సందర్భంగా మున్సిపాలిటీలో అనేక రకాల మొక్కలను కమీషనర్ కెంసారపు సమ్మయ్య, మున్సిపల్ సిబ్బంది చేతుల మీదుగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమీషనర్ కె సమ్మయ్య మాట్లాడుతూ హుజూరాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలందరూ వారి, వారి పుట్టినరోజు సందర్భంగా బర్త్‌డే కానుకగా ఒక మొక్కను నాటి దాని పరిరక్షణ బాధ్యతను ప్రతి ఒక్కరు చేపట్టాలని కమీషనర్ పిలుపునిచ్చారు. ఆ విధంగా మొక్కలు విరివిరిగా నాటినప్పుడే పర్యావరణ పరిరక్షణతో ఆరోగ్యకరమైన జీవితం అన్ని వర్గాల ప్రజలకు అందుతుందని కమీషనర్ అన్నారు. హుజూరాబాద్ మున్సిపాలిటీ పచ్చదనం పరిశుభ్రతతో రాష్ట్రానికే ఆదర్శంగా నిలువాలని, మొక్కల పెంపకంతోనే మన ఆరోగ్యం మెరుగుపడుతాయని ఆయన అన్నారు. మున్సిపల్ కార్యాలయ ఆవరణలో ఈ సందర్భంగా వందలాది మొక్కలు నాటారు. కమీషనర్ సమ్మయ్య ఆధ్వర్యంలో మేనేజర్ రావుల భూపాల్‌రెడ్డి ప్రత్యేకంగా మొక్కలు నాటారు. సామాజిక కార్యకర్త జ్యోతిరాణి పలురకాల ఔషద మొక్కలను తన కొడుకు జన్మదినం సందర్భంగా కొనుగోలు చేసి తీసుకువచ్చారు. కేకులు కట్ చేసి దుబారా ఖర్చుల చేయకుండా మొక్కలు నాటి ఆరోగ్యానిచ్చే మొక్కలను ప్రజాసంక్షేమానికి ఆశించి మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని జ్యోతి పిలుపునిచ్చారు. గత 20సంవత్సరాలుగా తమ పిల్లల పుట్టినరోజు సందర్భంగా మొక్కలు నాటడం, వాటిని సంరక్షించడం ఆనావాయితీగా మారిందన్నారు. జ్యోతిరాణి మున్సిపల్ అధికారులు, సిబ్బంది అభినందించారు. ఈ సందర్భంగా 10వేల రూపాయల విలువ చేసే విజ్ఞానాన్ని అందించే పుస్తకాలను లైబ్రరీకి అందజేసారు. ఈ కార్యక్రమంలో వాకర్స్ అసోసియేషన్ మండల యాదగిరి, పి కిరణ్‌కుమార్, జి హర్షవర్దన్, సిహెచ్ సత్యరాజు, కె శ్రీధర్, ఎస్ వెంకటేష్, బి రాజు, డాక్టర్లు సుధాకర్, అంగన్వాడీ టీచర్ సుకన్య, సబిత, ఫాతిమలతో పాటు మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



# మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు శుభాకాంక్షలు తెలిపిన హుజూరాబాద్ కాంగ్రెస్ నేతలు

*జమ్మికుంట (హుజూరాబాద్), ప్రభాత వార్త:*

తెలంగాణ రాష్ట్ర కేబినేట్ మంత్రిగా ఆదివారం రాజ్‌భవన్ లో ప్రమాణస్వీకారోత్సవం చేసిన అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను మంగళవారం రాత్రి హుజూరాబాద్ నియోజకవర్గం సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దేశిని కోటి, రాష్ట్ర మాజీ ఎస్‌సి సెల్ జాయింట్ కన్వీనర్ దొంత రమేష్, భోగంపాడు మాజీ సర్పంచ్ జిల్లేల తిరుపతి రెడ్డి, మండల మాజీ అధ్యక్షులు, మాజీ సర్పంచ్ కల్లెం సత్యనారాయణ రెడ్డి, సింగిల్ విండో సొసైటి చైర్మన్ ఎక్కటి మధుసూదన్ రెడ్డి, మాజీ సర్పంచ్ జిల్లేల శ్రీపాల్ రెడ్డి, మంత్రి లక్ష్మణ్ కుమార్ కు ఘనంగా శాలువాలు కప్పి పుష్పగుచ్ఛం అందజేశారు. కాంగ్రెస్ పార్టీలో జెండా మోసి, పార్టీ అభివృద్ధికి కృషి చేసిన ఏ కార్యకర్తకు నష్టం జరగదని, అందుకు నిలువెత్తు నిదర్శనం పార్టీకి ఒక కార్యకర్తగా సేవలు అందించిన లక్ష్మణ్ కు రాష్ట్ర కాంగ్రెస్, కేంద్ర అధిష్ఠానం అడ్లూరి లక్ష్మణ్ సేవలను గుర్తించి ఒక దళిత బిడ్డకు మంత్రి ఇవ్వడమే ఒక నిదర్శనమని రాష్ట్ర నాయకులు దేశిని కోటి కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానానికి కృతజ్ఞతలు తెలిపారు.



# హుజూరాబాద్ వార్త



# ప్రజలకు ఉచితంగా వైద్యం అందించడం ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యత

### -- ప్రభుత్వ ఆసుపత్రి సందర్శనలో బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి

*జమ్మికుంట (హుజూరాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:*

నిరుపేదలకు పూర్తిగా ఉచితంగా వైద్యం అందించడం ప్రజాస్వామిక వ్యవస్థలో ప్రభుత్వాల కనీస బాధ్యతని, ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో నాణ్యమైన వైద్యం అందించినప్పుడే సర్కార్ దవాఖానాలపై నమ్మకం ఏర్పడుతుందని బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి అన్నారు. మంగళవారం హుజూరాబాద్ పట్టణ బిజెపి శ్రేణులతో కలిసి స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిని గంగాడి కృష్ణారెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో అందుతున్న వైద్య సేవల పై, రోగుల సమస్యల గురించి ఆయన ఆరా తీశారు. అనంతరం ఆసుపత్రి సిబ్బంది, వైద్యులను కలిసి ముచ్చటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... కాంగ్రెస్ సర్కార్ ప్రజల ఆరోగ్య భద్రత పట్ల నిర్లక్ష్యం చూపుతుందన్నారు. ముఖ్యంగా నిరుపేద ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రులలో సరైన వైద్య సదుపాయాలు అందే పరిస్థితి లేదని ఆరోపించారు. పలు వైద్య విభాగాల సేవలు అరకొరగా అందే దుస్థితిలు ఉన్నాయని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రిలో వైద్య సేవలు సరిగా లభించకపోవడంతో, నిరుపేద ప్రజలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లి వైద్యం కోసం భూములు, ఇల్లు, వాకిలి అమ్ముకునే పరిస్థితుల్లో ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అందుకే ప్రజలకు ప్రభుత్వ ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలతో నాణ్యమైన వైద్యం అందించడానికి రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. మౌళిక వసతుల కల్పన కోసం తగిన చర్యలు చేపట్టాలన్నారు. ముఖ్యంగా హుజూరాబాద్ ప్రధాన ఆసుపత్రిలో అన్ని రకాల వైద్య సేవలు లభించే విధంగా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఇక్కడి ఆసుపత్రిలో రోగులు పలు వైద్య సేవల విషయంలో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. ప్రభుత్వ ఆసుపత్రులను నమ్ముకుని వస్తున్న ప్రజలకు, రోగులకు మెరుగైన వైద్య సేవలను అందించడానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు. కేంద్ర ప్రభుత్వం ప్రజా ఆరోగ్య భద్రత కోసం పెద్దపీట వేసిందని, ఆ దిశగా రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆరోగ్య భద్రత కోసం ఆలోచించి తగిన నిర్ణయాలు చర్యలు చేపట్టాలన్నారు. ఈ కార్యక్రమానికి హుజూరాబాద్ బిజెపి పట్టణ అధ్యక్షులు తూర్పాటి రాజు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఈనుకొండ నాగేశ్వర్ రెడ్డి, జిల్లా కార్యవర్గ సభ్యులు గంగిశెట్టి ప్రభాకర్, జిల్లా కౌన్సిలింగ్ మెంబర్ రావుల వేణు, మాజీ కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఒడ్నాల చంద్రిక, బిజెపి సీనియర్ నాయకులు ఎంసాని శశిధర్, తిప్పబత్తిని రాజు, సబ్బని రమేష్, యాల సంజీవరెడ్డి, అంకతి వాసు, వొడ్నాల విజయ్, గంట సంపత్, కొలిపాక వెంకటేష్, పోతుల సంజీవ్, బోరగాల సారయ్య, వృత్తిక్, దేవేంద్ర, మాధవి, బూత్ అధ్యక్షులు ఆవుల సదయ్య, గుడిపాటి కొండల్ రెడ్డి, యాట రాజేష్, కన్నా, క్యాష్ వెంకటేష్, గుర్రం సంతోష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.



# విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికై సింగరేణి విద్యా సంస్థలు కృషి

**గోదావరిఖని, ప్రభాతవార్త:**

విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికై సింగరేణి విద్యాసంస్థలు ద్వారా కృషి చేస్తున్నామని, అత్యుత్తమంగా సింగరేణి విద్యా సంస్థలను తీర్చిదిద్దేందుకు 1నుంచి9వ తరగతి వరకు సిబిఎస్ఈ సిలబస్‌ను ప్రవేశ పెట్టనున్నట్లు సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ తెలిపారు. సింగరేణి ఆర్జీ 1 పర్సనల్ డిపార్ట్‌మెంట్‌కు మంగళవారం వచ్చిన సందర్భంగా ఆయన మాట్లాడారు. సింగరేణి విద్యా సంస్థలలో 9 పాఠశాలలు, ఒక మహిళా జూనియర్‌కాలేజ్, ఒక మహిళా డిగ్రీ, పీజీ కాలేజ్, ఒక పాలిటెక్నిక్ కాలేజ్‌ను మొత్తం7642 విద్యార్థులతో విజయవంతంగా నడిపిస్తున్నామని, విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికై అకాడమిక్స్, క్రీడలు, అథ్లెటిక్స్, మ్యూజిక్, ఎన్‌సిసి, స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షణ ఇస్తున్నామని, విద్యార్థులకు ఒత్తిడి లేని విద్యని అందించాలనే



ఉద్దేశంతో అడ్మిషన్ల విషయంలో పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తున్నామని, సింగరేణి సిఅండ్ఎండి ఆదేశాలు పాటిస్తున్నట్లు తెలిపారు. ఈ అడ్మిషన్లలో 80 శాతం కార్మికుల పిల్లలకు, 20శాతం ఇతరులకు ఇవ్వనున్నట్లు ఆయన పేర్కొన్నారు. సింగరేణి ఉమెన్స్ డిగ్రీ కాలేజీ, సింగరేణి కాలరీస్ పాలిటెక్నిక్ కాలేజ్‌లో కొత్త కోర్సులు ప్రవేశపెట్టబోతున్నట్లు తెలిపారు. పాలిటెక్నిక్ కాలేజీలో ఏఐఎంఎల్ అనే కొత్త కోర్సుని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. దీని ద్వారా విద్యార్థులకు అనేక అవకాశాలు వస్తాయని, అలాగే ఇంటర్మీడియట్ విద్యార్థులకు ఐఐటీ, జేఈఈ, నీట్, బిట్సాట్ పరీక్షలపై అవగాహన, కోచింగ్ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం ఆర్జీ 2 సింగరేణి కాలరీస్ హైస్కూల్, సెక్టార్3 గోదావరిఖని సీబీఎస్సీ సిలబస్‌ను 1వ తరగతి నుండి 9వ తరగతి వరకు ఈ సంవత్సరం ప్రారంభించనున్నట్లు తెలిపారు. విద్యార్థులు సద్వినియోగించుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పర్సనల్ మేనేజర్ రవీందర్‌రెడ్డి, సీనియర్ పర్సనల్ ఆఫీసర్ హన్మంతరావు, సింగరేణి పాఠశాల ఉపాధ్యాయుడు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పెద్దపల్లి వార్త

## జైపూర్ పవర్ ప్లాంట్‌కు డిజిఎం పర్సనల్ బదిలీ

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



సింగరేణి ఆర్జీ 1 డిజిఎం పర్సనల్‌గా విధులు నిర్వహిస్తున్న డి.కిరణ్‌బాబు జైపూర్ పవర్ ప్లాంట్‌కు బదిలీ అయ్యాయి. మంగళవారం ఆర్జీ 1 జిఎం డి.లలిత్ కుమార్ ఆయనకు రిలివింగ్ ఉత్తర్వులను అందజేశారు. జిఎం కార్యాలయంలో ప్రత్యేక సమావేశం నిర్వహించి బదిలీపై వెళ్తున్న డిజిఎం పర్సనల్ డి.కిరణ్‌బాబును ఆర్జీ 1 ఏరియాలోని వివిధ డిపార్ట్‌మెంట్‌ల ఉన్నతాధికారులు శాలువా కప్పి సన్మానించి, పూలబొకే అందజేసి, వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటూజిఎం గోపాల్ సింగ్, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, ఎజిఎం ఐఇడి ఆంజనేయులు, పర్సనల్ మేనేజర్ రవీందర్ రెడ్డి, డిజిఎం ఫైనాన్స్ ధనలక్ష్మి బాయి, మోహన్ రావు, సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ శ్రావణ్ కుమార్, హన్మంతరావు, అధికారులు, కుమార స్వామి, పర్చేజ్ అధికారి బీమా ఐటి అధికారి రాజేష్, డివైఎస్‌సి వరప్రసాద్, వీరారెడ్డి, పర్సనల్ డిపార్ట్ మెంట్ పిఓఎ ఊట్ల దేవా చారి, రమేష్, చారి, అన్వేశ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి కార్మికునికి బీమా తప్పనిసరి

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ ఎన్టీపీసీలో ఇన్సూరెన్స్ మేళా**

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



ప్రతి కార్మికుడు తప్పనిసరిగా బీమా కలిగి ఉండాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ అన్నారు. మంగళవారం ఎన్టీపీసీ కాకతీయ కళ్యాణ మండపంలో నిర్వహించిన ఇన్సురెన్స్ మేళా కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జె.అరుణ శ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జే.అరుణ శ్రీ మాట్లాడుతూ, ప్రమాదాలలో పారిశుధ్య కార్మికులు, రాక్ ఫిల్లర్లు, హెల్త్ వర్కర్ మరణిస్తే వారి కుటుంబానికి కొంత పరిహారం అందాల ప్రతి కార్మికుడికి తప్పనిసరిగా బీమా కలిగి ఉండాలని అదనపు కలెక్టర్ సూచించారు. రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో ఔట్ సోర్సింగ్, కాంట్రాక్ట్ పద్ధతులలో పనిచేస్తున్న వివిధ పారిశుద్ధ్య కార్మికులు, హెల్త్ వర్కర్, రాక్ ఫిలర్ల కు ప్రధాన మంత్రి సురక్ష బీమా యోజన, ప్రధాన మంత్రి జీవన్ జ్యోతి బీమా యోజన, అటల్ పెన్షన్ యోజన వంటి పథకాల పై అవగాహన కల్పించి వారి నుంచి బీమా సౌకర్యం కల్పించేందుకు దరఖాస్తులు స్వీకరించడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో లీడ్ బ్యాంకు మేనేజర్ వెంకటేష్, డిప్యూటీ కమిషనర్ ఎన్.వెంకట స్వామి, రీజినల్ మేనేజర్ రవీందర్ సింగ్ , రామకృష్ణ, ఎస్‌బిఐ మేనేజర్ నవీన్ కుమార్, మున్సిపల్ కార్యాలయ సూపరిండెంట్ పి.శ్రీనివాస్, జూనియర్ అసిస్టెంట్ మర్రి శంకర స్వామి, సాయి శానిటర్ ఇన్స్పెక్టర్లు ఎల్.కుమారస్వామి, డి.కిరణ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రేషన్ షాపుల్లో తనిఖీ లు

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**



రామగుండం కార్పొరేషన్ పరిధిలోని యైటింక్లయిన్‌కాలనీలో గల రేషన్ షాపుల్లో అధికారులు మంగళవారం తనిఖీలు నిర్వహించారు. రేషన్ షాపులలో కొందరు రేషన్ డీలర్లు కెవైసి పేరుతో ప్రజలను మోసం చేస్తున్నారనే విషయాన్ని నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ పెద్దపల్లి వారు అధికారుల దృష్టికి తీసుకు పోగా, స్పందించిన కలెక్టర్ అధికారులకు ఆదేశాలు జారీ చేయగా, అధికారులు తనిఖీలు నిర్వహించారు. రేషన్ షాపులపై ప్రత్యేక నిఘా ఉంచుతామని తెలిపారు. అవకతవకలకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. స్పందించి తనిఖీలు చేయించిన కలెక్టర్, అధికారులకు ఈ సందర్భంగా నేషనల్ హ్యూమన్ రైట్స్ కమిటీ కృతజ్ఞతలు తెలిపింది.

## మంత్రిని కలిసిన ఎమ్మెల్యే

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



హైదరాబాద్‌లో రాష్ట్ర ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహను రామగుండం ఎమ్మెల్యే మంగళవారం కలిశారు. గోదావరిఖనిలోని సింగరేణి ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ (సిమ్స్) అభివృద్ధికి అవసరమైన పలు మౌళిక సదుపాయాల నిర్మాణాలను చేపట్టాలని వినతి అందజేసి కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని ఎమ్మెల్యే తెలిపారు.

## కార్పొరేట్ ఎడ్యూకేషన్ జిఎం టిబిజికెఎస్ వినతి

**గోదావరిఖని, ప్రభాతవార్త.**



సింగరేణి ఆర్జీ 1 ఏరియాలో సిబిఎస్ఈ మెగా క్యాంపస్ ఏర్పాటు చేయాలని ఏరియాకు వచ్చిన కార్పొరేట్ ఎడ్యూకేషన్ జిఎం టిబిజికెఎస్ ఏరియా ఉపాధ్యక్షుడు వడ్డేపల్లి శంకర్ ఆధ్వర్యంలో నాయకులు మంగళవారం వినతి పత్రం అందజేశారు. సింగరేణి ఆర్జీ 2లో ఏర్పాటు చేసిన సిబిఎస్ఈ స్కూల్ ద్వారా ఈ ప్రాంతంలో పని చేస్తున్న కొద్ది మంది ఉద్యోగుల పిల్లలకు మాత్రమే సీట్లు దక్కే అవకాశం ఉందని తెలిపారు. గోదావరిఖనిలో అన్ని వసతులతో సిబిఎస్ఈ మెగా క్యాంప్ ఏర్పాటు చేసి, ఉద్యోగుల పిల్లలందరికీ నాణ్యమైన విద్యను అందించడానికి సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు చెల్పూరి సతీష్, చల్లా రవీందర్ రెడ్డి తదితరులున్నారు.

## ఆసుపత్రి కార్మికులు వేతనాల కోసం ఆందోళనలు

**కల్లూరు, జూన్ 10, ప్రభాతవార్త:**

కల్లూరులోని ప్రాంతీయ వైద్యశాల నందు మంగళవారం ఆసుపత్రి కార్మికులు నల్ల రిబ్బన్లతో నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ వేము రాంబాబు మాట్లాడుతూ గత మూడు నెలలు గడిచిన కూడా వేతనాలు అందించలేదని చాలీచాలని వేతనాలతో కుటుంబాలు పోషించలేక ఇబ్బందులు పడుతున్నట్లు, అసలే వెట్టి చాకిరిఆపై నెల నెల వేతనాలు అందించకపోవడంతో కుటుంబాలు నడవడం భారంగా మారాయని ప్రతినెల 5వ తేదీ లోపు వేతనాలు అందించి కుటుంబాలను ఆదుకోవాలని నాలుగో నెల నడుస్తున్నకూడా వేతనాలు ఖాతాలలో వేయకపోవడం నిరక్ష ్యంల వహిస్తున్నట్లు ప్రభుత్వం వారి వారి ఖాతాలలో వేతనాలు అందించాలని వేతనాలు ఖాతాలలో వేసే వరకు ప్రతిరోజు నిరసన కార్యక్రమాలను చేపడతామని వేము రాంబాబు తెలిపారు.

## ఘనంగా కాంగ్రెస్ శ్రేణుల సంబరాలు

**జూలపల్లి, ప్రభాతవార్త:**



జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం ఐటీ శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శీను బాబు కి తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ జనరల్ సెక్రటరీగా నియమించినందుకు జూలపల్లి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా సంబరాలు జరుపుకున్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో మాజీ యూత్ కాంగ్రెస్ జూలపల్లి మండల అధ్యక్షులు మానుమండ్ల శ్రీనివాస్, చిదురి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ కోనరావుపేట్ గ్రామ శాఖ అధ్యక్షులు దాడి కుమార్, ముమ్మాడి రవి, నెరువట్ల రమేష్, అమరగాని సాయి, గుండా సాగర్, చింతమల్ల రాములు, ఇరువురాల ప్రభాకర్, మల్లారపు రవీంద్ర, బెజ్జంకి రవి, కూసి మహేష్, వెంకటేష్, కనకయ్య, మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

## పురస్కారం అందుకున్న మేజిక్ రాజా

**గోదావరిఖని, ప్రభాతవార్త:**



గోదావరిఖనికి చెందిన మేజిక్ రాజా హైదరాబాద్ రవీంద్రభారతిలో స్ఫూర్తి పురస్కారం అందుకున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో మంగళవారం నిర్వహించిన వసుంధర విజ్ఞాన వికాస మండలి 32వ వార్షికోత్సవ వేడుకలలో హాజరైన అతిథులు మేజిక్ రాజాను శాలువాతో సత్కరించి, పురస్కారాన్ని అందజేశారు. రాజా ఈ పురస్కారం అందుకోవడం పట్ల స్మైల్ ప్లీజ్ లాఫింగ్ క్లబ్, రామగుండం కళాకారుల సంక్షేమ సంఘం, గోదావరి సరిగమలు, నియర్ అండ్ డియర్ స్వచ్ఛంద సంఘాల ప్రతినిధులు హర్షం వ్యక్తం చేస్తూ అభినందించారు .

# చొప్పదండి వార్త

## ఆర్ వి వి ఇంజక్షన్లను తప్పకుండా వేయించాలి

మండల వైద్యాధికారి డాక్టర్ కీర్తన



**చొప్పదండి ప్రభాతవార్త,** ఆర్ వి వి ఇండక్షన్లను తప్పకుండా పిల్లలకు వేయించాలని మండల వైద్యాధికారి శ్రీ కీర్తన వైద్య సిబ్బందికి సూచించారు ఈ మేరకు చొప్పదండి పట్టణంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఏర్పాటు చేసిన సన్నాహ సమావేశంలో మాట్లాడారు పిల్లలకు వాంతులు విరోచనాలు కాకుండా ఈ ఇంజక్షన్లను ఇస్తారని తప్పకుండా వేయించాలని సూచించారు నిరక్ష్య్యం చేయవద్దని కోరారు ప్రస్తుతం వర్షాకాలంలో వాతావరణ పరిస్థితులు మారుతాయని దానికి అనుకూలంగా వైద్య సిబ్బంది అందరూ సేవలను అందించేందుకు ముందుండాలని సూచించారు ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సి హెచ్ ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి జాకీర్ హుస్సేన్ ఫార్మసిస్టు ఏఎన్ఎంలు తదితరులు పాల్గొన్నారు

## మున్నూరు కాపులకు మంత్రి పదవుల్లో చోటు కల్పించాలి

మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మల్యాల మహేందర్



**చొప్పదండి ప్రభాతవార్త,** కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన మంత్రివర్గ విస్తరణలో మున్నూరు కాపు సామాజిక వర్గానికి మొండిచేయి లభించిందని చొప్పదండి మండల మున్నూరు కాపు సంఘం అధ్యక్షులు మల్యాల మహేందర్ అన్నారు ఈ మేరకు ఆయన చొప్పదండిలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు రాష్ట్రంలో మున్నూరు కాపుల సంఖ్య ఎక్కువగా ఉందని మంత్రివర్గంలో తప్పకుండా మున్నూరు కాపులకు స్థానం కల్పించాలని డిమాండ్ చేశారు రేవంత్ రెడ్డి మొండివైఖరి అవలంబిస్తే రానున్న స్థానిక సంస్థల ఎన్నికలలో కాంగ్రెస్ పతనం తప్పదని హెచ్చరించారు మున్నూరు కాపులను గుర్తించాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరారు

## విద్య వాహిని ప్రచార రథంతో బడిబాట ప్రచారం

చొప్పదండి ప్రభాతవార్త,



మండలంలోని వాళ్ళ గ్రామాలలో బడిబాట కార్యక్రమంలో భాగంగా విద్యా వాహిని ప్రచార రథంతో ప్రచారాన్ని నిర్వహించారు ఈ మేరకు మండల విద్యాశాఖ ఆధ్వర్యంలో విద్యా వాహిని ప్రచార రథం రుక్మాపూర్ ,కొలిమికుంట ఎన్టీఆర్ కాలనీ, మల్లన్నపల్లి , కోనేరుపల్లి గ్రామాలలో విద్యావాహిని ప్రచార రథం తో బడిబాట నిర్వహించారుఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి పి.మోహన్ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న మౌలిక వసతుల గురించి ,డిజిటల్ క్లాసెస్, ఉచిత పాఠ్యపుస్తకాలు నోట్ పుస్తకాలు ద్వారా విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నామని విద్యార్థులంద రిని ప్రభుత్వ పాఠశాల పంపించాలని తల్లిదండ్రులను కోరారు ఈ కార్యక్రమంలో.మాజీ ఎంపీపీ చిలుక రవీందర్ ,కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయులు పి శ్రీధర్ పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యాయులు, సిఆర్పి సురేందర్ తదితరులుపాల్గొన్నారు

## అర్చక సంక్షేమం ప్రభుత్వ ధ్యేయం

రాష్ట్ర డిడిఏన్ ఉపాధ్యాక్షుడు ప్రభాకర చార్యులు



**చొప్పదండి ప్రభాతవార్త,** అర్చాకో హరి సాక్షాత్తు అన్న మాదిరి రాష్ట్రంలోని అర్చాకుల సంక్షేమం కోసం రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని రాష్ట్ర డిడిఏన్ సంఘం ఉపాధ్యక్షుడు ప్రభాకరచార్యులు అన్నారు.మంగళవారం అర్చాక ఉద్యోగ సంక్షేమ బోర్డు సభ్యులు జక్కాపురం నారాయణ స్వామి పిలుపుమేరకు డిడిఏన్ ఆలయాల్లో రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉపముఖ్యమంత్రి భట్టిమల్లువిక్రమార్క దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ గార్ల గోత్రనామాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు.అర్చకా ఉద్యోగులతో పాటు ధూపదీప నైవేద్యా అర్చాకులు కోసం పలు సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టడం సంతోషకరమన్నారు.తుమ్మితే ఊడిపోయే ముక్కు మాదిరి ఉన్న డిడిఏన్ అర్చాకుల సేవలను ప్రభుత్వం గుర్తించింది న్నారు.డిడిఏన్ పథకం కాంగ్రెస్ ముఖ్యమంత్రి గౌరవనీయ కీ.శే వైస్ రాజశేఖరరెడ్డి సమయంలో ఏర్పాటైందన్నారు.డిడిఏన్ పథకంమారుమూల గ్రామీణ ప్రాంతాల్లో పూజలకునోచుకుంటున్నాయని ఏంతో మంది పెద అర్చాకులకూ ఉపాధి కల్పిస్తుంది న్నారు.ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో అర్చాకుల పక్షపాతి దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండ సురేఖ అర్చాకుల సంక్షేమం కోసం పలు పథకాలను ప్రవేశపెట్టారని అన్నారు.రాష్ట్రా ప్రభుత్వం కోసం 41రోజులపాటు డిడిఏన్ ఆలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు ఆయన తేలిపారు.డిడిఏన్ అర్చకులకు ఆరోగ్య కార్డులు అందించేందుకు కృషి చేయాలని విజ్ఞప్తి చేశారు డిడిఏన్ అర్చాకుల నేలవారి పారితోషికం పెంచాలన్నారు.

## మృగశిర మాగాణి

మృగశిర కార్తె – పల్లెటూరు స్మృతులుమృగశిర మబ్బుల వెనుకపల్లెటూరు మట్టి పరిమళం పడుతుందిచెరువుల కట్టల మీపాదాల తడిపే బాల్యపు అడుగులు వినిపిస్తాయి.నాన్నమ్మ ఒడిలోని అరటి చిగురు చప్పుళ్లు,వానలో మట్టితో చేసిన గుల్లల గిన్నెలు,పసిపిల్లల నవ్వుల్లో పండుగల వాన –అవి మళ్లీ తడిచేస్తున్నాయా జ్ఞాపకాల కిటికీ.తాటి చెట్ల కింద కబుర్ల విందు,కొనెదుట నిలువెత్తిన బజారులో రాగి బంగారాల కన్నా విలువైపాల నెయ్యి రొట్టెలు, జీలకర్ర వాసనల విందు.పొలాల్లో నిచ్చెనలపై పరుగులాడిన మేఘాలు,ఆవుల వెంట పరుగులు తీసిన చిన్నప్పటి కోరికలు –ఇవన్నీ మృగశిర కార్తెలోగుండె తడిపే చినుకులై నన్ను తాకుతున్నాయి.గంగిరెద్దుల గొంతుల్లో పల్లకీల సాహిత్యం,వానలో ముంచిన గడ్డివేసు కోటలో ఆడిన ఆటలు,చెట్టు తొట్టెల లోతుల్లో దాచుకున్న చిన్న ఆశలు –.............

శ్రీ విగ్నేష్ శర్మ గర్శకుర్తి

## ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపెల్లి జన్మదిన వేడుకలు

ఇల్లంతకుంట,ప్రభాతవార్త



స్థానిక శాసనసభ్యులు, ఆరోగ్య ప్రదాత ,జనం మెచ్చిన నాయకుడు, జనహృదయ నేత డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలను పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రములోని బస్ స్టాండ్ ఆవరణలో పార్టీ అధ్యక్షుడు కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో మంగళవారం కేకు కట్ చేశారు.నిరంతర ప్రజా సేవకుడు ఎమ్మెల్యే అని నాయకులు కొనియాడారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు ఉట్కూరి వెంకట రమణారెడ్డి, గుడిసె ఐలయ్య, ఐరెడ్డి మహేందర్ రెడ్డి, పసుల వెంకటి, అంతగిరి వినయ్,ఎలుగందుల ప్రసాద్, మహిళ కాంగ్రెస్ అధ్యక్షు రాలు వెలిచాల జ్యోతి,మామిడి సంజీవ్,చిట్టి ఆనందరెడ్డి,ఒగ్గు రమేష్,మాజీ సర్పంచులు, మాజీ ఎంపిటిసిలు,మాజీ ప్రజాప్రతినిధులు,కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,మహిళ కాంగ్రెస్ నాయకులు,యువజన సంఘాల నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి రెవెన్యూ సదస్సులో 131 దరఖాస్తుల స్వీకరణ

చొప్పదండి ప్రభాతవార్త,



మండల పరిధిలోని చాకుంట గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యల పరిష్కారం కోసం నిర్వహిస్తున్న భూభారతి రెవెన్యూ సదస్సులో 131 దరఖాస్తులు వచ్చినట్లు మండల తహసిల్దార్ పీ నవీన్ కుమార్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమస్యలు ఉన్నవారు తప్పకుండా దరఖాస్తులు చేసుకోవాలని సూచించారు దరఖాస్తులను పరిశీలించి సాధ్యమైనంతవరకు పరిష్కారం చేస్తామని తెలిపారు ఈ కార్యక్రమంలో నయా తహసీల్దార్ వి.శ్రీనివాస్ మండల రెవెన్యూ ఇన్స్పెక్టర్లు జి మోహన్ రెడ్డి, శ్రీ పాల్ సింగ్ పలు రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు

## నీటి నిల్వ లేకుండా జాగ్రత్తలు పాటించాలి

చొప్పదండి ప్రభాతవార్త,



ఇంటి పరిసర ప్రాంతాలలో నీటి నిలువలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలని చొప్పదండి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సిహెచ్ఓ వెంకటస్వామి సూపర్వైజర్ జి శ్రీదేవి తెలిపారు ఈ మేరకు మంగళవారం నిర్వహించిన డ్రై డే లో పాల్గొని మాట్లాడారు నీటి నిలువలు ఉంటే వాటిపైన దోమలు ఉండే ఆస్కారం ఎక్కువగా ఉంటుందని దోమల వలన డెంగ్యూ తదితర వ్యాధులు సంక్రమిస్తాయని అన్నారు నీటిని శుభ్రం చేసి సేవించాలని కోరారు ఈ సందర్భంగా పలువురు ఇళ్లను సందర్శించి నీటిని నిలువలను పరిశీలించి విలువలు ఉన్నచోట వాటన్నిటిని పారబోశారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం నల్లల పుష్పలత ఆశ వర్కర్లు వసంత వనజ పలువురు పట్టణవాసులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు

## కె సి ఆర్ చిత్ర పటానికి పాలాభిషేకం

ఇల్లంతకుంట,ప్రభాతవార్త

మండలములోని కందికట్కూర్ లో మాజీ ముఖ్యమంత్రి కే సి ఆర్ చిత్ర పటానికి బి ఆర్ ఎస్ నాయకులు మంగళవారం పాలాభిషేకం చేశారు. మండల అధ్యక్షుడు పల్లె నర్సింహా రెడ్డి అధ్యక్షతన కంది కట్కూరు వద్ద గల మధ్యమానేరు కట్టపై పాలాభిషేకం చేశారు. కార్యక్రమానికి జడ్పీ మాజీ వైస్ చైర్మన్ వేణు పాల్గొని మాట్లాడుతూ కాళేశ్వరం నుండి రైతులకు నీరందించినందుకు ప్రభుత్వం నోటీసులు జారీ చేసిందా అని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో సెస్ డైరెక్టర్ మల్లుగారి రవీందర్ రెడ్డి, ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఇల్లంతకుంట అధ్యక్షులు రొండ్ల తిరుపతి రెడ్డి,మాజీ సర్పంచులు ఉడతల వెంకన్న, వెంకట నర్సింహారెడ్డి,సిద్దం శ్రీనివాస్,కమటము రాములు, మధు,ముస్కు మల్లయ్య, తూటి పర్శరాములు,మాజీ ఎంపీటీసీలు గొట్టిపర్తి పరశురాములు గౌడ్, సావనపల్లి అనిల్ కుమార్, పట్నం శ్రీనివాస్,మరియు గ్రామ శాఖ అధ్యక్షులు పార్టీ సీనియర్ నాయకులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి సహాయ నిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరం

**◊ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**వేములవాడ రూరల్ ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి సహాయనిధి పథకం పేద ప్రజలకు గొప్ప వరమని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.. వేములవాడ పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలంలో వేములవాడ అర్బన్,రూరల్ మండలాల పరిదిలో అర్హులైన 72 మంది లబ్దదారులకు 24 లక్షల 31 వేల విలువ గల ముఖ్యమంత్రి సహాయ నిది చెక్కులను మంగళవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ లబ్ధిదారులకు పంపిణీ చేశారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మెడికల్ హబ్‌గా మారిందన్నారు.. వైద్యారోగ్య రంగం లో తెలంగాణ రాష్ట్రం సాధిస్తున్న ప్రగతి, ఇతర రాష్ట్రాలకు స్ఫూర్తి దాయకంగా మారిందని రాష్ట్రానికి ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి బాధ్య తలు చేపట్టగానే రాజీవ్ ఆరోగ్యశ్రీ పరిమితిని రూ.5 లక్షల నుంచి రూ.10 లక్షలకు పెంచి ప్రజా ఆరోగ్య భద్రతపై ప్రభుత్వాని కున్న చిత్తశుద్ధిని చాటుకున్నారని తెలిపారు.మన ప్రాంతంలో వివిధ ఆరోగ్య సమస్యలతో చికిత్స తీసుకున్న వారికి ముఖ్య మంత్రి సహాయ నిధి ద్వార, ఎల్ఓసి ల ద్వారా ఇప్పటి వరకు 20 కొట్లు పై చిలుకు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. పేదలకు వైద్య పరంగా ఎలాంటి ఇబ్బందులూ తలెత్తకుండా ఉండాలని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకుం టుందని తెలిపారు.



# వేములవాడ వార్త

## కిష్టంపేట, రామరావు పల్లె గ్రామాల్లో భూభారతి సదస్సులు

**చందుర్తి జూన్ 10 ప్రభాతవార్త:**



చందుర్తి మండలం కిష్టంపేట, రాంరావు పల్లె గ్రామాల్లో మంగళ వారం భూభారతి రెవెన్యూ సదస్సులను నిర్వహించారు, ఈ సదస్సులకు భారీ స్పందన లభించింది, ఈ సందర్భంగా తాహసిల్దార్ శ్రీనివాస్ మాట్లాడుతూ భూ సమస్యల పరిష్కారం కోసమే భూభారతి రెవెన్యూ సదస్సులను ప్రభుత్వం నిర్వహిస్తుందని తెలిపారు, కిష్టంపేట గ్రామంలో 59, రాంరావు పల్లె గ్రామంలో 109 వివిధ భూ సమస్యలపై మొత్తం 168 దరఖాస్తులను స్వీకరించినట్లు ఆయన తెలిపారు,ప్రజలు రెవెన్యూ సదస్సులను సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాహసిల్దార్ శ్రీలత,ఆర్ఐలు శ్రీనివాస్, మహేందర్, సీనియర్ అసిస్టెంట్ అంజాత్ సిబ్బంది కార్తీక్, తిరుపతి,హరీష్, శ్రీకాంత్ శివ, సురేష్ పర్శరాములు తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజన నిర్వాహకులకు అవగాహన కల్పించిన ఎంఈఓ

**రుద్రంగి ప్రభాత వార్త:**
రుద్రంగి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాలలో మధ్యాహ్న భోజన నిర్వాహకులతో మండల విధ్యాధికారి రామకృష్ణ మంగళవారం సమావేశం నిర్వహించి ప్రభుత్వ పాఠశాలలో వంట చేసేటప్పుడు తీసుకోవాల్సి జాగ్రత్తలు, వంట వండే విధానంపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా మండల విధ్యాధికారి రామకృష్ణ మాట్లాడుతూ మధ్యాహ్న భోజనం మెనూ ప్రకారం వంటకాలను వండే విధానాన్ని ఇంటరాక్టివ్ ప్యానెల్ బోర్డుద్వారా పదర్శించడం జరిగిందన్నారు. మధ్యాహ్న భోజనంను ఎప్పటికప్పుడు అధికారులు పర్యవేక్షి స్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంప్లెక్స్



ప్రధానోపాధ్యాయులు సమ్మిరెడ్డి, ఉపాధ్యాయులు వేణు, మధ్యాహ్న భోజన నిర్వాహకులు పాల్గొన్నారు.

## రాజన్న గోశాలకు గడ్డి వితరణ

**చందుర్తి జూన్ 10 ప్రభాతవార్త:**



చందుర్తి మండలం లింగంపేట గ్రామానికి చెందిన జలగం ముకుందరావు వేములవాడ రాజన్న గోశాలకు 15 క్వింటళ్ల పచ్చి గడ్డిని మంగళవారం విరాళంగా అందజేశారు, గ్రామానికి చెందిన రైతుల చే పచ్చి గడ్డిని కోయించి ట్రాక్టర్ ద్వారా తిప్పాపూర్ లోని రాజన్న గోశాలకు ఆలయ సిబ్బంది ద్వారా అందజేశారు, ఇటీవల రాజన్న గోశాలలో కోడే లు మృత్యువాత పడుతుండగా విషయం తెలుసుకున్న లింగంపేట గ్రామానికి చెందిన ముకుందరావు పచ్చి గడ్డిని అందజేశారు, రాజన్న కోడెలకు గడ్డిని అందజేసిన రైతు ముకుందరావును మాజీ ఎంపీటీసీ పెగ్గర్ల రమేష్ రావు, గ్రామస్తులు అభినందించారు.

## బండపల్లి గౌడ సంఘం అధ్యక్షులుగా కాశీనాథం గౌడ్

**చందుర్తి జూన్ 10 ప్రభాతవార్త:**



చందుర్తి మండలం బండపల్లి గీతా పారిశ్రామిక సహకార సంఘం గౌడ సంఘం అధ్యక్షులుగా తాళ్లపల్లి కాశీనాథం గౌడ్ ఎన్నికయ్యారు, మంగళ వారం జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా కాశీనాథం గౌడ్ ఉపాధ్యక్షుడిగా వంగ ఎల్లయ్య గౌడ్ ఎన్నికయ్యారు, నూతనంగా ఎన్నికైన అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడిని గౌడ సంఘం సభ్యులు సన్మానించారు, ఈ కార్యక్రమంలో సంఘ సభ్యులు బుర్ర వెంకట్ గౌడ్, కాసారపు రాములు గౌడ్, పల్లి మల్లేశం గౌడ్, వికృతి ఎల్లయ్య గౌడ్, కొండ లక్ష్మణ్ గౌడ్, కొండ సత్తయ్య గౌడ్, పల్లి రాములు, పల్లి రాజు, కాసారపు నరేష్, సందీప్ గౌడ్, బుర్ర శ్రీకాంత్, కాసారపు లక్ష్మీ మ రాజం గౌడ్, స్వామి గౌడ్, సతీష్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్గల్ లో గ్రామంలో బడిబాట

**చందుర్తి జూన్ 10 ప్రభాతవార్త :**
చందుర్తి మండలం ఎన్గల్ గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల ఆధ్వర్యంలో మంగళవారం బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు, ఈనెల 12వ తేదీ నుండి పాఠశాలలు ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామంలో బాడిబాట నిర్వహించారు, ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి నాగం కుమార్, మాజీ సర్పంచ్ లింగంపల్లి సత్తయ్య ఉపాధ్యా యులు ఎడ్ల కృష్ణ చైతన్య ,వంగ తిరుపతి,సుష్మా, వీరగోని చైతన్య గౌడ్, పంచాయతీ కార్యదర్శి రాధిక, అంగన్వాడీ ఉపాధ్యాయులు జ్యోతి, రమాదేవి, నాయకులు గడ్డం దేవయ్య,మనోహర్, లాండే తిరుపతి తది తరులు పాల్గొన్నారు.



## మాజీ ఎమ్మెల్యే జ్యోతీదేవి సేవలు చిరస్మరణీయం

**మెట్ పల్లి,ప్రభాతవార్త:**



మెట్‌పల్లి మాజీ ఎమ్మెల్యే కొమిరెడ్డి జ్యోతి దేవి నియోజకవర్గ అభివృద్ధికి ఎనలేని కృషి చేశారని, ఆమె సేవలు చిరస్మరణీయం అని పలువురు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.పట్టణంలోని కొమిరెడ్డి రాములు నివాసంలో మంగళవారం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సంగు గంగాధర్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నేతలు మాజీ ఎమ్మెల్యే జ్యోతీదేవి జయంతి సందర్భంగా,ఆమె చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈసందర్భంగా మార్కెట్ కమిటీ డైరెక్టర్ గంగాధర్ మాట్లాడుతూ..జ్యోతీదేవి శాసన సభ్యురాలుగా కొనసాగుతున్న సమయంలో చట్టసభలో మహిళలకు 33!! రిజర్వేషన్లు కల్పించాలనే ప్రధాన డిమాండ్ తో అనేక ఆందోళనల్లో చురుగ్గా పాల్గొన్నారని,మహిళ నాయకురాలిగా,స్ఫూర్తివంతమైన జీవితాన్ని గడిపిన కొమిరెడ్డి జ్యోతక్క తెలంగాణ రాష్ట్ర రాజకీయ రంగంలో చైతన్యవంతమైన నాయకురాలిగా కీర్తి ప్రతిష్టలు గడ్నిచారని,ఆమె సేవలు చిరస్మరణీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మల్లాపూర్ మాజీ మండల అధ్యక్షులు కటకం గంగారెడ్డి,నియోజకవర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు పెంట ప్రణయ్ తేజ,టి పి సి సి ఫిషరీస్ రాష్ట్ర కార్యదర్శి పల్లికొండ ప్రవీణ్, పట్టణ ఎస్సీ సెల్ మాజీ టౌన్ ప్రెసిడెంట్ బర్ల వంశీ,ఓయూ జేఏసీ పార్టీ నాయకులు కాజా అజీమ్, టిపిసిసి ఫిషరీస్ రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యులు కంతి హరికుమార్,నాయకులు దొనోజు వెంకటేష్,తాండ్ర నర్సయ్య,తోట్ల లక్ష్మణ్,సింగని మారుతి,పొన్నాల ఎల్లేష్,పొట్ట గోపి,రాజేష్,రమేష్, సన్నీ,బండి నాగరాజు,విజయ్, శివ,అల్లె నాగరాజు,తదితరులు పాల్గొన్నారు.

## జగిత్యాల ధర్మారం రహదారిపై విరిగి పడిన చెట్లు

**గొల్లపల్లి, ప్రభాతవార్త :**
జగిత్యాల ధర్మారం ప్రధాన రహదారిపై జగిత్యాల రూరల్ మండలం లోని జాబితాపూర్ దగ్గర చిన్న గట్టు ఆంజనేయ స్వామి ఆలయ సమీపం లోని ప్రధాన రహదారిపై మంగళవారం రాత్రి వేగంగా వీచిన గాలి వానకు చెట్లు విరిగి పడటంతో వాహనాలు వెళ్లే పరిస్థితి లేకపోవటంతో వాహనదారులు ఇబ్బంది పడ్డారు.

## నాణ్యమైన విద్య అందించడమే సింగరేణి లక్ష్యం

**యైటింక్లయిన్‌కాలనీ, ప్రభాతవార్త:**
నాణ్యతతో కూడిన విద్యను అందించడమే లక్ష్యంగా పెట్టుకున్నామని సింగరేణి కాలరీస్ ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యదర్శి గుండా శ్రీనివాస్ వెల్లడిరచారు. సీబీఎస్ఈ సిలబస్‌ను ఈ విద్యా సంవత్సరం నుండి ప్రవేశపెట్టనున్న నేపథ్యంలో సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలను మంగళవారం ఆయన తనిఖీ చేసి అనంతరం మాట్లాడారు. రాష్ట్రంలోనే ఈ పాఠశాలను ఉన్నతమైన విద్య అందించే పాఠశాలగా తీర్చిదిద్దుతామన్నారు. అడ్మిషన్స్‌ను కూడా పూర్తి పారదర్శకతతో నిర్వహిస్తున్నామన్నారు. సీఎండీ ఎన్.బలరాం ఆదేశాలు తూచా తప్పకుండా పాటిస్తున్నట్టు ఆయన నాయకత్వంలో పాదర్శకతకి ఎటువంటి హెచ్చుతగ్గులు ఉండవని స్పష్టం చేశారు. ఈ అడ్మిషన్‌లలో 80:20 (కార్మికులు: ఇతరులు)గా నిష్పత్తి పాలసీని పాటిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు. పాఠశాలలో జరిగిన స్క్రీనింగ్ పరీక్షలను పూర్తి పారదర్శకంగా నిర్వహించామని, ఎటువంటి అసత్య ప్రచారాలని నమ్మవద్దని ఆయన కోరారు. సింగరేణి కాలరీస్ వంటి అత్యంత ప్రఖ్యాతమైన సంస్థలో ప్రతిభకే పెద్ద పీట వేస్తామని ఆయన తెలిపారు.

## సీజనల్ వ్యాధుల నివారణపై అవగాహన

జూలపల్లి,ప్రభాతవార్త:




జూలపల్లి మండల కేంద్రంలో మంగళవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధుల నివారణపై సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా మండల వైద్యాధికారి సంపత్ రెడ్డి మాట్లాడుతూ సీజనల్ వ్యాధుల నివారణ,నియంత్రణ పై,ప్రణాళిక బద్ధంగా,ముందస్తు తీసుకోవాల్సి న చర్యలపై,గ్రామ పంచాయతీ కార్యదర్శులకు,ఫీల్డ్ అసిస్టెంట్స్ కి అవగాహన కల్పించారు. ప్రణాళికబద్ధంగా డ్రై డే,డ్రైన్స్ స్ప్రే వర్క్, డ్రింకింగ్ వాటర్ క్లోరినేషన్ ,సానిటేషన్ కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా సీసనల్ వ్యాధుల నియంత్రణ సాధ్యమవుతుందని,దీనికి లైన్ డిపార్ట్మెంట్స్ కోఆర్డినేషన్,ప్రజల సహకారంతో మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో పద్మజ, ఎంపీ ఓ అనిల్ రెడ్డి,పంచాయతీ కార్యదర్శులు,ఫీల్డ్ అసిస్టెంట్లు తదితరులు పాల్గొన్నారు.

## బెస్ట్ అవైలబుల్ స్కూల్‌లో ప్రవేశం కొరకు దరఖాస్తుల ఆహ్వానం

### జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



2025-26 సంవత్సరానికి గాను బెస్ట్ అవైలబుల్ స్కూల్ లో 3వ, 5వ, 8వ తరగతుల్లో ప్రవేశం కొరకు పెద్దపల్లి జిల్లాలోని గిరిజన విద్యార్థినీ, విద్యార్థులు జూన్ 6 లోగా దరఖాస్తులు సమర్పించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. బెస్ట్ అవైలబుల్ స్కూల్ నందు జిల్లాకు చెందిన గిరిజన విద్యార్థినీ, విద్యార్థులకు మొత్తము (5) సీట్లు కేటాయించడం జరిగిందని తెలిపారు. తల్లిదండ్రుల వార్షిక ఆదాయం అర్బన్ ప్రాంతంలో రెండు లక్షలు, రూరల్ ప్రాంతంలో ఒక లక్షా 50 వేలు ఉండాలని, ధ్రువీకరణ పత్రాలు ఆదాయం, కులం, బర్త్, స్టడీ సర్టిఫికెట్, ఆధార్ కార్డు, పాస్ పోర్ట్ 2 సైజ్ ఫోటోలను జత చేసి పూర్తి చేసిన దరఖాస్తులను జూన్ 17లోగా కరీంనగర్ జిల్లా గిరిజన అభివృద్ధి అధికారి కార్యాలయంలో సమర్పించాలని, వచ్చిన దరఖాస్తుల నుండి జూన్ 20న లాటరీ పద్ధతిలో ద్వారా ఎంపిక చేయనున్నట్లు, ఇతర వివరాలకు ఫోన్ నెంబరు 9652118867 నందు సంప్రదించాలని జిల్లా కలెక్టర్ ఆ ప్రకటనలో తెలిపారు

## ముఖ్యమంత్రి సలహాదారును కలిసిన జనక్

గోదావరిఖని, ప్రభాతవార్త:

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సలహాదారు వేం నరేందర్‌రెడ్డిని రాష్ట్ర కనీస వేతన సలహా మండలి చైర్మన్ బి.జనక్ ప్రసాద్ మంగళవారం కలిశారు. రాష్ట్రంలోని కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పొరేషన్ బోర్డు ఏర్పాటు అవసరంపై చర్చించారు. తెలంగాణ రాష్ట్రంలోని వివిధ ప్రభుత్వ, పబ్లిక్ సెక్టార్ సంస్థలలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులకు మధ్యవర్తుల (ఏజెన్సీలు) ప్రమేయం లేకుండా ప్రభుత్వమే నేరుగా వేతనాలు చెల్లించే విధంగా తెలంగాణ అవుట్‌సోర్సింగ్ సర్వీసెస్ కార్పొరేషన్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించారు. దీనికి సానుకూలంగా స్పందించారని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి, సాధ్యమైనంత త్వరలో తెలంగాణ అవుట్ సోర్సింగ్ సర్వీసెస్ కార్పొరేషన్ బోర్డు ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారని జనక్ ప్రసాద్ తెలిపారు.



## కుల్ఫీ ఐస్ క్రీమ్‌లో ఈగ

కాల్వ శ్రీరాంపూర్-ప్రభాతవార్త:



మండల కేంద్రంలో ని ఐస్ క్రీమ్ బండి వద్దకు మంగళవారం ఓ వ్యక్తి తన కూతురు ఐస్ క్రీమ్ కావాలి అడగగా బండి వద్దకు వెళ్లి ఐస్ క్రీమ్ కొనుగోలు చేసి తన కూతురికి ఇవ్వగా తను తింటున్న క్రమంలో ఈగ దర్శనం ఇచ్చినట్లు బాధితుడు తెలిపాడు. బండి వద్దకు వెళ్లి ఇందులో ఈగ ఏమిటని ఐస్ క్రీమ్ అమ్ముతున్న వ్యక్తిని అడగగా, నిరక్ష్యంగా అది ఫ్యాక్టరీలో తయారు అవుతాయని, మీకు కావాలంటే మరో ఐస్ క్రీమ్ తీసుకువెళ్లండి సమాధానం చెప్పినట్లు బాధితుడు తెలిపారు. పిల్లల ప్రాణాలతో ఆడుకుంటున్న ఇలాంటి ఐస్ క్రీమ్ యజమాన్యాలు వారి బతుకుదేరువు మాత్రమే చూసుకుంటున్నారని, ప్రజల ఆరోగ్యం గురించి ఆలోచించడం లేదని, ఫుడ్ సేఫ్టీ అధికారుల పర్యవేక్షణ లేకనే ఇలాంటి సంఘటనలు జరుగుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడంలేదని బాధితులు అన్నారు ఇకనైనా సంబంధిత అధికారులు యజమాన్యంపై చట్ట రిత్య చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు వాపోతున్నారు.

## పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలి

### జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:



పాఠశాల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి తెలిపారు. మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి, పెద్దపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బాలురులో ఉపాధ్యాయులు, పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పారిశుధ్య చర్యలు గురించి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి మాట్లాడుతూ, సీజనల్ వ్యాధుల వ్యాప్తిని నిరోధించేందుకు అవసరమైన చర్యలు ప్రభుత్వ పాఠశాలలో కట్టుదిట్టంగా తీసుకోవాలని ఉపాధ్యాయులకు సూచించారు. నీరు నిల్వ ఉండకుండా చర్యలు తీసుకోవాలని వ్యర్థ పదార్థాల నిర్వహణపై ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాలలోని తరగతి గదులు టాయిలెట్లు కారిడార్ మెట్లు ఆట స్థలాలు అసెంబ్లీ ప్రాంతాలు సిబ్బంది గదులు కార్యాలయ ప్రాంతాలు నీటి ట్యాంకులు అండ్ వాషింగ్ స్టేషన్లను ఎలా శుభ్రపరుచుకోవాలో అనే అంశం మీద ప్రతి మండలం నుంచి ఒక ఉపాధ్యాయునికి, 2 పారిశుధ్య సిబ్బందికి శిక్షణ అందించామని అన్నారు. జూన్ 11 నాడు ప్రతి మండలంలో ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు , పారిశుధ్య కార్మికుల సిబ్బందికి మండల కేంద్రాలలో ప్రభుత్వ పాఠశాలలో చేపట్టాల్సిన పారిశుధ్య పనులపై అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. పాఠశాలలోని పిల్లలకు వ్యక్తిగత పరిశుభ్రత చేతులు తరచుగా కడుక్కోవడం, మన పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవడం వంటి అంశాల పట్ల అవగాహన కల్పించాలని విద్యాశాఖ అధికారి సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక మండల విద్యాశాఖ అధికారి టి సురేందర్, రిసోర్స్ పర్సన్ దయాకర్, సమన్వయకర్త అజీమ్ దబీర్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## స్పందించి రోడ్డు వేసిన అధికారులకు కృతజ్ఞతలు

### పోతరవేని క్రాంతి కుమార్

మంథని రూరల్ ప్రభాతవార్త:



తాను చేసిన ఫిర్యా దుకు వెంటనే స్పందించి మంథని మున్సిపల్ పరిధి లోని బోయిన్ పేటకి వెళ్ళే ముఖ్య మైన రహదారికి సంబం ధించిన రోడ్డును వేయించిన పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష మంథని ఎమ్ఆర్ఓ కుమార స్వామి పంచాయితీరాజ్ ఎ ఈ అనిరుధ్‌కు,మంథని మున్సిపల్ కమీషనర్ మనోహర్ కు మంథని సహకార సంఘం అధ్యక్షులు పోతరవేన క్రాంతి కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. సమస్యను ప్రజలు ప్రభుత్వం అధికారులు దృష్టికి తీసుకెళ్ళిన మీడియా ప్రతినిధులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు



మంథని వార్త

## కార్మిక శాఖ కమిషనర్‌కు సమాచార కమిషన్ నోటీసులు

### ఈనెల 12 న విచారణకు ఆదేశాలు

మంథని ప్రభాతవార్త:

సమాచార హక్కు చట్టం కింద తగు సమాచారం ఇవ్వని తెలంగాణ రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయానికి తెలంగాణ రాష్ట్ర నూతన సమాచార కమిషన్ నోటీసులు ఇస్తూ ఈనెల 12న స్వయంగా విచారణకు హాజరు కావాలని ఆదేశాలు జారీ చేశారు. వివరాల్లోకి వెళితే పెద్దపల్లి జిల్లా మంథని కార్మిక శాఖ కార్యాలయంలో అప్పటి సహాయ కార్మిక శాఖ అధికారినిపై పలు ఆరోపణలు చేస్తూ జిల్లా, రాష్ట్ర స్థాయి అధికారులకు 2021లో మంథని మాజీ ఉపసర్పంచ్ ఇనుముల సతీష్ ఫిర్యాదు చేయగా. ఇట్టి విషయంపై పలు విచారణలు, నివేదికలతో అధికారులు కాలయాపన చేయడం జరిగిందని ఆయన తెలిపారు. దీనిపై సతీష్ ఇచ్చిన ఫిర్యాదుపై తీసుకున్న చర్యల నివేదిక ప్రతులు ఇవ్వాలని రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయంలో తేది 30.10.2021 లో సమాచార హక్కు చట్టం దరఖాస్తు చేయగా సకాలంలో తగు సమాచారం ఇవ్వనందున 05.01.2022 రోజున అప్పీల్ చేసినట్లు ఆయన తెలిపారు.

కాగా దీనిపై అసంపూర్తి సమాచారం ఇచ్చిన సదరు అధికారులపై రాష్ట్ర సమాచార కమిషన్ కు అప్పీల్ చేసినట్లు ఆయన తెలిపారు. ఈ నేపథ్యంలో గత 3 ఏండ్లుగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సమాచార కమిషనర్ల నియామకం చేయనందున ఇన్ని రోజులు పెండింగ్ ఉన్న ఇట్టి కేసును ఇటీవల నూతనంగా నియామకం పొందిన రాష్ట్ర సమాచార కమిషన్ స్పందించి ఇట్టి కేసులో రాష్ట్ర కార్మిక శాఖ కమిషనర్ కార్యాలయం మరియు దరఖాస్తు దరఖాస్తు దారుడి కి ఈ నెల 12 గురువారం రోజున స్వయంగా కమిషన్ కార్యాలయం లో హాజరు కావాలని నోటీసులు జారీ చేశారు. కాగా మూడు ఏండ్ల తర్వాత స్పందించిన రాష్ట్ర సమాచార కమిషన్ నూతన కమిషనర్లకు ఆయన ధన్యవాదాలు తెలిపారు.

## భూ తగాదాలో అన్నను గాయపరిచిన తమ్ముడికి జైలు శిక్ష

మెట్ పల్లి,ప్రభాతవార్త:

మెటుపల్లి పోలీస్ స్టేషన్ పరిధిలో ఆత్మకూరు గ్రామంలో భూ తగాదాలో అన్నను గాయపరిచిన తమ్ముడికి మూడు సంవత్సరాల జైలు శిక్ష తో పాటు రూ.10 వేలు జరిమానా విధిస్తున్నట్లు మెటుపల్లి కోర్టు జడ్జి అరుణ్ కుమార్ మంగళవారం తీర్పు వెలువరించారు.వివరాల్లోకి వెళితే..ఆత్మకూర్ కు చెందిన మల్లయ్యకు ఐదుగురు కుమారులు ఉండగా,ఆత్మకూరు గ్రామ శివారులో మల్లయ్య కు ఒక ఎకరం భూమి ఉండగా ఈ యొక్క భూమిని 5 గురు కొడుకులు సమానంగా పంచుకునే క్రమంలో.. చిన్న కొడుకు బీరయ్య వినకుండా గొడవలు సృష్టించేవాడు.

ఈ క్రమంలో బీరయ్యకు సంబంధించిన 8 గుంటల భూమిని వదిలేసి,మిగతా భూమిని ఆ యొక్క నలుగురు కుమారులు ఒక్కొక్కరు ఒక్కొక్క సంవత్సరం వ్యవసాయం చేసుకొ సాగారు.దింతో తేదీ 31.08. 2019 రోజు బీరయ్య తన ట్రాక్టర్ తో మిగతావారు చేసుకుంటున్న పంటను చెరపడానికి ప్రయత్నించగా.. దీనికి అడ్డుగా వెళ్లిన తన అన్న అయిన ముత్తయ్య ను పార తో కొట్టగా అతని కుడి భుజంపై గాయం కావడంతో, ఈవిషయం గురించి అతని రెండవ తమ్ముడు నడిపి మల్లయ్య పోలీసులకు ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై కిరణ్ కుమార్ నిందితుడు అయిన బీరయ్య పై కేసు నమోదు చేసి అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించడం జరిగింది.

అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కుమార్ తమ వాదనలు వినిపించగా సాక్షులను విచారించిన న్యాయ మూర్తి అరుణ్ కుమార్,నిందితుడు బీరయ్య కు మూడు సంవత్సరాల జైలు శిక్షతో పాటు,రూ.10000/ల జరిమాన విధిస్తూ తీర్పునిచ్చారు. ఈకేసులో పకడ్బందీగా విచారణ జరిపి సాక్ష్యాదారాలను, సాక్ష్యులను తగు రీతిలో కోర్టులో ప్రవేశ పెట్టి ,ఇట్టి శిక్ష పడటానికి కృషిచేసిన అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ ప్రణయ్ కుమార్ ,పోలీస్ శాఖ తరఫున ఇట్టి నేరపరిశోధన అధికారులు ఎస్.ఐ కిరణ్ కుమార్,కోర్టు లైజనింగ్ ఆఫీసర్స్ ఎస్.ఐ జి.శ్రీకాంత్,కిరణ్ కుమార్,కోర్టు డ్యూటీ ఆఫీసర్స్ సునీల్ లను జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అభినందించారు.

# కేంద్ర ప్రభుత్వ పథకాలను ఇంటింటికి ప్రచారం చేయాలి

### ◈ బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం

వెల్గటూర్-ప్రభాతవార్త:

వెల్గటూర్ మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు గోపతి జనార్దన్ అధ్యక్షతన బిజెపి మండల కార్యవర్గ సమావేశం మంగళవారం ఏర్పాటు చేయడం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన బిజెపి జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యం మాట్లాడుతూ 11 ఏళ్ల నరేంద్ర మోడీ పాలన వికసిత్ భారత్ లక్ష్యంగా దేశంలో సంక్షేమం, అభివృద్ధిలో దూసుకుపోతున్నాయని ప్రపంచ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న భారతదేశం నాలుగవ స్థానానికి చేరుకుందని రానున్న రోజుల్లో అమెరికా, జర్మనీ తర్వాత అతిపెద్ద మూడో ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతుందని అన్నారు. 11 ఏళ్ల పాలనలో దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతికి తీసుకువచ్చిన ఉచిత సిలిండర్, ఇంటింటికి మరుగుదొడ్డి, గత అయిదేళ్లుగా ఉచిత బియ్యం పంపిణి, కిసాన్ సమ్మాన్ నిధి, అసంఘటిత కార్మికులకు ఏడాదికి 12 రూపాయలకే బీమా, బేటీ పడావో బేటీ బచావో, పెద్దనోట్లు రద్దు లాంటి సంక్షేమ పథకాలను అమలు చేసి దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న ప్రతి ఒక్కరికి రాజ్యాంగ ఫలాలు అందే విదంగా కృషి చేస్తున్నారని అన్నారు. మరోపక్క 370 ఆర్టికల్ రద్దు, వక్ఫ్ బోర్డు సవరణ, జాతీయ రహదారుల అభివృద్ధి, రైల్వే లైన్ ల అభివృద్ధి, ఇవాళ జమ్ము కాశ్మీర్ లో కొండల మధ్య రైళ్లు పరుగెడుతున్నాయంటే మోడీ గారి చొరవవల్లనేనని అన్నారు. మోడీజీ తీసుకొచ్చిన అభివృద్ధి పథకాలను ప్రతి ఇంటింటికి ప్రచారం చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందని రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలను కైవసం చేసుకునే విధంగా కార్యకర్తలు



కృషిచేసి పార్టీని ముందుకు తీసుకెళ్లాలని కోరారు. బిజెపి రాష్ట్ర శాఖ సూచన మేరకు జూన్ 5 నుండి ఆగస్టు 15 వరకు ప్రతి బూతులో కనీసం 11 మొక్కలు నాటి వాటి సంరక్షణకు తగిన చర్యలు తీసుకొని పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ సందర్భంగా కోటిలింగాల ఆలయ ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఆత్మనిర్బర్ లో భాగంగా మేక్ ఇండియా, మేడ్ ఇండియా, స్కిల్ ఇండియా లాంటి పథకాల ద్వారా భారతదేశం సొంత పరిజ్ఞానంతో ఆపరేషన్ సింధూర్ లో ప్రయోగించబడిన బ్రహ్మోస్ మిస్సైల్స్ ప్రపంచాన్ని నివ్వెర పోయేలా చేశాయని అన్నారు. ఇట్టి సమావేశంలో శక్తి కేంద్రాల అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు పారువెల్లి జీవన్ రావు, దనిశెట్టి సత్తన్న, భూమేష్, సంగ వెంకటగిరి, చక్రపాణి, శేఖర్, సుమన్, కిరణ్, పరమేష్, అశోక్, మహేష్, నరేష్, తిరుపతి, శంకర్, రాజయ్య, పుష్పలత, రాజవ్వ, నిఖిల్, ఎడ్ల తిరుపతి, బోధకుంట తిరుపతి, జితేందర్, రాజానర్సు, మొగిలి, ఈశ్వర్, నరేష్ చారీ, ఇండ్ల రాజేందర్, శ్యాం సుందర్, శివ తదితరులు పాల్గొన్నారు..

# భూసమస్యల పరిష్కారానికి రెవెన్యూ సదస్సులు

### ◆ అదనపు పాలనాదికారి బి ఎస్ లత

గొల్లపల్లి, ప్రభాతవార్త :

భూ సమస్యల పరిష్కారానికి భూ భారతి రెవెన్యూ సదస్సులు ఎంతగానో ఉపయోగపడతాయని జిల్లా అదనపు పాలనాదికారి బి ఎస్ లత అన్నారు. మంగళవారం మండలం లోని బీమ్రాజుపల్లి, గుంజపడుగు లో జరిగిన రెవెన్యూ సదస్సులను ఆకస్మికంగా సందర్శించారు. ఈ సందర్భంగా అర్జీదారుల సమస్యలను వివరాలు అడిగి తెలుసుకున్నారు. దరఖాస్తులు వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తున్నారా? అని అధికారులను అడిగి తెలుసుకున్నారు. వివరాల నమోదులో తప్పిదాలు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అర్జీలు అందించేందుకు వచ్చే వారితో సున్నితంగా



వ్యవహరించాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. భీమ్రాజు పల్లి లో 47, గుంజపడుగు లో 76 దరఖాస్తులు స్వీకరించినట్టు తహసిల్దార్ వరందన్ తెలిపారు. ఈ కార్యక్రమాలలో ఆర్ ఐ జీవన్, రెవెన్యూ సిబ్బంది ఉమారాణి, మమత, హుస్సేన్, షబానా, ప్రశాంతి, మమత, తిరుపతి లు పాల్గొన్నారు.

## అమ్మ మాట ,అంగన్వాడి బాటపై అవగాహన

గొల్లపల్లి, ప్రభాతవార్త :



అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంపై సూపర్వైజర్ జ్యోతి ఆద్వ ర్యంలో తల్లులకు అవగాహన కల్పించారు. మండలంలోని ఇబ్రహీం నగర్ (శ్రీరాములపల్లి) సెక్టార్ పరిధిలోని ఒకటి, మూడవ అంగన్వాడి కేంద్రాలలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్వైజర్ మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రంలో పిల్లలకు ఆటపాటల ద్వారా విద్య నేర్పించడం జరుగుతుందని పిల్లలకు బుక్స్ అందజేయడం జరుగుతుందని వివరించారు. నూతనంగా అంగన్వాడి కేంద్రానికి వచ్చే పిల్లల తల్లులకు అంగన్వాడి కేంద్రంలో కల్పించే సదుపాయాల గురించి తల్లులకు వివరించారు. ఈ కార్యక్రమంలో తల్లులు, పిల్లలు టీచర్లు రమా దేవి ,రాధ ఆయాలు పాల్గొన్నారు

వార్త కథనానికి స్పందన

## నూతన స్తంభాలు వేసి విద్యుత్ కనెక్షన్ ఇచ్చిన అధికారులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :




కనెక్షన్ ఇవ్వకముందే

విరిగిన విద్యుత్ స్తంభాలు

-పట్టించుకొని విద్యుత్ అధికారులు

గొల్లపల్లి, ప్రభాతవార్త :



కనెక్షన్ ఇవ్వక ముందే విరిగిన విద్యుత్ స్తంభాలుఅనే శీర్షికన ఈనెల మూడవ తేదీన వార్త పత్రికలో ప్రచురించిన కథనం పై అధికారులు స్పందించి మంగళవారం రోజున నూతన స్తంభాలు వేయించి విద్యుత్ కనెక్షన్ ఇచ్చారు. వ్యవసాయ పనులు ప్రారంభం అయ్యే వేల రైతుల అవసరాన్ని గుర్తించి కథనాన్ని ప్రచురించిన ఖివార్తఖి పత్రికకు సమస్యను పరిష్కరించి విద్యుత్తు కనెక్షన్ ఇచ్చి న అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

### సింగరేణి ఆస్పత్రులలో మందులు కొరతను నివారించండి

సత్తుపల్లి జూన్ 10 ప్రభాతవార్త:

రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగరేణి ఏరియా ఆసుపత్రులలో మందులు కొరత తీవ్రంగా ఉందని, వీటితోపాటు పలు రకాల సమస్యలు వెంటనే పరిష్కరించాలని కొత్తగూడెం సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ నరసింహారావు కు సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ ) సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని మంగళవారం అందించారు. ఈ దిగువ తెలిపిన అంశాలు పరిష్కరించాలని వినతిపత్రంలో సింగరేణి అన్ని ఏరియా ఆసుపత్రులలో నెలకొకసారి బీపీ షుగర్ గుండె కీళ్ళ నొప్పులు తదితర దీర్ఘకాలిక సమస్యలున్న రిటైర్డ్ కార్మికులు 60 ఏళ్ల వయసు పైన వారు 100 200 కిలోమీటర్ల దూరం వెళ్లి ఇబ్బంది పడాల్సి వస్తుందని కరీంనగర్ వరంగల్ హైదరాబాద్ లాంటి రిఫరల్ హాస్పటల్లో మందులు కేటాయించాలని వినతి పత్రంలో డిమాండ్ చేస్తున్నారు.




## మంత్రి అడ్లూరికి ఘన స్వాగతం

### ◗భారీగా తరలి వచ్చిన ప్రజానీకం

ఎండపల్లి, ప్రభాతవార్త:



తెలంగాణ రాష్ట్ర నూతన మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మొట్టమొదటిసారి ధర్మపురి నియోజకవర్గానికి కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పొనుగోటి శ్రీనివాసరావుతో కలసి విచ్చేసిన మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు మండల కాంగ్రెస్ శ్రేణులు, ప్రజలు అడుగడుగునా ఘన స్వాగతం పలికారు. మండలంలోని రాజరాంపల్లి గ్రామానికి రాగా జగిత్యాల కూడలి వద్ద బాణా సంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. పిసిసి కార్యవర్గ సభ్యులు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి ఆధ్వర్యంలో మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ గజమాలతో స్వాగతం పలికి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి, మద్దుల గోపాల్ రెడ్డి, గుండాటి గోపిక జితేందర్ రెడ్డి, ఏలేటి చంద్రారెడ్డి, భూసారపు భూమయ్య ,గాజుల విజయ్, గెల్లు శ్రీనివాస్, బిసగోని సత్యం గౌడ్, చంద్రమోళి, వివిధ గ్రామాల అధ్యక్షులు, యువత, తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి హోదాలో మండలానికి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

వెలగటూరు-ప్రభాతవార్త:



వెలగటూరు మండల కేంద్రానికి మంత్రి హోదాలో మొదటిసారిగా అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంగళవారం వచ్చిన సందర్భంగా కార్యకర్తలు ప్రజలు పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం ప్రధాన కూడలిలో ఉన్న అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజలు మాజీ సర్పంచ్లు జడ్పిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

## మంత్రి అడ్లూరికి స్వాగతం పలికిన ఏఎంసీ చైర్మన్

గొల్లపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్ర నూతన కేబినెట్ మంత్రిగా సోమవారం ప్రమాణ స్వీకారం చేసిన ధర్మపురి ఎమ్మెల్యే అడ్లురి లక్ష్మణ్ కుమార్ మొట్టమొదటిసారిగా ధర్మపురి నియోజకవర్గం లో అడుగిడిన సందర్భంగా గొల్లపెల్లి ఏఎంసీ చైర్మన్ భీమ సంతోష్ ఘన స్వాగతం పలికి పుష్ప గుచ్చం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.



# చదువుతో పాటు నైపుణ్యం తప్పనిసరి

■ కలెక్టర్ పమేలా సత్పతి

■ ముగిసిన టెక్నికల్ టీచర్స్ కోర్సు

కరీంనగర్ టౌన్, ప్రభాతవార్త:






చదువుతోపాటు నైపుణ్యం తప్పనిసరి అని, అప్పుడే ఎంచుకున్న రంగంలో విజయం సాధిస్తారని కలెక్టర్ పమేలా సత్పతి అన్నారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో 42 రోజులుగా నిర్వహిస్తున్న టెక్నికల్ టీచర్ సర్టిఫికెట్ కోర్స్ ముగింపు కార్యక్రమం మంకమ్మ తోటలోని ప్రభుత్వ (ధన్గర్ వాడి) పాఠశాలలో మంగళవారం జరిగింది. టైలరింగ్, డ్రాయింగ్, ఎంబ్రాయిడరీ విభాగాల్లో శిక్షణ పొందిన 769 మంది సిద్ధం చేసిన పలు రకాల ఆర్ట్ క్రాఫ్ట్, డ్రెస్ మెటీరియల్, పెయింటింగ్స్ తో ప్రదర్శన ఏర్పాటు చేశారు. ఈ ఎగ్జిబిషన్ తిలకించిన కలెక్టర్ శిక్షణ పొందిన వారి సృజనాత్మకతను అభినందించారు. అనంతరం ఇక్కడ ఏర్పాటు చేసిన సమావేశంలో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలో ఐదు జిల్లాల్లో విద్యాశాఖ ఆధ్వర్యంలో టెక్నికల్ టీచర్స్ సర్టిఫికెట్ కోర్స్ శిక్షణ ఇచ్చినట్లు తెలిపారు. ఇందులో కరీంనగర్ జిల్లాలో కూడా ఉందని, 769 మంది శిక్షణకు హాజరయ్యారని తెలిపారు. ఇక్కడ నేర్చుకున్న మెళకువలతో నైపుణ్యాన్ని కొనసాగించాలని అన్నారు. అంగన్వాడి, బాలసదన్ ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు కావలసిన డ్రెస్ మెటీరియల్ కుట్టి ఇవ్వడం ద్వారా టైలరింగ్ లో నైపుణ్యం సాధించడంతో పాటు ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు సాయం చేసిన వాళ్లు కూడా అవుతారని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలకు కావలసిన టీచింగ్ లెర్నింగ్ మెటీరియల్ కూడా శిక్షణ పొందిన వారు తయారు చేయవచ్చని సూచించారు. ఆర్ట్ క్రాఫ్ట్ లో నైపుణ్యం ఉన్నవారు జీవితంలో తప్పకుండా విజయం సాధిస్తారని తెలిపారు. నేటి రోజుల్లో చదువు మాత్రమే కాకుండా జీవన నైపుణ్యం తప్పనిసరిగా మారిందన్నారు. టెక్నికల్ రంగానికి ఎంతో విలువ ఉందని తెలిపారు. అనంతరం కోర్సును విజయవంతంగా పూర్తి చేసి ప్రతిభ చాటిన వారికి బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డి.ఈ.ఓ ఆంజనేయులు, జిల్లా సైన్స్ అధికారి జైపాల్ రెడ్డి, బాలికల అభివృద్ధి అధికారి కృపారాణి, సూపరింటెండెంట్ నరసింహ స్వామి, ఏసీజీ సంధ్యారాణి, కోర్స్ డైరెక్టర్ రామస్వామి, కోఆర్డినేటర్లు మిల్కూరి శ్రీనివాస్, నాగేశ్వరరావు, ధన్గర్ వాడి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ప్రమీల, ప్రమోద, కేఎస్. అనంతాచార్య, గాజుల రవీందర్ పాల్గొన్నారు.

# విద్యార్థికి తమకు అభిరుచి ఉన్న రంగంలో ఉజ్వల భవిష్యత్తు

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాత వార్త:

ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు అపార ఉపాధి అవకాశాలు ఉన్నాయని, ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులు తమకు నచ్చిన మార్గాన్ని




ఎంచుకొని విజయాన్ని సాధించాలని కమల ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్స్ సింగాపూర్ డైరెక్టర్ డాక్టర్ కే. శంకర్ అన్నారు. మంగళవారం కళాశాలలో జరిగిన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ అండ్ మిషన్ లెర్నింగ్ ఏఐఎంఎల్, మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాలలో వీడ్కోలు( ఫేర్వెల్) సమావేశంలో ముఖ్య వక్తగా ఉపన్యసించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ఇంజనీరింగ్ పూర్తి చేసిన విద్యార్థులకు ఉద్యోగం, ఉపాధి అవకాశాలు అందుబాటులో ఉంటాయని, తాము చదివిన ఇంజనీరింగ్ విభాగంలో పనిచేయుట ఉత్తమమని, ప్రారంభంలో కొంత పని ఒత్తిడి ఉన్నప్పటికి భవిష్యత్తులో ఉన్నత స్థాయికి చేరగలుగుతారని అన్నారు. ఉన్నత విద్యాభ్యసించుటకు భారతదేశము, విదేశాలలో ప్రతిష్టాకరమైన విద్యాసంస్థలు ఉన్నాయని, తమకు అభిరుచి ఉన్న విషయాలలో చదువును కొనసాగించాలని అన్నారు. క్రమశిక్షణ, ఉత్తమ నడవడి విజయానికి సోపానాలు అవుతాయని డాక్టర్ కే. శంకర్ అన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కే. ఈశ్వరయ్య మాట్లాడుతూ.... విద్యార్థులు తమకు వచ్చిన ఏ అవకాశాన్ని కూడా జారవిడుచుకోకూడదని, భవిష్యత్తు ప్రణాళికలను ఉత్తమంగా రూపొందించుకోవాలని, దేశ విదేశాలలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు ఉన్నాయని వివరించారు. కళాశాల రిజిస్టర్, హ్యూమానిటీస్ అండ్ సైన్స్ విభాగాధిపతి డాక్టర్ వి. రాజేశ్వరరావు మాట్లాడుతూ..... విద్యార్థి తమ చదువును ముగించుకొని భవిష్యత్తులోకి అడుగుపెట్టడం ఒక శుభ పరిణామం, సమాజంలో ఉన్న అవకాశాలను వినియోగించుకోవాలని, సమాజమును అర్థం చేసుకొని ఆ విధంగా నడుచుకోవాలని వివరించారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, మిషిన్ లెర్నింగ్ విభాగాధిపతి, డీన్ డాక్టర్ కె. ప్రవీణ్ కుమార్ రావు మాట్లాడుతూ..... ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్సీ, మిషన్ లెర్నింగ్ అంశంలో ఉపాధి, ఉద్యోగ, ఉన్నత విద్యకు అవకాశాలు ఉన్నాయని, విద్యార్థులు స్టార్టప్ కంపెనీలను కూడా స్థాపించవచ్చునని వివరించారు. మెకానికల్ ఇంజనీరింగ్ విభాగాధిపతి, డీన్ డాక్టర్ ఎంవి. సతీష్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత శిఖరాలను అధిరోహించాలని, సమాజానికి ఉపయోగపడే మంచి పనులు చేయాలని, తమ భవిష్యత్తును మంచిగా తీర్చిదిద్దుకోవాలని అన్నారు. కళాశాల డీన్ అకాడమిక్ డాక్టర్ జి. మల్లయ్య మాట్లాడుతూ.... విద్యార్థి యొక్క పనితనము అతనికి మంచి పేరు తెస్తుందని, విద్యార్థులు తాము చదువుతున్న ప్రదేశంలో కానీ, పనిచేస్తున్న ప్రదేశంలో కానీ ఎంతో జాగ్రత్తగా ఉండాలని, సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఈ కార్యక్రమం నిర్వాహక సమన్వయకర్తలు ఏఐఎంఎల్ అధ్యాపకుడు ఆర్. రాజశేఖర్, మెకానికల్ ఇంజనీరింగ్ అధ్యాపకుడు ఎం. వెంకటేష్, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు, సిబ్బంది పాల్గొన్నారు.

## ట్రూ ఫిట్ జిమ్ సెంటర్ సందర్శించిన బిగ్ బాస్ ఫేం, సినీ నటుడు సోహైల్

పెద్దపల్లి జిల్లా బ్యూరో, ప్రభాతవార్త:

ఎన్టీపీసీ ఎఫ్సిఐ ప్రాంతంలోని ట్రూ ఫిట్ జిమ్ సెంటర్ను మంగళవారం సినీ నటుడు, బిగ్ బాస్ ఫేమ్ సోహైల్ సందర్శించారు. జిమ్ పరిసరాలను పర్యవేక్షి ంచిన ఆయన, అక్కడి మోడరన్ ఫిట్నెస్ ఎక్విప్మెంట్, శుభ్రత, సదుపాయాలపై ప్రత్యేకంగా ప్రశంసలు కురిపించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువత ఆరోగ్యాన్ని కాపాడుకునేందుకు ఇలాంటి ఆధునిక జిమ్లు ఎంతో అవసరం. ట్రూ ఫిట్ జిమ్ అందిస్తున్న సదుపాయాలు ఎంతో ఉత్కృష్టంగా ఉన్నాయని చెప్పారు. జిమ్ యాజమాన్యం తరపున అతిథిగా విచ్చేసిన సోహైల్కి ఘనస్వాగతం పలికారు. కార్యక్రమంలో జిమ్ స భ్యులు, అభిమానులు పెద్ద సం ఖ్యలో



పాల్గొన్నారు. సందర్శన అనంతరం అభిమానులతో ఫోటోలు దిగారు. వారి ప్రశ్నలకు సమా ధానం చెప్పుతూ ముచ్చ టించారు. ఈ కార్య క్రమంలో బిజెపి రామ గుండం ఇన్ఛార్జి కందుల సంధ్యారాణి, ఎన్సీపి పార్టీ రాష్ట్ర నాయకులు మేకల శ్రీధర్ యాదవ్, టిఆర్ఎస్ నాయకులు దాసరి రాయలింగు, జిమ్ నిర్వాహకులు ముజామిల్ పాల్గొన్నారు.

## మంత్రి లక్ష్మణ్ కుమార్‌ను సన్మానించిన మాజీ మంత్రి జీవన్ రెడ్డి

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త:



ధర్మపురి శాసనసభ సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసి మంత్రిగా బాధ్యతలు చేపట్టి మొదటి సారి ధర్మపురి నియోజకవర్గానికి విచ్చేసిన సందర్భంగా ధర్మపురి పట్టణంలోని శ్రీ లక్ష్మీ నరసింహస్వామి దేవాలయంలో మంత్రితో పాటు మాజీ మంత్రి వర్యులు తాటిపర్తి జీవన్ రెడ్డి పూజలలో పాల్గొని మంత్రికి పుష్పగుచ్ఛం అందజేసి శాలువతో సన్మానించారు.

## దివంగత ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ కుటుంబాన్ని పరామర్శించిన హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్

జమ్మికుంట (హుజురాబాద్ ఆర్సీ), ప్రభాతవార్త:




ఇటీవల మూడు రోజుల క్రితం హైద్రాబాద్‌లోని జూబ్లీహిల్స్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ ఆకస్మికంగా మృతి చెందడం తనను ఎంతో కలిచివేసిందని, కరీంనగర్ జిల్లా హుజురాబాద్ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే పాడి కౌశిక్‌రెడ్డి మంగళవారం హైద్రాబాద్‌లోని గోపినాథ్ నివాసానికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించి, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేసారు. దివంగత నేత గోపినాథ్ మూడు సార్లు శాసనసభ్యునిగా గెలుపొంది జూబ్లీహిల్స్ ప్రాంత ప్రజలకు ఎన్నో సేవలు అందించారని, ఆయన ఆకాల మృతి బిఆర్ఎస్ పార్టీకి తీరని లోటని కౌశిక్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేసారు. ఆయన చేసిన సేవలు అభివృద్ధి పనులు ప్రజలకు సజీవ సాక్షాలుగా నిలిచాయని ఎమ్మెల్యే కౌశిక్ అన్నారు.

## మంత్రి అడ్లూరిని సన్మానించిన బీసీ సంక్షేమ సంఘం నాయకులు

జగిత్యాల బ్యూరో ప్రభాత వార్త;

ఔ రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర మంత్రిగా నూతనంగా ప్రమాణ స్వీకారం చేసి, మంత్రి హోదాలో మొదటిసారి జగిత్యాల జిల్లా ధర్మపురి నియోజకవర్గానికి విచ్చేసిన రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ను ధర్మపురిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ ఆధ్వర్యంలో బీసీ సంక్షేమ సంఘం నాయకులు మంత్రిని మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శాలువాతో ఘనంగా సన్మానించి, శుభాకాంక్షలు తెలిపారు .ఈ కార్యక్రమంలోబీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముసిపట్ల లక్ష్మీనారాయణ, బీసీ విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షుడు న్యాయవాది జాజాల రమేష్ , బీసీ సంక్షేమ సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంటి గంగారం, జిల్లా కార్యనిర్వాహక కార్యదర్శి ఎలుక భగవాన్ యాదవ్, జగిత్యాల మండల అధ్యక్షుడు బందెల , ఎండపల్లి మండల అధ్యక్షుడు పోలోజు శ్రీనివాస్, బీసీ నాయకులు రాపర్తి వినోద్, గట్ల శ్రీనివాస్ బి.సి మహిళా సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి రాచకొండ రోజా (న్యాయవాది), యూత్ కోఆర్డినేటర్ హృషికేష్, బండపెల్లి నర్సయ్య, బిసి నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## 11 సంవత్సరాల నరేంద్ర మోదీ ప్రభుత్వం....

### అన్ని వర్గాల ప్రజలకు ఆదర్శం

**బోయినిపల్లి, ప్రభాత వార్త:**

ప్రధానిగా నరేంద్ర మోదీ 3వ సారి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్ కుమార్ కేంద్ర మంత్రిగా ప్రమాణస్వీకారం చేసి విజయవంతంగా సంవత్సరం పూర్తి చేసుకున్న సందర్భంగా భారతీయ జనతా పార్టీ బోయినిపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు ఎడపల్లి పరశురామ్ నాయకత్వంలో మంగళవారం వేడుకలు నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అధ్యక్షులు మాట్లాడుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం 11 సంవత్సరాల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా 11 సంవత్సరాల పాలనా విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. 370 ఆర్టికల్స్ రద్దు, అయోధ్య రామ మందిర నిర్మాణం, ట్రిపుల్ తలాక్ బిల్లు వంటి సాహసోపేతమైన నిర్ణయాలను నరేంద్ర మోదీ చేపట్టి విజయం సాధించారని గుర్తు చేశారు. పహల్గాం దాడికి వ్యతిరేకంగా పాకిస్తాన్ ముష్కరులను హతమార్చిన తీరును యావత్ ప్రపంచమే మెచ్చుకుందని అన్నారు. అలాగే కరీంనగర్ పార్లమెంట్ సభ్యులుగా రెండుసార్లు విజయ ఢంకా మోగించి కరీంనగర్ ప్రజల అభివృద్ధి తన ధ్యేయమని అహర్నిశలు, నిరంతరం కష్టపడుతున్న బండి సంజయ్ కుమార్ నాయకత్వంలో పనిచేస్తున్నందుకు చాలా ఆనందంగా ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కౌన్సిల్ సభ్యులు ఉదారి నరసింహ చారి, మాజీ మండల అధ్యక్షుడు గుడి రవీందర్ రెడ్డి, బొంగోని అశోక్ గౌడ్, స్వామి కుమార్, కందారం వెంకటేష్, రాజూరి కిరణ్, బూత్ అధ్యక్షులు మెరుపుల గంగాధర్, గంగాధర్ చారి, సుంకపాక ప్రభు, పాలోజు రాజేంద్రప్రసాద్, జనగామ లక్ష్మణ్, ఇల్లందుల బాలయ్య, సారంపల్లి రాజు, ఐలయ్య, హనుమంత రెడ్డి, చంద్రయ్య, నవీన్, తిప్పరవేని శ్రీనివాస్, రెడ్డవేని రాజు, నాయిని నాగరాజు, బుర్ర ప్రదీప్, గడ్డమీది నరేష్, కళ్యాణం అనిల్, రేండ్ల మహేందర్, చిలుముల రమేష్, సావన్ పల్లి మధు, శ్రావణపల్లి అనిల్, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## సర్పంచ్ ఎన్నికల్లో విజయం ఖాయం

### -- మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలంలో సర్పంచ్ ఎన్నికల్లో బిజెపిదే హవా అని మండల అధ్యక్షుడు ర్యాకం శ్రీనివాస్ పేర్కొన్నారు. భారతీయ జనతా పార్టీ



మండల కార్యవర్గ సమావేశంలో ముఖ్య అతిథిగా కరీంనగర్ జిల్లా నాయకులు అలివేణి స్వామి రెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ర్యాకం శ్రీనివాస్ మాట్లాడుతూ నరేంద్ర మోడీ పాలనలో దేశం సుభిక్షంగా ముందుకు సాగుతుందని, కేంద్ర ప్రభుత్వం నరేంద్ర మోడీ గారి హయాంలో ప్రతి పల్లెల్లో అభివృద్ధి ఫలాలు కనిపిస్తున్నాయని పేర్కొన్నారు. రాబోయే స్థానిక ఎన్నికల్లో సర్పంచులుగా కమలాపూర్ మండలంలో భారతీయ జనతా పార్టీ అత్యధిక స్థానాలను గెలుచుకుంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మండల బూత్ అధ్యక్షులు, బూత్ ప్రధాన కార్యదర్శులు, శక్తి కేంద్ర ఇంచార్జీలు, మండల నాయకులు, జిల్లా నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదిన వేడుకలు

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ జన్మదినం సందర్భంగా జమ్మికుంట పట్టణంలోని గాంధీ చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయణ క్యాంప్ ఆఫీసులో నిరుపేద పిల్లలకు బుక్కులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి, టీపీసీసీ ప్రచార కమిటీ మెంబర్ సాయిని రవి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు మొలుగూరి సదయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ మానుపాటి సూర్య, మహిళా కాంగ్రెస్ మండల అధ్యక్షురాలు తోట స్వప్న, మహిళా కాంగ్రెస్ పట్టణ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు ముద్దమల్ల రవి, దొంగల భాస్కర్, మైస మహేందర్, మురళి, దొడ్డే సదానందం, పిడుగు భాగ్యలక్ష్మి, ఆడెపు కిరణ్, దొడ్డ శ్రీకాంత్, శివ, యూత్ కాంగ్రెస్ నాయకులు ఎండీ. సజ్జు, పంజాల అజయ్, విన్ను, సన్ని, రాజ్ కుమార్, దౌలత్ పాషా, సందీప్, ఎన్ఎస్‌యుఐ అధ్యక్షులు సుధీర్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ మహా లింగమయ్య దేవస్థానం వరకు రైల్వే వంతెన నిర్మాణానికి తగు చర్యలు

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామం నుండి శ్రీ మహా లింగమయ్య దేవస్థానం వరకు రైల్వే వంతెన నిర్మాణం కోసం క్షేత్ర స్థాయి పరిశీలన



జరిగింది. మంగళవారం రెవెన్యూ శాఖ ఆర్డీవో రమేష్ రాథోడ్, మండల తహశీల్దార్ సురేష్, రైల్వే ఏడిఈ బండారి మనోజ్ కుమార్ గుప్తా, ఆర్ అండ్ బి అధికారులు, కమలాపూర్, ఉప్పల్ పంచాయితీ రాజ్ అధికారులు కలిసి వంతెన నిర్మాణం కోసం తగు చర్యలు జరిపారు. ఈ పరిశీలన తర్వాత శ్రీ మహా లింగమయ్య దేవస్థానం చైర్మన్ పూసాల ప్రకాశం వంతెన నిర్మాణం కోసం అధికారులు సుముఖంగా ఉన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ మాజీ సర్పంచ్ ఎర్రబెల్లి దేవేందర్ రావు, ర్యాకం మొండయ్య, దేవస్థానం కమిటి సభ్యులు రావుల రమేష్, రైతులు, ప్రజలు పాల్గొన్నారు. వంతెన నిర్మాణం కోసం ప్రజలు ఎన్నో రోజులుగా విన్నపం చేస్తున్నారు.

## ఆరోగ్య మహిళా కార్యక్రమాన్ని ప్రతి మహిళ సద్వినియోగం చేసుకోవాలి

### -- డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ

**జమ్మికుంట టౌన్, ప్రభాత వార్త:**

జమ్మికుంట పట్టణంలోని సామాజిక ఆరోగ్య కేంద్రంలో మంగళవారం నుండి జరుగుతున్న ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ, డిప్యూటి డిఎంహెచ్‌వో డాక్టర్ చందు, పిఓఎంసి హెచ్ డాక్టర్ సన జవేరియా లతో కలిసి సందర్శించారు. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ ఆరోగ్య మహిళ శిబిరానికి వచ్చిన మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ.... ప్రతి మంగళవారం, శుక్రవారం ఆరోగ్య మహిళా శిబిరం నిర్వహిస్తారని, వైద్యురాలు సూచన మేరకు వైద్య పరీక్షలు చేసుకోవాలని, సుమారు 56 రకాల వైద్య పరీక్షలు చేస్తారని, ప్రతి మహిళ కనీసం మూడు నెలలకు ఒకసారి వైద్య పరీక్షలు చేసుకోవాలని సూచించారు. కుటుంబం గురించి ఆలోచించే మహిళలు ముందుగా తమ ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఒకవేళ అనారోగ్యం బారిన పడితే ప్రైవేట్ ఆసుపత్రులకు వెళ్లి నష్టపోకుండా సమీపంలోని ప్రభుత్వ ఆసుపత్రులకు వెళ్లాలని సూచించారు. అలాగే వ్యక్తిగత పరిశుభ్రత, పరిసరాల పరిశుభ్రత, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ముఖ్యంగా డ్రై డే మీద అవగాహన కల్పించారు. ప్రతి మహిళ ఆరోగ్య మహిళ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

**-- జమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం - 1 ఆకస్మిక తనిఖీ...**

డిఎంహెచ్ఓ డాక్టర్ వెంకట రమణ ఆరోగ్య ఉప కేంద్రం -1 ను ఆకస్మికంగా తనిఖీ చేసి ఉపకేంద్రం హాజరు పట్టిక రికార్డులను తనిఖీ చేసి పేషెంట్లకు పంపిణీ చేస్తున్న మందులను పరిశీలించారు. ఎన్‌సిడి క్లినిక్ లోని అధిక రక్తపోటు, డయాబెటిస్ రోగుల వివరాలను, వారికి అందుతున్న మందుల వివరాల నమోదును పరిశీలించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ చందు, సివిల్ హాస్పిటల్ సూపరిండెంట్ డాక్టర్ పారిపెల్లి శ్రీకాంత్ రెడ్డి, పిఓఎంసిహెచ్ డాక్టర్ సన జవేరియా, జమ్మికుంట ఆరోగ్య ఉప కేంద్రం వైద్యాధికారి డాక్టర్ చందన, హెల్త్ ఎడ్యుకేటర్ మోహన్ రెడ్డి, సూపర్వైజర్స్ రత్నకుమారి, అరుణ, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## కమలాపూర్ లో రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం వద్ద రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ సీనియర్ దళిత నాయకుడు పోడేటి బిక్షపతి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్ మాట్లాడుతూ రాష్ట్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణలో బహుజనులకు పెద్దపీట వేసినందుకు రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలను భుజాన ఎత్తుకొని ముందుకు సాగుతున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ ప్రజానీకం సంపూర్ణ మద్దతు తెలుపాలని కోరారు. ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మంత్రివర్గ విస్తరణలో ఇద్దరు ఎస్సీలైన గడ్డం వివేక్, అడ్లూరి లక్ష్మణ్ కుమార్ లకు, బిసి అయిన వాకాటి శ్రీహరికి, ఎస్టి అయిన రామచంద్రనాయక్ కు డిప్యూటి స్పీకర్ పదవి ఇవ్వడం ద్వారా కాంగ్రెస్ పార్టీ బహుజనుల పట్ల తన నిబద్ధతను చాటిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు, మాజీ ఎంపీపీలు, మార్కెట్ డైరెక్టర్లు, ఇల్లంతకుంట దేవస్థానం డైరెక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

## భూ భారతి సదస్సుల్లో రైతులకు మరింత అందుబాటులోకి భూమి రికార్డులు

### -- హన్మకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్

**కమలాపూర్, ప్రభాత వార్త:**

కమలాపూర్ మండలం ఉప్పల్ గ్రామంలో భూ భారతి కార్యక్రమంలో భాగంగా రెవెన్యూ సదస్సు నిర్వహించబడింది. ఈ సదస్సుకు హన్మకొండ ఆర్డీఓ రమేష్ రాథోడ్ ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రైతుల సమస్యలు, భూములకు సంబంధించిన సమస్యలు, భూ భారతి వెబ్‌సైట్ ద్వారా రైతులకు లభించే ప్రయోజనాల గురించి చర్చించారు. భూ భారతి వెబ్‌సైట్ రైతులకు ఎలా ఉపయోగపడుతుందో, వారి సమస్యలను ఎలా పరిష్కరిస్తుందో ఆర్డీవో రమేష్ రాథోడ్ వివరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న అధికారులు, రైతులకు మరింత అందుబాటులోకి తీసుకురావడానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమం ద్వారా రైతులకు వారి భూములకు సంబంధించిన సమస్యల పరిష్కారానికి, భూభారతి వెబ్‌సైట్ వినియోగం గురించి మరింత అవగాహన కల్పించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మండల తహశీల్దార్ సురేష్, కమలాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటి చైర్మన్ తౌటం ఝాన్సీరాణి రవీందర్, మార్కెట్ డైరెక్టర్ మిల్కూరు శ్రీనివాస్, మండల కాంగ్రెస్ బిసి సెల్ అధ్యక్షులు కొండ రమేష్, కాంగ్రెస్ నాయకులు మారేపల్లి మహేష్, సత్యపాల్ తదితరులు పాల్గొన్నారు.

